

RNI NO:TELTEL/ 2023/89546

# సూర్య రేఖ

తెలుగు దినపత్రిక

## విలేకరులు కావలెను

సమాజంలో మీ కోసం.. మీరు ప్రశ్నించాలని అనుకుంటున్నారా.. అన్యాయాలను అక్రమాలను వెలుగులోకి తీసుకురావాలి అనుకుంటున్నారా.. ఇంతే కాకుండా సామాజిక నైపు ణ్యం.. సాంస్కృతిక అవగాహన..మీ ద్వారా కల్పించాలనుకుంటున్నారా.. అయితే అక్షర పంజా విసరడానికి మీ ముందుకు వచ్చింది సూర్య రేఖ తెలుగు దినపత్రికకు మండలాల వారీగా రిపోర్టర్లు కావలెను. ఆసక్తి కలవారు క్రింది నంబరును సంప్రదించగలరు.

సీనియర్లకు ప్రాధాన్యం

సంప్రదించవలసిన నెం : 9397303326

రంగారెడ్డి | సంపుటి : 2 | సంచిక : 407 | పేజీలు : 8 | ఎడిటర్ : ఎం ప్రేమ్‌రాజ్ | గురువారం 1 మే 2025 | వెల : 4/-

## ఆగమైంది తెలంగాణ కాదు..

# కేసీఆర్ కుటుంబం



- తెలంగాణ ఇచ్చినందుకు కాంగ్రెస్ విలన్ అయ్యిందా?
- కేసీఆర్‌పై సీఎం రేవంత్ ఫైర్
- కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణ కోతుల గుంపునకు అప్పగించినట్లయింది
- ప్రతిపక్ష నేత కుటుంబం తెలంగాణ మీద పడి దోచుకుంది
- కాళేశ్వరం, రైతు రుణమాఫీ, ఎస్సీ వర్గీకరణ, కులగణన, రైతుబంధుపై చర్చిద్దామా?
- బీఆర్ఎస్ సభ ఏర్పాటు చేసుకుంటే బస్సులు ఇవ్వాలని చెప్పాం
- సభకు అవసరమైన వసతులు కల్పించాలని అధికారులను ఆదేశించాం
- ప్రజాస్వామ్యంలో ప్రభుత్వంతో పాటు ప్రతిపక్షం బలంగా ఉండాలి

హైదరాబాద్

ఇటీవల ఎల్కతుర్తిలో జరిగిన భారాస రజతోత్సవ సభకు తాము సంపూర్ణంగా సహకరించినట్లు సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. రవీంద్రభారతిలో నిర్వహించిన బసవేశ్వర 892 జయంతి వేడుకల్లో పాల్గొన్నారు. పదో తరగతి పరీక్ష ఫలితాలను విడుదల చేసిన అనంతరం రేవంత్ రెడ్డి ప్రసంగించారు. 12వ శతాబ్దంలోనే సమాజంలో అనేక మార్పులకు పునాదులు వేసిన విప్లవకారుడు బసవేశ్వరుడు. ఆయన జయంతి రోజున పదోతరగతి ఫలితాలు విడుదల చేసుకోవడం సంతోషం. పరీక్షలు పాసైన విద్యార్థులందరికీ శుభాకాంక్షలు. బసవన్న స్ఫూర్తితో మా ప్రభుత్వం పనిచేస్తోంది. కుల, మత, లింగ వివక్షకు వ్యతిరేకంగా పోరాడిన అభ్యుదయవాది బసవన్న. బసవేశ్వర స్ఫూర్తితోనే పంచాయతీ రాజ్ పార్లమెంటరీ వ్యవస్థను మనం తెచ్చుకున్నాం. ప్రతీ మనిషి గౌరవంగా బతికేలా ప్రభుత్వాలు ప్రణాళికలు రూపొందించాలి. పాలకపక్షం తీసుకునే నిర్ణయాలలో లోపాలను ఎత్తి చూపేందుకే ప్రతిపక్షం అనే వ్యవస్థ ఉంది. భారాస రజతోత్సవ వేడుకల్లో మాజీ సీఎం కేసీఆర్ కాంగ్రెస్ ప్రభుత్వంపై చేసిన విమర్శలకు కౌంటర్ ఇచ్చారు. కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణ కోతుల గుంపునకు అప్పగించినట్లయిందంటూ సీఎం ధ్వజమెత్తారు. ప్రతిపక్ష నేత కుటుంబం - మిగతా3లో



## జనాభా లెక్కలతోనే

# కులగణన

- కులగణనపై కేంద్రం కీలక నిర్ణయం
- కులగణన పేరుతో కాంగ్రెస్ సర్వే చేయించింది
- ఆయా రాష్ట్రాల్లో చేపడుతున్న సర్వేల్లో పారదర్శకత లేదు
- తదుపరి దేశవ్యాప్తంగా చేపట్టే జనాభా లెక్కల ప్రక్రియలో కులగణనను చేర్చి పారదర్శకంగా చేపట్టాలన్నదే మోదీ ప్రభుత్వ సంకల్పం
- ఏప్రిల్ 2020లోనే జనాభా లెక్కలు చేపట్టాల్సి ఉన్నప్పటికీ.. కొవిడ్ కారణంగా వాయిదా పడింది

# బాలికలదే పైచేయి



- పదో తరగతి పరీక్షల ఫలితాలు విడుదల
- పది ఫలితాల్లో 92.78 శాతం ఉత్తీర్ణత
- బాలురు 91.32 శాతం, బాలికలు 94.26 శాతం ఉత్తీర్ణత
- ఒక్క విద్యార్థీ పాస్‌కాని స్కూళ్లు రెండు..
- జూన్ 3 నుంచి 'పది' సప్లిమెంటరీ పరీక్షలు

హైదరాబాద్

తెలంగాణ టెన్త్ ఫలితాలను సీఎం రేవంత్‌రెడ్డి విడుదల చేశారు. రవీంద్రభారతిలో నిర్వహించిన కార్యక్రమంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, పలువురు మంత్రులతో కలిసి సీఎం విడుదల చేశారు. ఫలితాల్లో 92.78 శాతం ఉత్తీర్ణత నమోదైంది. గతేడాది కంటే ఈసారి 1.47 శాతం అధికంగా ఉత్తీర్ణత నమోదైనట్లు అధికారులు తెలిపారు. ఈ ఫలితాల్లోనూ బాలికలే పైచేయి సాధించారు. 94.26 శాతం మంది బాలికలు ఉత్తీర్ణత కాగా.. 91.32 శాతం మంది బాలురు పాసయ్యారు. అత్యధికంగా గురుకుల పాఠశాలల్లో 98.7 శాతం ఉత్తీర్ణత నమోదు కాగా.. ప్రైవేటు పాఠశాలల్లో - మిగతా3లో



## ఏ పథకం ఆగలేదు అనడానికి

# సీఎం రేవంత్‌కు సిగ్గుండాలి

- మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు
- నీ ఆరు గ్యారెంటీలు ఏమైంది, నీ 420 హామీలు ఏమైంది
- ఏడాదిలో రెండున్నర లక్షల ఉద్యోగాలు ఏమైంది
- ఒక్కసారి నీ మేనిఫెస్టో చూసుకో రేవంత్ రెడ్డి
- నీ మాట తప్పుడు ఏందో నీకే అర్థమైతది

హైదరాబాద్

తెలంగాణలో అన్ని సంక్షేమ పథకాలు అమలవుతున్నాయని సీఎం రేవంత్ రెడ్డి రవీంద్ర భారతి వేదికగా చేసిన వ్యాఖ్యలపై మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు నిప్పులు చెరిగారు. ప్రజలు కష్టాల్లో ఉంటే ఎందుకు రావడం లేదని నువ్వే అంటున్నావు, మరోవైపు ప్రజలకు కష్టాలు లేవు, మాది ప్రజా పాలన అంటున్నావు రేవంత్‌కు జపాన్ వెళ్లి వచ్చి మైండ్ పాడైనట్లుంది లేకుంటే రజతోత్సవ సభకు వచ్చిన జనాన్ని చూసి - మిగతా3లో



## చిగురిస్తున్న ఇండో-కెనడా స్నేహం

- కెనడాలో భారత హై కమిషనర్ దినేష్ కుమార్ పట్నాయక్!
- పట్టాలెక్కనున్న దౌత్య సంబంధాలు
- కెనడాలో మార్క్ కార్నీ మైనారిటీ ప్రభుత్వం!




## ఆపరేషన్ కగార్ సక్సెస్

- కర్రెగుట్టలపై జాతీయ జెండా
- త్వరలో అక్కడ బేస్ క్యాంప్ ఏర్పాటు చేయనున్నట్లు సమాచారం
- 10 వేలకు పైగా సాయుధ బలగాల సిబ్బందితో కర్రెగుట్టను చుట్టుముట్టారు
- డ్రోన్లు, హెలికాప్టర్లతో కూంబింగ్

## జాతీయ భద్రతా సలహా బోర్డు

# చైర్మన్‌గా అలోక్ జోషి



- జాతీయ భద్రతా సలహా బోర్డును పునర్‌వ్యవస్థీకరించిన కేంద్రం
- బోర్డుకు నూతన ఛైర్మన్‌గా 'రా' మాజీ అధిపతి అలోక్ జోషి నియామకం
- మరో ఆరుగురు సభ్యులతో బోర్డు విస్తరణ
- మాజీ సైనిక, పోలీసు అధికారులకు బోర్డులో చోటు

# ఇది తెలంగాణ ప్రభుత్వ విజయం

- కులగణనపై కేంద్ర ప్రభుత్వం నిర్ణయం..
- కేంద్రం కుల గణన నిర్ణయంపై సీఎం రేవంత్ హర్షం
- ప్రధాని మోదీ, కేంద్ర కేబినెట్‌కు కృతజ్ఞతలు
- రాహుల్ గాంధీ విజన్ సాకారమైందన్న ముఖ్యమంత్రి
- తెలంగాణను దేశం అనుసరిస్తోందని వ్యాఖ్య
- టీపీసీసీ చీఫ్ మహేశ్ గౌడ్ కూడా స్వాగతం, ప్రభుత్వ విజయమన్న వ్యాఖ్య



హైదరాబాద్

కులగణనపై కేంద్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం తెలంగాణ ప్రభుత్వ విజయమని టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ స్పష్టం చేశారు. జనగణనతో పాటు కులగణన నిర్వహిస్తామని ప్రకటించడం హర్షించదగ్గ విషయమని ఆయన అన్నారు. కేంద్ర కేబినెట్ భేటీలో కులగణనపై నిర్ణయం తీసుకున్న అనంతరం మహేష్ కుమార్ గౌడ్ మాట్లాడారు. 'దేశ చరిత్రలో మొదటిసారిగా కులగణన నిర్వహించిన రాష్ట్రం తెలంగాణ. కుల గణన తో తెలంగాణలో ఏ కులం వారు ఎంత నిష్పత్తిలో ఉన్నారని తేల్చి చెప్పిన ఘనత కాంగ్రెస్ పార్టీది. రాహుల్ గాంధీ ఆలోచన మేరకు సీఎం రేవంత్ రెడ్డి, మంత్రుల బృందం నిర్ణయం తీసుకొని పారదర్శకంగా కుల గణన సర్వే నిర్వహించడం జరిగింది' అని ఆయన అన్నారు.

**స్పందించిన రేవంత్ రెడ్డి**

దేశవ్యాప్తంగా కుల గణన చేపట్టాలని కేంద్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయంపై తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి - మిగతా3లో

# చిగురిస్తున్న ఇండో-కెనడా స్నేహం

భారత్–కెనడా మధ్య సుదీర్ఘ విరామం తర్వాత మళ్లీ స్నేహం కొత్త చివుళ్లు వేస్తోందా? ఏడాదిన్నర కాలానికి పైగా గాడి తప్పిన భారత్, కెనడా దౌత్య సంబంధాలు పట్టాలెక్కబోతున్నాయా... అంటే అవుననే చెప్పాలి. కెనడా సార్వత్రిక ఎన్నికల్లో విజయం సాధించిన లిబరల్ పార్టీ నేత, ఆ దేశ ప్రస్తుత తాత్కాలిక ప్రధాని, కాబోయే పూర్తికాలపు ప్రధాని మార్క్ కార్నీకి భారత్ ప్రధాని మోదీ పంపిన అభినందన సందేశానికి సంకేతం అదే. మార్క్ కార్నీకి ముందు కెనడా ప్రధానిగా జస్టిన్ ట్రూడో ఉన్నప్పుడు గత అక్టోబరులో రెండు దేశాలూ పరస్పరం హై కమిషనర్లను బహిష్కరించాయి. ఈ ఏడాది జూన్ మాసానికల్లా హై కమిషనర్ల వ్యవస్థను పునరుద్ధరించాలని ఉభయ దేశాలు తలపోస్తున్నాయి. ప్రస్తుతం 'స్పెయిన్'లో భారత రాయబారిగా వ్యవహరిస్తున్న దినేష్ కుమార్ పట్నాయక్ ను కెనడాలో తదుపరి హై కమిషనరుగా భారత్ నియమించే అవకాశముందని, ఇందుకు సంబంధించిన ప్రక్రియ త్వరలో ఆరంభమవనుందని తెలుస్తోంది. కెనడా ఎన్నికల ఓట్ల లెక్కింపు దాదాపు పూర్తయింది. 343 స్థానాలున్న పార్లమెంటు దిగువ సభలో లిబరల్ పార్టీ 168 సీట్లు, కన్జర్వేటివ్ పార్టీ 144 సీట్లు గెలుచుకున్నాయి. ప్రభుత్వ ఏర్పాటుకు పూర్తి మెజారిటీ రావాలంటే లిబరల్ పార్టీ 172 సీట్లు గెలవాలి. కానీ ఆ మేజిక్ నంబరుకు కొద్ది దూరంలో అది ఆగిపోయింది. చిన్న పార్టీల సహకారంతో లిబరల్ పార్టీ మైనారిటీ సర్కారు ఏర్పాటు చేసే అవకాశముంది. ఖలిస్థాన్ వేర్పాటువాద నేత హరదీప్ సింగ్ నిజ్జర్ 2023లో కెనడాలో హత్యకు గురయ్యాడు. భారత ప్రభుత్వ ఏజెంట్లే అతడిని



హతమార్చారని కెనడా ఆరోపించడంతో ఆ దేశంతో భారత్ సంబంధాలు దెబ్బతిన్నాయి. తదనంతర పరిణామాల్లో కెనడాలో భారత హై కమిషనర్ సంజయ్ కుమార్ వర్మను కెనడా వెళ్లగొట్టడం, ప్రతిగా కెనడా దౌత్యవేత్తలను ఇండియా బహిష్కరించడం చకచకా జరిగిపోయాయి. దరిమిలా చాలినంత మంది దౌత్యవేత్తలు లేక కెనడా కాన్సులేట్లు మూతపడ్డాయి. నాటి కెనడా ప్రధాని జస్టిన్ ట్రూడో పదవి నుంచి దిగిపోయారు. మరోవైపు కెనడా ఎన్నికల్లో ఖలిస్థాన్ సానుకూల నేత, న్యూ డెమోక్రటిక్ పార్టీ అధ్యక్షుడు జగ్మీత్ సింగ్ కూడా ఓటమి పాలయ్యాడు. ఈ రెండు పరిణామాలు ఇండో–కెనడా బంధం మళ్లీ మొగ్గ తొడిగేందుకు పరిస్థితులను అనుకూలంగా మార్చాయి. ట్రూడోలా కాకుండా మార్క్ కార్నీ మరింత పరిణతితో వ్యవహరిస్తారని భారత్ అభిప్రాయపడుతోంది.

# పుదిచ్చేరి రాష్ట్రాన్ని పర్యావరణ పరిరక్షణ ప్రదేశంగా తీర్చిదిద్దుతాం


**ప్రపంచ పర్యావరణ సంస్థను అభినందించిన పుదుచ్చేరి ముఖ్యమంత్రి రంగస్వామి**

**పుదుచ్చేరి :** పుదుచ్చేరి ముఖ్యమంత్రి సీనియర్ రాజకీయ నాయకులు రంగస్వామి పుదుచ్చేరిలో స్వగృహంలో ప్రపంచ పర్యావరణ సంస్థ జాతీయ అధ్యక్షులు డాక్టర్ సిహెచ్ భద్ర ఆధ్వర్యంలో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా పర్యావరణ జీవజాతి సంరక్షణ కోసం మన ప్రపంచ పర్యావరణ సమస్య చేస్తున్న కార్యక్రమాలను అడిగి తెలుసుకుని ప్రత్యేకంగా అభినందించడం జరిగింది. ఈ రోజులలో ఇటువంటి సమస్యను చూడడం చాలా ఆశ్చర్యంగా ఉందని ఆయన ఆశ్చర్యను వ్యక్తపరిచారు ఈ భూమి మీద జీవజాతిని వృక్షజాతిని మానవజాతిని జంతు జాతిని జీవవైవిద్యాన్ని కాపాడటమే లక్ష్యంగా పాఠశాలలో విద్యార్థిని విద్యార్థులను చైతన్య పరుస్తూ ప్రపంచ పర్యావరణ సంస్థ పర్యావరణ పరిరక్షణ ఏకమవుదాం రండి అన్న ఏకైక నినాదంతో పని చేయడం నిజంగా ఎంతో గొప్ప విషయం అన్నారు ఇటువంటి సమస్యతో కలిసి మా ప్రభుత్వం పని చేస్తుందని ఈ సందర్భంగా తెలియజేశారు భవిష్యత్తులో పుదిచ్చేరి కేంద్ర పాలిత రాష్ట్రాన్ని పర్యావరణ పరిరక్షణ అనుకూలమైన ప్రదేశంగా తీర్చిదిద్దుతామని ఈ సందర్భంగా ముఖ్యమంత్రి తెలియజేశారు .ఈ కార్యక్రమంలో గ్రేటర్ హైదరాబాద్ రికగ్నేషన్ ప్రైవేట్ స్కూల్స్ అసోసియేషన్ కరస్పాండెంట్స్ అసోసియేషన్ గౌరవ చైర్మన్ తమ్మినేని సత్యనారాయణ ఈ సందర్భంగా ముఖ్యమంత్రి ప్రతి పాఠశాల విద్యార్థి ప్రపంచ పర్యావరణ సంస్థ చెబుతున్న సూత్రాలను తప్పకుండా పాటించడానికి మీ ప్రభుత్వం సరైన చర్యలు తీసుకోవాలని అందుకోసం ప్రతి విద్యార్థి కనీసం తన పాఠశాల విద్య కాలంలో కనీసం 10 మొక్కలు నాటాలని వాటిని పరిరక్షించాలని అన్ని వేదికల మీద పర్యావరణానికి అనుకూలమైన విద్యార్థులను తయారు చేయాలని అందుకు పుదుచ్చేరి ప్రభుత్వం సంపూర్ణ సహయ సహకారాలు అందించాలని పుదుచ్చేరి భారతదేశంలోనే ప్రపంచంలోనే ఎంతో సుందరమైన ప్రదేశం ప్రతి సంవత్సరం లక్షలాది



మంది పర్యాటకులు ఈ ప్రాంతాన్ని సందర్శిస్తారు ప్రతి పర్యాటకుడు పర్యాటకురాలు కనీసం ఒక మొక్కను నాటి అందమైన మన పుదిచ్చేరిని నిర్మించాలని అందుకోసం ప్రభుత్వం స్వచ్ఛంద సంస్థలు ముఖ్యంగా ప్రతి ఒక్కరు ప్రపంచ పర్యావరణ సంస్థ కలిసినడవాలని కలిసి రావాలని ఆయన పిలుపునిచ్చారు ఈ సందర్భంగా గౌరవ ముఖ్యమంత్రి మాట్లాడుతూ ఎన్ రంగస్వామి మాట్లాడుతూ గత 12 సంవత్సరాలుగా పర్యావరణ పరిరక్షణ కోసం మన ప్రపంచ పర్యావరణ సంస్థ దేశంలో రాష్ట్రంలో ప్రపంచంలో ఏ సమస్త చేయలేనని కార్యక్రమాలు నిర్వహిస్తూ లక్షలాది మొక్కలు నాటుతూ వేలాది కార్యక్రమాలు టాక్స్ ఫైలింగ్ ఇండియా సంస్థ చైర్మన్ చల్లూరి శ్రీనివాస్ సహకారంతో నిర్వహిస్తూ ప్లాస్టిక్ వ్యతిరేకంగా దాదాపుగా రెండు నుంచి ఐదు లక్షల క్లాస్ బ్యాగులను పంచిపెట్టి ప్రతి విద్యార్థి ప్రతి ఒక్కరు తమ విద్యార్థి దశలో తమ పుట్టినరోజు తమ వివాహ దినోత్సవ వేడుకలలో తమ పూర్వికులు చనిపోయిన వర్ధంతి దినోత్సవా ల్లో మొక్కలని బహుమతులుగా సమర్పించాలని అందుకోసం ప్రపంచ పర్యావరణ సంస్థ చేస్తున్న అన్ని కార్యక్రమాలు నిస్వార్ధంగా ప్రతి ఒక్కరు ముందుకు నడిపించాలని ఈ సందర్భంగా విజ్ఞప్తి చేశారు ఈ కార్యక్రమంలో ప్రపంచ పర్యావరణ సంస్థ పాండిచ్చేరి రాష్ట్ర కోఆర్డినేటర్ సురేష్ తదితరులు పాల్గొని ప్రపంచ పర్యావరణ సంస్థ చేస్తున్న కార్యక్రమాలు దేశం కోసం భవిష్యత్తు తరాల కోసం భూగోళం సంరక్షణ కోసం జరుగుతున్నాయని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో ప్రపంచ పర్యావరణ సంస్థ ప్రధాన కార్యదర్శి నిఖిల్ కోశాధికారి రిజ్వాన్ మరియు సహాయ కార్యదర్శి రాజేష్ గౌడ్ తదితరులు పాల్గొని సందర్భంగా ముఖ్యమంత్రి కి విజ్ఞప్తి చేశారు

## జాతీయ భద్రతా సలహా బోర్డు ఛైర్మన్‌గా అలోక్ జోషి



**ఇంటర్నెట్‌డెస్క్:** పహల్గాం ఉగ్రదాడి నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం కీలక నిర్ణయాలు తీసుకుంటోంది. తాజాగా జాతీయ భద్రతా సలహా బోర్డును పునర్వ్యవస్థీకరించింది. అలాగే 'రా' మాజీ చీఫ్ అలోక్ జోషిని ఆ బోర్డు ఛైర్మన్‌గా నియమించింది. ఈ ఘటన వేళ ఈ నియామకం జరగడం ప్రాధాన్యం సంతరించుకుంది. ఆయనతో పాటు ఆరుగురు సభ్యులు ఉన్నారు. భారత సైన్యంలో పనిచేసిన మాజీ అధికారులు ఎయిర్ మార్షల్ పీఎం సిన్హా, లెఫ్టినెంట్ జనరల్ ఏకే సింగ్, అడ్మిరల్ మోంటీ ఖన్నా, మాజీ ఐపీఎస్‌లు రాజీవ్ రంజన్ వర్మ, మన్మోహన్ సింగ్, మాజీ ఐఎఫ్ఎస్ బి.వెంకటేశ్ వర్మ సభ్యులుగా ఉన్నారు. భద్రతా వ్యవహారాలపై క్యాబినెట్ కమిటీ భేటీలో భాగంగా ఈ నిర్ణయం తీసుకున్నారు. దీంతో పాటు రాజకీయ, ఆర్థిక వ్యవహారాలపై క్యాబినెట్ కమిటీ సమావేశాలు కూడా జరిగాయి. ఇదిలా ఉంటే.. పహల్గాం ఉగ్రదాడికి ప్రతిస్పందనపై నిర్ణయం భద్రతా బలగాలదే అని నిన్న జరిగిన అత్యున్నత స్థాయి సమావేశంలో ప్రధాని మోదీ స్వేచ్ఛ ఇచ్చారు. ఉగ్రవాదాన్ని మట్టి కరిపించాలన్నది జాతీయ సంకల్పమని, దీనిని నెరవేర్చేందుకు దృఢ నిశ్చయంతో ఉన్నామని అన్నారు. అలాగే ఈ రోజు వరుస భేటీలకు అధ్యక్షత వహించడం చూస్తుంటే.. పహల్గాం ఉగ్రదాడికి ప్రతీకారం తీర్చుకునేందుకు భారత్ సిద్ధమవుతున్నట్లు కనిపిస్తోంది.

# మరిన్ని ఉగ్రదాడులు.. అప్రమత్తమైన ఇంటెలిజెన్స్

**శ్రీనగర్ :** జమ్మూ కాశ్మీర్లో మరిన్ని ఉగ్రదాడులకు అవకాశం ఉందని ఇంటెలిజెన్స్ వర్గాలు కేంద్రాన్ని హెచ్చరించాయి. దాంతో అప్రమత్తమైన ప్రభుత్వం జమ్మూ కాశ్మీర్లోని సగానికి పైగా పర్యాటక స్థలాలను మూసివేసింది. మరికొన్ని పర్యాటక స్థలాల వద్ద భద్రత పెంచింది. కాశ్మీర్ వ్యాప్తంగా 87 టూరిస్టు కేంద్రాలు ఉండగా 48 నుంచి 50 వరకు పర్యాటక స్థలాలను మూసివేసినట్లు ప్రభుత్వం ప్రకటించింది. సోన్ మార్గ్, దాల్ లేక్, గుల్మార్గ్, బైసారన్ లోయ



సహా సున్నితమైన పర్యాటక కేంద్రాలలో ప్రత్యేక భద్రత దళాలు ఏర్పాటు చేశారు. పర్యాటకులు ప్రవేశించడానికి అనుమతించని టూరిస్ట్ ప్రదేశాలలో గురేజ్ లోయ, దూద్‌పత్రి ఉన్నాయి. గత వారం 'మినీ స్విట్జర్లాండ్'గా పిలుచుకునే బైసరన్‌లో ఉగ్రవాదులు పర్యాటకులపై దాడి చేయగా 26 మంది ప్రాణాలు కోల్పోయారు. 2019 పుల్వామా దాడి తర్వాత కాశ్మీర్ లోయలో అతిపెద్ద దాడి ఇది. పర్యాటకులకు ముప్పు ఉందని, మరో ఉగ్రదాడి జరిగే అవకాశం ఉందని భావించి కాశ్మీర్‌లోని 87 పబ్లిక్ పార్కులు, ప్రదేశాలలో 48 చోట్ల గేట్లు మూసివేశారు. భద్రతా సమీక్ష కొనసాగుతోందని, రాబోయే రోజుల్లో జాబితాలో మరిన్ని ప్రదేశాలను మూసివేసే అవకాశం ఉందని అధికారులు చెబుతున్నారని తెలిపింది. మూసివేసిన పర్యాటక ప్రదేశాలు కాశ్మీర్‌లోని సుదూర ప్రాంతాలలో ఉన్నాయని, గత పదేళ్లలలో తెరుచుకున్న కొత్త టూరిస్ట్ స్పాట్స్ కూడా మూసివేసినట్లు అధికారులు తెలిపారు. పర్యాటకులు సందర్శించలేని ప్రదేశాలలో కోకెర్నాగ్, దుక్సుమ్, మార్గన్ టాప్, సింథాన్ టాప్, అచ్చబల్, బాంగస్ లోయ, తోసామైదాన్ ఉన్నాయి.ఏప్రిల్ 22న జరిగిన పహల్గాం ఉగ్రదాడి కేసును జాతీయ దర్యాప్తు సంస్థ దర్యాప్తు చేస్తోంది. ఉగ్రదాడికి సంబంధించి రోజుకో వీడియో సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. ఆ వీడియోల ఆధారం గా, ఆ వీడియో తీసిన వ్యక్తుల సమాచారాన్ని సేకరిస్తున్నారు. అసలు ఆ సమమయంలో ఏం జరిగింది, ప్రత్యక్ష సాక్షులను విచారించడానికి అధికారులు వివరాలు సేకరిస్తున్నారు. ఉగ్రదాడి జరిగిన బైసరన్ లోయ ప్రదేశంలో ఐఎన్‌ఐఏ అధికారులు సీన్ రీక్రియేట్ చేస్తున్నట్లు అధికారులు తెలిపారు. ఆ సమయంలో బైసరన్ లోయను సందర్శించిన వారిని ప్రశ్నించి ఉగ్రదాడికి సంబంధించి పూర్తి వివరాలు సేకరించే పనిలో అధికారులు ఉన్నారు.

## జనాభా లెక్కలతోనే కులగణన

**ఇంటర్నెట్ డెస్క్:** దేశంలో కులగణనకు సంబంధించి కేంద్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. వచ్చే జనాభా లెక్కల్లోనే దీనిని చేర్చుతామని కేంద్రం ప్రకటించింది. కులగణన పేరుతో కాంగ్రెస్ సర్వే చేయించిందని, ఆయా రాష్ట్రాల్లో చేపడుతున్న సర్వేల్లో పారదర్శకత లేదని కేంద్ర ప్రభుత్వం పేర్కొంది. నేడు కేంద్ర కేబినెట్‌లో తీసుకున్న నిర్ణయాలకు సంబంధించిన వివరాలను మంత్రి అశ్వినీ వైష్ణవ్ మీడియాకు వెల్లడించారు. రాజకీయ వ్యవహారాల కేబినెట్ కమిటీ (సీసీపీఏ)ను సూపర్ కేబినెట్‌గా వ్యవహరిస్తారు. నేడు జరిగిన భేటీలో కులగణనకు సంబంధించి కీలక నిర్ణయం తీసుకున్నట్లు కేంద్ర మంత్రి అశ్వినీ వైష్ణవ్ వెల్లడించారు. కులగణన అంశం కేంద్రం పరిధిలోకి వస్తున్నప్పటికీ.. కొన్ని రాష్ట్రాలు మాత్రం సర్వేల పేరుతో వాటిని నిర్వహించాయన్నారు. ముఖ్యంగా విపక్షాలు అధికారంలో ఉన్న రాష్ట్రాల్లో రాజకీయ కారణాల వల్ల వాటిని చేపట్టారని విమర్శించారు. తదుపరి దేశవ్యాప్తంగా చేపట్టే జనాభా లెక్కల ప్రక్రియలో కులగణనను చేర్చి పారదర్శకంగా చేపట్టాలన్నదే మోదీ ప్రభుత్వ సంకల్పమని చెప్పారు. ఏప్రిల్ 2020లోనే జనాభా లెక్కలు చేపట్టాల్సి ఉన్నప్పటికీ.. కొవిడ్ కారణంగా వాయిదా పడిన విషయం తెలిసింది. భారత్–పాకిస్థాన్ సరిహద్దులో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్న వేళ.. గత రెండు రోజులుగా దిల్లీలో కీలక పరిణామాలు చోటుచేసుకుంటున్నాయి. ఇందులో భాగంగా మంగళవారం ప్రధాని మోదీ నేతృత్వంలో రక్షణమంత్రి, జాతీయ భద్రతా సలహాదారు, చీఫ్ ఆఫ్ డిఫెన్స్ స్టాఫ్, త్రివిధ దళాధిపతులతో సమావేశం జరిగింది. నేడు భద్రతపై కేబినెట్ కమిటీ , అనంతరం రాజకీయ వ్యవహారాల కేబినెట్ కమిటీ భేటీ జరిగింది.

## బంగ్లాదేశ్‌లో అరెస్టైన హిందూ సన్యాసి చిన్మయ్ దాస్‌కు.. ఆరు నెలల తర్వాత బెయిల్



**ఢాకా:** బంగ్లాదేశ్‌లో దేశద్రోహం కేసులో అరెస్టైన హిందూ సన్యాసి చిన్మయ్ కృష్ణ దాస్‌కు బెయిల్ లభించింది. ఆరు నెలలుగా జైలులో ఉన్న ఇస్కాన్ మాజీ పూజారికి బంగ్లాదేశ్ హైకోర్టు బుధవారం బెయిల్ మంజూరు చేసింది. చిన్మయ్ దాస్ అనారోగ్యంతో ఉన్నారని, ఎలాంటి విచారణ లేకుండా జైలులో మగ్గుతున్నారని ఆయన తరుపు న్యాయవాది హైకోర్టుకు తెలిపారు. గత ఏడాది నవంబర్‌లో బంగ్లాదేశ్‌లో అల్లర్ల నేపథ్యంలో షేక్ హసీనా ప్రభుత్వం పతనమైంది. ఈ సందర్భంగా అల్లరిమూకలు ఆ దేశంలోని హిందువులు, హిందూ ఆలయాలను లక్ష్యంగా చేసుకుని దాడులకు పాల్పడ్డారు. కాగా, రంగ్‌పూర్‌లో హిందువులపై జరిగిన హింసను ఖండిస్తూ పెద్ద ఎత్తున నిరసన ర్యాలీ జరిగింది. ఈ ర్యాలీలో చిన్మయ్ కృష్ణ దాస్ మాట్లాడారు. ఈ సందర్భంగా బంగ్లాదేశ్ జాతీయ జెండాను అగౌరవపరిచారన్న ఆరోపణలపై నవంబర్ 25న ఢాకాలో ఆయనను అరెస్ట్ చేశారు. దేశద్రోహం కేసు నమోదు చేశారు. ఇస్కాన్‌తో సంబంధం ఉన్న ఆయనతోపాటు 17 మంది హిందువుల బ్యాంకు ఖాతాలను స్తంభింపజేశారు. మరోవైపు నవంబర్ 26న ఛటోగ్రామ్ కోర్టు చిన్మయ్ దాస్‌కు రిమాండ్ విధించి జైలుకు పంపింది. డిసెంబర్ 11న అదే కోర్టు ఆయన బెయిల్ పిటిషన్ తిరస్కరించింది. దీంతో చిన్మయ్ కృష్ణ దాస్ హైకోర్టును ఆశ్రయించారు. ఈ నేపథ్యంలో అరెస్టైన ఆరు నెలల తర్వాత ఆయనకు బెయిల్ మంజూరైంది.

## ఆపరేషన్ కగార్ సక్సెస్



**ములుగు :** తొమ్మిది రోజులపాటు కొనసాగిన ఆపరేషన్ కగార్‌లో భద్రతా బలగాలు మావోయిస్టులపై పైచేయి సాధించాయి. కర్రెగుట్టలపై మొత్తానికి పట్టు సాధించాయి. బుధవారం సాయుధ బలగాలు గుట్టలపై జాతీయ జెండాను ఎగరేశాయి. అంతేకాదు.. త్వరలో అక్కడ బేస్ క్యాంప్ ఏర్పాటు చేయనున్నట్లు సమాచారం. కర్రెగుట్ట అటు ఛత్తీస్‌గఢ్ బీజాపూర్ జిల్లా ఊసూర్ బ్లాక్ పరిధిలో.. ఇటు ములుగు వాజేడు మండలం పరిధిలో విస్తరించి ఉన్నాయి. ఆపరేషన్ కగార్‌లో భాగంగా 10 వేలకు పైగా సాయుధ బలగాల సిబ్బందితో కర్రెలగుట్టను చుట్టుముట్టారు. డ్రోన్‌లు, హెలికాప్టర్‌లతో కూంబింగ్ కొనసాగించారు. ఈ క్రమంలో జరిగిన ఎదురు కాల్పుల్లో పలువురు మావోయిస్టులు మరణించిన సంగతీ తెలిసిందే. డీఆర్‌జీ బస్తర్ ఫైటర్, కోబ్రా, సీఆర్పీఎఫ్, ఎస్టీఎఫ్ సైనికులు ఈ కూంబింగ్‌లో పాల్గొన్నారు. ఈ క్రమంలో రాయ్‌పూర్ నుంచి ఆపరేషన్‌ను పర్యవేక్షించిన ఐబీ చీఫ్ ఇవాళ నేరుగా కర్రెలగుట్టకు చేరుకున్నట్లు సమాచారం. ఇప్పటిదాకా ఆపరేషన్‌లో పాల్గొన్న టీం మొత్తాన్ని వెనక్కి రప్పించి.. అక్కడికి కొత్త టీంను మోహరింపజేయనున్నట్లు తెలుస్తోంది. ఈ క్రమంలోనే త్వరలో సీఆర్‌పీఎఫ్ అక్కడ బేస్ క్యాంప్‌ను ఏర్పాటు చేయనుంది. ఇటు తెలంగాణ, అటు ఛత్తీస్‌గఢ్‌లకు ఉపయోగపడేలా ఈ బేస్ ఉండనున్నట్లు సమాచారం.

## అప్పు ఇవ్వొద్దు.. పాక్‌పై భారత్ ఆర్థిక యుద్ధం



**ఢిల్లీ:** పహల్గాం ఉగ్రదాడితో ప్రతీకారంతో రగిలిపోతున్న భారత్ .. పాకిస్తాన్‌ను ఆర్థికంగా మరింత ఇబ్బందే పెట్టే ప్రయత్నాల్ని ముమ్మరం చేసింది. ఇందులో భాగంగా దాయాది దేశంపై భారత్ ఆర్థిక యుద్ధం ప్రకటించింది. పాకిస్తాన్‌కు అప్పు ఇవ్వొద్దంటూ భారత్ అంతర్జాతీయ ద్రవ్య నిధిపై ఒత్తిడి చేస్తోంది. ఆ మేరకు అభ్యంతరం తెలిపింది. గతేడాదిలో ప్రకటించిన పాకిస్తాన్‌కు ఏడు బిలియన్ డాలర్ల బెయిల్ అవుట్ ప్యాకేజీ విషయంలో సమీక్షించాలని కోరింది. పాక్‌కు నిధులు ఇస్తే ఉగ్రవాదులకు మళ్ళిస్తోందని ఐఏఎఫ్ మెంబర్స్‌కు భారత్ వివరిస్తోంది. మే 9న పాకిస్తాన్‌కు అప్పు ఇచ్చే అంశంపై ఐఎంఎఫ్ బోర్డు చర్చించనుంది. ఈ తరుణంలో పాక్‌కు ఎట్టి పరిస్థితుల్లో అప్పు ఇవ్వొదని భారత్ వాదిస్తోంది. ఇదే అంశంపై భద్రతామండలి నాన్ పర్మినెంట్ మెంబర్స్‌తో భారత విదేశాంగ శాఖ మంత్రి జై శంకర్ చర్చలు జరుపుతున్నారు. పాకిస్తాన్‌కు ఏడు బిలియన్ డాలర్ల బెయిల్ అవుట్ ప్యాకేజీని సమీక్షించాలని కోరనున్నారు

# ఆగమైంది తెలంగాణ కాదు.. కేసీఆర్ కుటుంబం

-మొదటిపేజీ తరువాయి

తెలంగాణ మీద పడి దోచుకుందన్నారు. 'తెలంగాణ ఆగమైంది.. కాంగ్రెస్ విలన్' అంటూ కేసీఆర్ చేసిన వ్యాఖ్యలపై సీఎం తీవ్రంగా మండిపడ్డారు. మరో పదేళ్లు దోచుకోవడం ఆగిందని తెలంగాణ ఆగమైందా? తెలంగాణ ఇచ్చినందుకు కాంగ్రెస్ విలన్ అయ్యిందా? అని ప్రశ్నించారు. కాళేశ్వరం, రైతు రుణమాఫీ, ఎస్సీ వర్గీకరణ, కులగణన, రైతుబంధుపై చర్చిద్దామా? అంటూ ఈ సందర్భంగా సవాల్ విసిరారు. ప్రతిపక్ష హెూదా ఇచ్చిన ప్రజల వద్దకు కేసీఆర్ ఎందుకు వెళ్లట్లేదని ప్రశ్నించారు.




### ప్రభుత్వ నిర్ణయాల్లో ఎక్కడా మంచి కనబడట్లేదా?

"బీఆర్ఎస్ సభ ఏర్పాటు చేసుకుంటే బస్సులు ఇవ్వాలని చెప్పాం. సభకు అవసరమైన వెసులు బాటుకల్పించాలని అధికారులను ఆదేశించాం. ప్రజాస్వామ్యంలో ప్రభుత్వంతో పాటు ప్రతిపక్షం బలంగా ఉండాలి. బీఆర్ఎస్ సభకు మేం సంపూర్ణంగా సహకరించింది నిజం కాదా? ప్రభుత్వం తీసుకుంటున్న నిర్ణయంలో ఎక్కడా మంచి కనబడటం లేదా? ప్రభుత్వాన్ని భుజం తడుతూ వైఫల్యాలను ప్రశ్నించాలి. మా వైఫల్యాలపై ఎండగట్టాలి.. కానీ, ప్రతిపక్ష నేత ఇంట్లో నుంచి బయటకు వెళ్లకుండా ప్రభుత్వ వసతులు అనుభవిస్తున్నారు. 16 నెలలుగా జీత భత్యాలు తీసుకొని ఫాంహౌస్‌లోనే ఎందుకు ఉంటున్నారు?

ప్రభుత్వ జీతం తీసుకుంటూ అసెంబ్లీకి ఎందుకు రావడం లేదు?. ఇన్నాళ్లుగా ఆయన ఇంట్లో నుంచి కాలు కదపకుండా జీతభత్యాలు తీసుకున్నారు.. ఇది ఏ చట్టంలో ఉంది?. ప్రతిపక్ష నాయకుడిగా రూ. 65 లక్షలు, వాహనాలు, పోలీస్ భద్రత తీసుకున్నారు. మరి ఎందుకు ప్రతిపక్ష నాయకుడిగా పని చేయకుండా ఫామ్ హౌస్‌లో పడుకున్నారని ప్రజలు ప్రశ్నిస్తున్నారు

ఫామ్ హౌజ్‌లో పడుకుని ప్రజలకు ఏం సందేశం ఇవ్వదలచుకున్నారు?. సంక్షేమ పథకాలు ఆగిపోయాయని ఆయన మాట్లాడిండు. రైతు బంధు, ఆరోగ్యశ్రీ, ఉచిత కరెంటు, షాదీ ముబారక్, కల్యాణలక్ష్మి వీటిలో ఏది ఆగిపోయింది?. మహిళలకు ఆర్టీసీలో ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం, నిరుద్యోగులకు ఉద్యోగాలు ఇచ్చాం.. ఇవేవీ మీకు కనిపించడంలేదా?. మీరు ఏ మత్తులో తూగుతున్నారో మీకే తెలియాలి. కడుపు నిండా విషం పెట్టుకుని విద్వేష పూరితప్రసంగం చేసి ప్రజల్ని రెచ్చగొట్టి ఏం చేయాలనుకుంటున్నారు?

కేసీఆర్ మాటల్లో.. కళ్ళల్లో విషం కనిపిస్తోంది. తెలంగాణ ఇచ్చిన కాంగ్రెస్ విలన్ ఎలా అవుతుంది?. పదేళ్లు దోచుకున్న మీకు కాంగ్రెస్‌ను విమర్శించే హక్కు లేదు. ఆగమైంది తెలంగాణ కాదు.. కేసీఆర్ కుటుంబం. వంద ఎలుకలు తిన్న పిల్లి తీర్థయాత్రకు వెళ్లినట్లు కేసీఆర్ వరంగల్ వెళ్లారు. ఆయన వరంగల్ వెళ్లి పాపాలు కడిగేసుకున్నానుకుంటున్నారు.. కానీ అక్కడికి వెళ్లి అబద్ధాలు మాట్లాడి ఇంకో తప్పు చేశారు. వరంగల్ సభలో నా పేరు కూడా పలకలేకపోయారు

బసవేశ్వరుడి స్ఫూర్తితో 'రాష్ట్ర ఆదాయం పెంచాలి.. పేదలకు పంచాలి' అనే విధానంతో మా ప్రభుత్వం ముందుకు వెళుతున్నాం. ప్రజలకు మేలు చేయడమే మా పని ప్రచారం చేయాల్సింది మీరే. మీరే మా బ్రాండ్ అంబాసిడర్లు" అని రేవంత్ అన్నారు.

### ఇవేవీ కనబడటం లేదా?

అసెంబ్లీకి రాను.. మా పిల్లల్ని పంపామని చెబుతున్నారు. పిల్లలను సభకు పంపితే మీరెందుకు ప్రతిపక్ష నేతగా ఉన్నారు? సభకు రాని ప్రతిపక్ష నేతకు మమ్మల్ని ప్రశ్నించే నైతిక హక్కు ఉందా? ప్రతిపక్ష హెూదా ఇచ్చిన ప్రజల వద్దకు ఎందుకు వెళ్లడంలేదు. అధికారం ఉంటే చెలాయిస్తాం. లేకపోతే ఫాం హౌస్‌లో ఉంటామంటున్నారు. గత ప్రభుత్వ పథకాలు నిలిపివేసినట్లు చెబుతున్నారు. మీరు హయాంలోని పథకాలు ఏం ఆగిపోయాయి? రైతుబంధు ఆగిందా?, షాదీముబారక్, కల్యాణలక్ష్మీ, ఫీజురియంబర్స్‌మెంట్, ఆరోగ్యశ్రీ, ఉచిత విద్యుత్ ఆగాయా? రాష్ట్రంలో ప్రజా పాలన ఎక్కడైనా ఆగిందా? మేం సన్నబియ్యం ఇస్తున్నాం. పేదల ఇళ్లకు 250 యూనిట్ల ఉచిత విద్యుత్, రూ.500కే గ్యాస్ సిలిండర్, 60వేల ప్రభుత్వ ఉద్యోగాలు ఇచ్చాం. రెండున్నర లక్షల కోట్ల పెట్టుబడులు తెచ్చాం. ప్రైవేటులో లక్ష ఉద్యోగాలు కల్పించాం. హైదరాబాద్‌ను విస్తరించేందుకు అవసరమైన అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నాం. ఆడబిడ్డలకు ఉచిత బస్సు సౌకర్యం కల్పించాం. ఇవేమీ మీకు కనడటంలేదా?. కడుపు నిండా విషం నింపుకొని విద్వేషపూరిత ప్రసంగంతో ప్రజల మధ్య చిచ్చుపెట్టాలనే ప్రయత్నం మంచిదికాదు" అన్నారు.

# ఏ పథకం ఆగలేదు అనడానికి సీఎం రేవంత్‌కు సిగ్గుండాలి

-మొదటిపేజీ తరువాయి

మైండ్ బ్లాంక్ అయినట్లుంది. సిగ్గులేకుండా ఏ పథకం ఆగిపోయిందో చెప్పాలి అంటున్నడు కేసీఆర్ కిట్టు ఆగిపోలేదా, దళిత బంధు ఆగిపోలేదా, బీసీ బంధు ఆగిపోలేదా, గొర్రెల పంపిణీ ఆగిపోలేదా, రెండు నెలల పింఛన్లు ఆగలేదా, డబుల్ బెడ్ రూం ఇళ్లులు ఆగలేదా, స్కాలర్ షిప్స్ ఆగలేదా, ఫీజు రీయింబర్స్ మెంట్ ఆగలేదా. మీ 15 నెలల పాలనలో ఆగని పథకం ఏదైనా ఉందా? విద్యార్థులను ముందు పెట్టుకొని, ఇచ్చిన మాట మీద నిలబడుతా అని గొప్పలు చెప్పి సప్పట్లు కొట్టించుకుంటున్నవు అని రేవంత్ రెడ్డిపై హరీశ్‌రావు ఫైర్ అయ్యారు.

నీ ఆరు గ్యారెంటీలు ఏమైనయి, నీ 420 హామీలు ఏమైనయి, ఏడాదిలో రెండున్నర లక్షల ఉద్యోగాలు ఏమైనయి జాబ్ క్యాలెండర్ ఏమైంది, విద్యార్థులకు విద్యాభరోసా కార్డు ఏమైంది, విద్యార్థినులకు స్కూటీ ఏమైంది, మహిళలకు 2500 ఏమైంది, తులం బంగారం ఏమైంది, కౌలు రైతులకు భరోసా ఏమైంది, 15వేల రైతు భరోసా ఏమైంది, ఇంకా సిగ్గు లేకుండా మాట తప్పను, శత్రువులు కూడా నన్ను ఏమనరు అంటడు. ఒక్కసారి నీ మేనిఫెస్టో చూసుకో రేవంత్ రెడ్డి. నీ మాట తప్పుడు ఏందో నీకే అర్థమైతది నీ సవాల్‌ను నేను స్వీకరిస్తున్నా రేవంత్ రెడ్డి, నువ్వు అన్నట్లు కాళేశ్వరం మీద చర్చ పెడుదామా? రుణమాఫీ మీద పెడుదామా? రైతు బంధు మీద పెడుదామా? నీ బోగస్ 60 వేల ఉద్యోగాల మీద పెడుదామా, కులగణన మీద పెడుదామా? దేని మీదైనా చర్చకు సిద్ధం, ప్లేస్, టైం నువ్వే చెప్పు అని రేవంత్ రెడ్డిని హరీశ్‌రావు సవాల్ విసిరారు. రుణమాఫీ మీద చర్చ అని ఇప్పటికే తోకముడిచినవు ఇప్పుడు కూడా అలా చేసి తప్పించుకోకు పదేళ్లు అధికారంలో ఉంటా అని పగటి కలలు కంటున్న రేవంత్ రెడ్డి, ఉన్న మూడేళ్లు నీ కుర్చీ సక్కగ ఉండేలా చూసుకో. ఏ పక్క నుంచి ఎవరు వచ్చి లాక్కుంటరో చూసుకో నువ్వు ఎంత మేకపోతు గాంభీర్యం చూపినా, కాంగ్రెస్ సర్కారు అట్టర్ ఫ్లాప్ అన్నది రోజుకోసారి నిరూపితమవుతున్నది. ఇదెక్కడి దిక్కుమాలిన ప్రభుత్వం అని అనుకోని ప్రజానీకం ఉందా అధికారంలోకి వచ్చిన 15 నెలల్లోనే ఇంత ఘోరంగా విఫలమైన ప్రభుత్వం మరొకటి లేదు అతి తక్కువ కాలంలో అన్ని వర్గాల ప్రజలతో తిట్లు తింటున్న ఏకైక సీఎం రేవంతే అని హరీశ్‌రావు పేర్కొన్నారు. శిశుపాలుడి లెక్క తప్పు మీద తప్పు చేస్తున్న నీ వైఖరిని ప్రజలు అందరూ గమనిస్తున్నారు. తగిన సమయంలో బుద్ధి చెబుతారు. నీ పేరును కేసీఆర్ పలకాలని ఎన్నో రోజుల నుంచి అడుక్కుంటున్నవు. కుసంస్కారం, కుంచిత స్వభావం ఉన్న నీలాంటి వారి పేరును కేసీఆర్ తీయవలిసిన అవసరం ఏమిటి? అని సీఎంను హరీశ్‌రావు ప్రశ్నించారు.




# కుల వివక్షపై పోరాడిన గొప్ప వ్యక్తి బసవేశ్వరుడు

**వికారాబాద్ :** లింగ వివక్షతలను రూపుమాపడానికి కృషి చేసిన అభ్యుదయ వాది మహాత్మా బసవేశ్వరుడని రాష్ట్ర శాసన సభాపతి గడ్డం ప్రసాద్‌కుమార్ తెలిపారు. బుధవారం మహాత్మా బసవేశ్వర 892 వ జయంతోత్సవం సందర్భంగా వికారాబాద్ పట్టణంలోని ఎన్నేపల్లిలో జరిగిన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. కుల వ్యవస్థను, వర్ణ భేదాలను, లింగ వివక్షతలను రూపుమాపడానికి కృషి చేసిన అభ్యుదయ వాది బసవేశ్వరుడని కొనియాడారు. కులం లేదు, మతం లేదు, అందరం సమానమే అని నినదించిన వ్యక్తి బసవేశ్వరుడని పేర్కొన్నారు. మనుషులందరూ ఒక్కటే, కులాలు లేవు, ఉప కులాలు లేవు అని చాటాడు. బసవేశ్వరుడి ఆధ్వర్యంలో ఆనాడే కులాంతర వివాహాలు జరిగాయని పేర్కొన్నారు. కులాల పేరుతో విడిపోకుండా అందరు కలిసి జీవించే విధంగా హైందవ మతాన్ని సంస్కరించారని తెలిపారు. కుల రహిత సమాజం కోసం శతాబ్ధాల క్రితమే కృషి చేసిన గొప్ప వ్యక్తి బసవేశ్వర మహారాజ్ అని కొనియాడారు. బసవేశ్వరుని బోధనలను ఆదర్శంగా తీసుకొని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అన్ని కులాలు, మతాలను సమాన దృష్టితో చూస్తుందని వివరించారు. మనమందరం బసవేశ్వర మహారాజ్ బోధనలను ఆదర్శంగా తీసుకొని వాటిని నిజ జీవితంలో ఆచరించాలని, అప్పుడే సమాజంలో అందరూ



సుఖ, సంతోషాలతో ఆనందంగా జీవిస్తారన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ కమిషన్ మాజీ సభ్యులు శుభప్రద్‌పటేల్, బార్‌అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు బస్వరాజ్ తదితరులు పాల్గొన్నారు.

# మైండ్ గేమ్‌లో మావోయిస్టులు

**వరంగల్ :** బచావో కర్రెగుట్టల పేరుతో.. భద్రతా బలగాలు దూసుకెళ్లాయి. దాదాపు ఏడు రోజులుగా జల్లెడ పడుతున్నాయి. భారీ సంఖ్యలో మావోయిస్టులు ఉన్నారనే సమాచారంతో సాయుధ బలగాలు ముందుకెళ్లినా.. ఫలితం లేదనే కామెంట్స్ వినిపిస్తున్నాయి. అయితే.. మావోయిస్టులు కావాలనే భద్రతా బలగాలను కర్రెగుట్టల వైపు రప్పించారా.. బలగాల దృష్టి మరల్చి మరో ప్రాంతానికి వెళ్లారా అనే చర్చ జరుగుతోంది. మావోయిస్టులు మరేదో వ్యూహం పన్నారనే చర్చ నడుస్తోంది.రెండు వారాల కిందట మావోయిస్టులు ఓ లేఖను విడుదల చేశారు. తమ రక్షణ కోసం కర్రెగుట్టల్లో బాంబులు అమర్చామని.. ఆదివాసీలు ఇటువైపు రావొద్దని హెచ్చరించారు. ఆ లేఖ కాస్త చర్చనీయాంశంగా మారింది. అయితే.. రాజ్యానికి బలం ఎక్కువ అని తెలిసి.. తాము ఉన్నచోటును మావోయిస్టులు ఎందుకు చెప్తారనే ప్రశ్న ఇప్పుడు చర్చనీయాంశంగా మారింది. ఆ లేఖ ద్వారా బలగాలను ఇటువైపు రప్పించి.. మావోలు మరో ప్రాంతానికి వెళ్లారా అనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.కర్రెగుట్టల్లో బాంబులు అమర్చినట్టు మావోయిస్టులు ప్రకటన చేసి.. అగ్రనేతలను సేఫ్ ప్లేస్‌కు తరలించినట్టు ప్రచారం జరుగుతోంది. వ్యూహాత్మకంగానే మావోలు ఈ ప్రకటన చేశారని.. తెలుస్తోంది. ఇతర రాష్ట్రాల్లోని అడవుల్లో కూంబింగ్ చేస్తున్న బలగాలు కూడా ఇక్కడికి రావడంతో.. మావోయిస్టులు వేరే ప్రాంతానికి సులభంగా వెళ్లి ఉంటారనే చర్చ జరుగుతోంది. దీనిపైనా బలగాలు ఆలోచిస్తున్నట్టు సమాచారం.నిజంగా మావోయిస్టులు కర్రెగుట్టల్లో ఉంటే.. బలగాలు డ్రోన్లు, హెలికాప్టర్ల ద్వారా ఆ ప్రాంతాన్ని నిశితంగా పరిశీలించాయి. కానీ.. ఆశించిన స్థాయిలో మావోల కదలికలు గుర్తించలేదు. అంటే అసలు కర్రెగుట్టల్లో వారు లేరనే కామెంట్స్ వినిపిస్తున్నాయి. ఒకవేళ ఉంటే.. ఇన్నిరోజులు కూంబింగ్ జరుగుతున్నా.. వేలాది మంది జవాన్లు జల్లెడ పడుతున్నా.. ఎవ్వరూ ఎందుకు కనిపించరనే ప్రశ్న.. హాట్ టాపిక్‌గా మారింది.వాస్తవానికి కర్రెగుట్టలు చాలా ఎత్తులో ఉంటాయి. ఒకవేళ నిజంగా మావోయిస్టులు ఆ గుట్టలపై ఉన్నారనుకున్నా.. వారికే అనుకూల పరిస్థితులు ఉంటాయి. బలగాలు కింది నుంచి గుట్టలపైకి ఎక్కాలి. ఈ క్రమంలో కాల్పులు జరిగితే.. ఇరువైలా భారీగా ప్రాణ నష్టం ఉండేది.. అని గతంలో ఆ ప్రాంతంలో పనిచేసిన ఓ రిటైర్డ్ పోలీస్ అధికారి వెల్లడించారు. ఇప్పటికే మావోయిస్టులు ఎత్తైన ప్రాంతంలో ఉంటే.. పైనుంచి కాల్పులు జరపడం ఈజీ అని ఆయన అభిప్రాయపడ్డారు.ప్రస్తుతం ఎండలు మండుతున్నాయి. కర్రెగుట్టల ప్రాంతంలో వడగాలులు బలంగా వీస్తున్నాయి. ఇలాంటి సమయంలో కూంబింగ్ సజావుగా సాగడం లేదని తెలుస్తోంది. ఇప్పటికే చాలామంది జవాన్లు వడదెబ్బకు గురయ్యారు అనే వార్తలు వస్తున్నాయి. ఈ నేపథ్యంలో బలగాలు ప్లాన్ మార్చుకున్నట్టు తెలుస్తోంది. ఇలా కూంబింగ్, దాడులు కాకుండా.. బేస్ క్యాంపులు ఏర్పాటు చేస్తే మంచిదనే అభిప్రాయానికి వచ్చినట్టు తెలుస్తోంది.

## బాలికలదే పైచేయి

-మొదటిపేజీ తరువాయి

94.21 శాతం విద్యార్థులు పాసయ్యారు. ఈసారి సబ్జెక్టుల వారీగా మార్కులు, గ్రేడ్లను ఎస్ఎస్‌సీ బోర్డు ఇచ్చింది. ఇక ఈ ఏడాది 4,629 స్కూల్స్ 100 శాతం ఉత్తీర్ణత సాధించాయి. రెండు పాఠశాలలు మాత్రం సున్నా శాతం ఫలితాలు పొందాయి. మహబూబాబాద్ జిల్లా 99.29 శాతంతో అగ్రస్థానంలో నిలవగా, వికారాబాద్ జిల్లా 73.97 శాతంతో చివరి స్థానంతో సరిపెట్టుకుంది. తెలంగాణ గురుకుల పాఠశాలలు 98.79 శాతం ఉత్తీర్ణత సాధించాయి. ఎయిడెడ్, జడ్పీ, గవర్నమెంట్ స్కూల్స్ రాష్ట్ర సరాసరి ఉత్తీర్ణతా శాతం 92.78 కంటే తక్కువ ఉత్తీర్ణత సాధించాయి.

సీజీపీఏ విధానాన్ని తొలగించిన నేపథ్యంలో సబ్జెక్టుల వారీగా మార్కులు, గ్రేడింగ్స్ ఇచ్చారు. రాష్ట్రంలో మార్చి 21 నుంచి ఏప్రిల్ 4 వరకు పదో తరగతి వార్షిక పరీక్షలను జరిగిన విషయం తెలిసిందే. దాదాపు 5లక్షల మంది విద్యార్థులు పరీక్షలకు హాజరయ్యారు.

### జూన్ 3 నుంచి సప్లిమెంటరీ పరీక్షలు

పదో తరగతి అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ పరీక్షలు జూన్ 3 నుంచి 13వ తేదీ వరకు జరగనున్నాయి. ఉదయం 9.30 గంటల నుంచి మధ్యాహ్నం 12.30గంటల వరకు జరుగుతాయని ఎస్ఎస్‌సీ బోర్డు ప్రకటించింది. ఫీజు చెల్లింపునకు తుది గడువు మే 16గా నిర్ణయించారు. రీకౌంటింగ్, రీ వెరిఫికేషన్‌కు మే 15వరకు అవకాశం కల్పించారు. ఇందుకోసం సబ్జెక్టుకు రూ.500 చొప్పున చెల్లించి రీకౌంటింగ్‌కు దరఖాస్తు చేసుకోవచ్చు. సబ్జెక్టుకు రూ.వెయ్యి చొప్పున చెల్లించి రీవెరిఫికేషన్‌కు దరఖాస్తుకు అవకాశం కల్పించారు.

### ఒక్క విద్యార్థీ పాస్ కాని పాఠశాలలు రెండు

ఈ ఏడాది రెండు ప్రైవేటు పాఠశాలల్లో ఒక్క విద్యార్థి కూడా పాస్ కాలేదు. ఈ ఫలితాల్లో మహబూబాబాద్ జిల్లాలో అత్యధికంగా 99.29శాతం ఉత్తీర్ణత నమోదు కాగా.. వికారాబాద్‌లో అతి తక్కువగా 73.97శాతం ఉత్తీర్ణత నమోదైంది.

ఈ ఏడాది పరీక్షల నుంచే టెన్త్‌లో ఇంటర్నల్స్ రద్దు చేయాలని భావించారు. కానీ ప్రభుత్వం నిర్ణయం తీసుకోవడం ఆలస్యం కావడంతో ఈ ఏడాది ఇంటర్నల్స్ కొనసాగించారు. వచ్చే ఏడాది నుంచి ఇంటర్నల్స్ ఉండవు. మొత్తం 100 మార్కులు రాత పరీక్షతోనే కేటాయించనున్నారు. తెలంగాణలో పదోతరగతి పబ్లిక్ పరీక్షలు మార్చి 21న ప్రారంభం కాగా, ఏప్రిల్ 4న ముగిశాయి. ఉదయం 9.30 గంటల నుంచి మధ్యాహ్నం 12.30 వరకు పరీక్షలు నిర్వహించారు.

## 'ఇది తెలంగాణ ప్రభుత్వ విజయం'

-మొదటిపేజీ తరువాయి

స్పందించారు. కేంద్రం నిర్ణయాన్ని స్వాగతిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ నిర్ణయం పట్ల హర్షం వ్యక్తం చేసిన ఆయన, ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి, కేంద్ర క్యాబినెట్‌కు ధన్యవాదాలు తెలియజేశారు. ఈ సందర్భంగా రేవంత్ రెడ్డి మాట్లాడుతూ, కేంద్ర ప్రభుత్వ తాజా నిర్ణయంతో కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ దార్శనికత నెరవేరబోతోందని అభిప్రాయపడ్డారు. రాహుల్ గాంధీ ప్రతిపక్షంలో ఉన్నప్పటికీ కేంద్ర ప్రభుత్వ విధానాలను ప్రభావితం చేయగలిగారని పేర్కొన్నారు. దేశంలో కుల గణన ప్రక్రియను ప్రారంభించిన తొలి రాష్ట్రం తెలంగాణ అని, రాహుల్ గాంధీ ఆలోచనలకు అనుగుణంగానే రాష్ట్రంలో ఈ కార్యక్రమాన్ని చేపట్టామని రేవంత్ రెడ్డి గుర్తుచేశారు.

కుల గణన ఆవశ్యకతపై కాంగ్రెస్ పార్టీ దేశవ్యాప్తంగా పోరాటం చేసిందని, తెలంగాణ కాంగ్రెస్ నేతలు సైతం ఢిల్లీ వేదికగా ఆందోళనలు నిర్వహించారని ఆయన గుర్తు చేశారు. "తెలంగాణ చేసింది.. దేశం అనుసరిస్తోంది" అనే విషయం మరోసారి స్పష్టమైందని ముఖ్యమంత్రి వ్యాఖ్యానించారు.

### కేంద్ర నిర్ణయాన్ని స్వాగతిస్తున్నాం

దేశవ్యాప్తంగా కులగణన చేయాలన్న కేంద్ర ప్రభుత్వ నిర్ణయాన్ని స్వాగతిస్తున్నామన్నారు ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్. 'భారత్ జోడో' యాత్రలో రాహుల్ గాంధీ దేశ వ్యాప్తంగా కులగణన జరగాల్సిందేనని తేల్చి చెప్పారు. రాహుల్ గాంధీ సూచన మేరకు తెలంగాణలో రేవంత్ రెడ్డి కులగణన చేశారు. రాహుల్ గాంధీ పోరాటం.. రేవంత్ రెడ్డి ఆలోచన విధానం వల్లనే కేంద్రం ఈ నిర్ణయం తీసుకుంది. ఇది కాంగ్రెస్ పార్టీ సాధించిన విజయం.. రాహుల్ గాంధీ సాధించిన విజయం. దేశ వ్యాప్తం గా ఉన్న బడుగు బలహీన వర్గాల విజయం ఇది. రాహుల్ గాంధీ పోరాటానికి భయపడే బీజేపీ ప్రభుత్వం కులగణన కోసం ముందుకు వచ్చింది. రాహుల్ , రేవంత్ దెబ్బకు కేంద్రం దిగివచ్చింది. బీసీ బిడ్డ కాకపోయినా సీఎం రేవంత్ రెడ్డి కులగణనకు ముందుకు వచ్చారు. 56.36 శాతం బీసీలు ఉన్నారని తెలంగాణలో రేవంత్ రెడ్డి లెక్క తీశారు.

## మహిళల,బాలికల భద్రతకె షి టీమ్స్..

**మౌనం వీడి,నిర్భయంగా ముందుకు రండి..**

**ఫిర్యాదు వివరాలు గోప్యంగా ఉంచబడతాయి..**

**జిల్లా ఎస్పీ ఉదయ్ కుమార్ రెడ్డి**




**మెదక్,ఏప్రిల్ 30(సూర్యరేఖ)**మెదక్ షీటీమ్స్ ఏప్రిల్ నెలలో ఇప్పటి వరకు నిర్వహించిన అవేర్నెస్ కార్యక్రమాల జిల్లా వ్యాప్తంగా ఈవ్ టీజర్స్ పట్టుకొని 04 ఎఫ్ఆర్ఐ, లను 38 ఈ-పిటి కేసులను నమోదు చేయడం జరిగినది.రెడ్ హాండ్ గా తూప్రాన్ సబ్ డివిజన్ లో 56 మందిని,మెదక్ సబ్ డివిజన్ లో 41 మంది మొత్తం 97 మందిని పట్టుకుని కౌన్సెలింగ్ నిర్వహించడం జరిగింది.షీ టీమ్స్ బృందాలు 64 అవగాహన కార్యాక్రమాలను ప్రభుత్వ కళాశాలలు, ప్రభుత్వ పాఠశాలల్లో నిర్వహించడం జరిగింది.ఈ సందర్భగా జిల్లా ఎస్పీ ఉదయ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ...ఎవరైనా వేధించిన రోడ్డుపై వెళ్లేటప్పుడు అవహేలనగా మాట్లాడిన ఉద్దేశపూర్వకంగా వెంబడించిన వెంటనే 100 లేదా షీటీమ్ వాట్సప్ నెంబర్ 8712657963,పోలీస్ లకు ఫోన్ చేసి పిర్యాదు చేస్తే,వారిపైన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఫిర్యాదు అందిన వెంటనే ఆ ప్రదేశానికి చేరుకుంటామని, ఫోన్ చేసిన వారి నెంబరు,పేర్లు గోప్యంగా ఉంచుతామని వెల్లడించారు. మహిళలు,బాలికల రక్షణ గురించి షీటీమ్స్ పని చేయడం జరుగుతుందని,మీకు ఎలాంటి సమస్యలు ఉన్నా వెంటనే వాట్సప్ నెంబర్ కు ఫోన్ చేసి తెలపాలని సూచించారు.మీకు తెలియకుండా పోలీసులు సివిల్ డ్రస్ లలో ముఖ్య కూడళ్ళల్లో తిరుగుతున్నారని,అలాగే చదువుకునే విద్యార్థినిలకు18 సంవత్సరాలు నిండకుండానే వివాహం చేస్తున్నట్లుగానే తెలిస్తే వెంటనే 1098కు తెలియజేయాలని తెలిపారు.యాంటీ హ్యూమెన్ ట్రాఫికింగ్ యూనిట్ ని మెదక్ జిల్లాలో ప్రారంభించడం జరిగిందని,మనుషుల అక్రమ రవాణా జరిగితే వెంటనే సమాచారం అందించాలని ఆర్గనైజ్డ్ నేరాలు చేసే వారిపై ఫిర్యాదు చేయాలని సూచించారు.జిల్లా ఎస్పీ ఉదయ్ కుమార్ రెడ్డి పర్యవేక్షణలో తూప్రాన్ డి.ఎస్.పి వెంకట్ రెడ్డి,మెదక్ డి.ఎస్.పి ప్రసన్న కుమార్,ఆద్వర్యంలో షీటీమ్స్ బృందాలు పని చేయడం జరుగుతుంది.షీటీమ్ సిబ్బంది హెడ్ కానిస్టేబుల్ దేవదాస్,కానిస్టేబుళ్లు ప్రమీల,విజయ్,స్వరూప,గంగామణి,డివిజన్ల వారిగా విధులు నిర్వహించడం జరుగుతుంది.

# వక్ఫ్ చట్టం.. భిన్న ఆలోచనలు




దేశంలో ముస్లిం సమాజానికి చెందిన ధార్మిక, సాంస్కృతిక, విద్యాసంస్థల నిర్వహణలో 'వక్ఫ్ బోర్డు' కీలక పాత్ర పోషిస్తుంది. స్వాతంత్ర్యం నుంచి ఇటీవలి '2025-వక్ఫ్ చట్టం' వరకు ఈ సంస్థ ఎన్నో మార్పులు, పలు అభివృద్ధి దశలను చవిచూసింది. మతపరమైన, సామాజిక, ఆర్థిక ప్రాము ఖ్యం కలిగిన వక్ఫ్ ఆస్తులను నియంత్రించడానికి, రక్షించడానికి భారత ప్రభుత్వం కృషిచేస్తున్నది. వక్ఫ్ ఆస్తుల నిర్వహణకు 195 4- వక్ఫ్ చట్టం పునాది వేసింది. కాలక్రమేణా, పాలనను మెరుగుపరచడానికి, దుర్వినియోగాన్ని నిరోధించడానికి చట్టాలు నవీకరించబడినాయి. వక్ఫ్ సవరణ బిల్లు - 2025 పారదర్శకతను పెంచడం, నిర్వహణను బలోపేతం చేయడం, వక్ఫ్ ఆస్తులను రక్షించడమే లక్ష్యంగా పెట్టుకున్నది. దీన్ని ఉమీద్ చట్టం అని పిలుస్తారు. 1995 చట్టం స్థానంలోకి ప్రస్తుత ఉమీద్ వక్ఫ్ చట్టం వస్తుంది. కేంద్ర న్యాయమంత్రి కిరెన్ రిజిజు చెప్పినట్టుగా మెరుగైన పర్యవేక్షణ, జవాబుదారీతనాన్ని నిర్ధారిస్తూ పేరు మార్చబడింది. ఇస్లాం మతంలో వక్ఫ్ అంటే 'ధార్మిక ప్రయోజనాల కోసం దానం చేసిన ఆస్తి' అని అర్థం. ఇదొక నిర్దిష్ట ప్రయోజనం కోసం (సామాజిక సేవ, విద్య, వైద్యం మొదలైనవి) దేవునికి అంకితం చేయబడిన ఆస్తి. ఈ ఆస్తిని అమ్మడం లేదా బదిలీ చేయడం సాధ్యం కాదు. దాని ఆదాయం నిర్దిష్ట ధార్మిక లేదా సామాజిక ప్రయోజనాల కోసం ఉపయోగపడుతుంది. మతపరమైన ప్రయోజనాల కోసం శాశ్వతంగా భూములను ఇవ్వాలనుకునే లేదా దానం చేయాలనుకునే వారిని వకీఫ్ అంటారు. ఈ సమష్టి విరాళాలను వక్ఫ్ బోర్డు అని పిలిచే ఒకే సంస్థ కింద ఉంచుతారు. ముతవలి నేతృత్వంలోని దానం చేసిన భూములను ఈ వక్ఫ్ బోర్డు నిర్వహిస్తుంది. వక్ఫ్ బోర్డులపై విమర్శలు ఎందుకున్నాయంటే వక్ఫ్ చట్టం, ట్రస్ట్ చట్టాల మధ్య వ్యత్యాసం ఉన్నది. ట్రస్ట్ చట్టం తప్పనిసరికాదు, ప్రైవేటు ఉపయోగం కోసమే ఉద్దేశించబడినది. అయితే, వక్ఫ్ చట్టం శాశ్వతమైనది, దాతృత్వమైనది. 1913, 1923, 1954, 1955లలో చట్టాలు జరిగాయి. పార్లమెంటరీ ప్యానెల్ ప్రకారం వక్ఫ్ దేశంలో రక్షణ, రైల్వేల తర్వాత మూడవ అతిపెద్ద భూ యజమాని. దీనికి 9.4 లక్షల ఎకరాల వ్యవసాయ భూమి , 8.4 లక్షల ఎకరాల స్థిరాస్తులున్నాయి. దీనికి కేంద్ర స్థాయిలో ఒక ప్రధాన బోర్డు ఉండగా, రాష్ట్ర స్థాయిలో 32 బోర్డులున్నాయి. 2006 రాజేందర్ సచార్ నేతృత్వంలోని కమిటీ వక్ఫ్‌పై ఒక ప్రత్యేక అధ్యాయాన్ని రాసి వక్ఫ్ చట్టంలోని దుష్ప్రభావాలను, ప్రధానంగా ఈ వక్ఫ్ ఆస్తులను తమ ప్రైవేటు ఉపయోగం కోసం ఉపయోగిస్తున్న ముతవలిల అవినీతి, భూ దోపిడీ, భూముల ఆక్రమణలను స్పష్టంగా పేర్కొన్నది. వక్ఫ్ ఆస్తులను సరిగ్గా ఉపయోగించుకుంటే రూ.12,000 కోట్ల జీవీఏ (స్థూల విలువ) సృష్టించబడి ఉండేదని, మైనారిటీ వర్గాలలో, ముఖ్యంగా ముస్లింలలో పేదరికాన్ని తొలగించవచ్చని, కానీ, అది రూ.163 కోట్లను మాత్రమే సృష్టించిందని పేర్కొన్నది. దేశంలోని ఏ కోర్టుకు వక్ఫ్ జవాబుదారీగా ఉండదు. వక్ఫ్ బోర్డులో కొన్ని ప్రధాన సంస్కరణలు కూడా ఉండాలని సచార్ పేర్కొన్నారు. 2025 చట్టంలో ప్రధాన అంశాలు ఇలా ఉన్నాయి. గతంలో వక్ఫ్‌ను డిక్లరేషన్ లేదా ఎండోమెంట్ (వక్ఫ్- అలాల్- అవులాద్) ద్వారా ఏర్పాటు చేయవచ్చు. గతంలో వక్ఫ్ ఆస్తిని విచారించి నిర్ణయించే అధికారం వక్ఫ్ బోర్డు కలిగి ఉన్నది. వక్ఫ్ సర్వేలు నిర్వహించడానికి సర్వే కమిషనర్లు, అదనపు కమిషనర్లు నియమించబడ్డారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వక్ఫ్ బోర్డులకు సలహా ఇవ్వడానికి కేంద్ర వక్ఫ్ కౌన్సిల్‌ను ఏర్పాటుచేసింది. సెంట్రల్ వక్ఫ్ కౌన్సిల్ సభ్యులందరూ ముస్లింలుగా ఉండాలి, కనీసం ఇద్దరు మహిళా సభ్యులు కూడా ఉండాలి. రాష్ట్ర ప్రభుత్వాలు ఎప్పుడైనా వక్ఫ్ ఖతాలను ఆడిట్ చేయవచ్చు. సున్నీ, షియా వర్గాలకు ప్రత్యేక వక్ఫ్ బోర్డులున్నా ట్రిబ్యునల్ నిర్ణయం అంతిమమైనది. కోర్టులలో దాని నిర్ణయాలకు వ్యతిరేకంగా అప్పీళ్లు నిషేధించబడ్డాయి. ఇప్పుడు కొత్త ఉమీద్ చట్టం పన్ను పర్యవేక్షణ, న్యాయ పర్యవేక్షణ, ప్రభుత్వ పర్యవేక్షణను మార్చింది. దాతలు కనీసం ఐదేండ్లు ముస్లింలను ఆదరిస్తూ ఉండాలి, ఆస్తిని కలిగి ఉండాలి. వక్ఫ్‌గా గుర్తించబడిన ఏదైనా ప్రభుత్వ ఆస్తి వక్ఫ్‌గా నిలిచిపోతుంది. యాజమాన్య వివాదాలను కలెక్టర్ పరిష్కరిస్తారు, అతను రాష్ట్ర ప్రభుత్వానికి నివేదికను సమర్పిస్తాడు. రాష్ట్ర రెవెన్యూ చట్టం ప్రకారం సర్వేలు నిర్వహించడానికి, పెండింగ్‌లో ఉన్న సర్వేలు ఆదేశించడానికి కలెక్టర్లకు అధికారం ఉంటుంది. కొత్తగా సృష్టించబడిన వక్ఫ్ బోర్డులో ఇద్దరు ముస్లిమేతరులను చేర్చవచ్చు, బోర్డును మార్చవచ్చు. బోహ్రా ఆగాఖానీ కమ్యూనిటీల నుంచి ఒక్కొక్క సభ్యునికి సమాన స్థలాన్నిస్తుంది (రాష్ట్రంలో వక్ఫ్ ఉంటే) ట్రిబ్యునల్ స్థానాన్ని బలోపేతం చేస్తుంది. ఇప్పుడు వక్ఫ్ మౌఖిక రూపంలో కాకుండా డాక్యుమెంట్ రూపంలో చేయాలి కానీ స్వాతంత్ర్యం నుంచి వక్ఫ్ మౌఖిక రూపంలో ఉంటూ వచ్చింది. ల్యాండ్ సర్వేయర్‌గా జిల్లా కలెక్టర్‌ను కంపోజ్ చేయడమనేది ప్రభుత్వం ముస్లింల వ్యక్తిగత చట్టాలలోకి ప్రవేశించడం లాంటిది. ఇది ప్రధానంగా షరియా ద్వారా నిర్వహించబడుతుంది. 6 నెలల్లో పోర్టల్ నిర్వహణ, భూముల గురించి డేటా, వారసత్వం.. మొదలైనవి నిర్వహించడం చాలా కష్టమైన పని. కొంతమంది విద్యావేత్తలు కేంద్రం వక్ఫ్ ప్రధాన భూములపై దృష్టిపెట్టిందని విమర్శిస్తున్నారు. అయితే ఉమీద్ చట్టంలోని కొన్ని చర్యలను ముస్లిం సమాజం కూడా స్వాగతిస్తున్నది. మహిళా ముస్లింలతో బోర్డు పునఃరూపకల్పనను నల్సార్ మాజీ వైస్ చాన్స్‌లర్ ముస్తఫా స్వాగతించారు. రికార్డులు వక్ఫ్ భూముల డిజిటలైజేషన్‌ను అంగీకరించారు. కానీ 6 నెలలు చాలా తక్కువని అతను భావించినట్టుగా ముస్లిం సమాజం, ప్రభుత్వం ఎక్కడ ఎప్పుడు సమస్య తలెత్తినా చేతులు కలిపి సమస్యను సామరస్యంగా పరిష్కరించుకోవాలని కూడా ప్రభుత్వానికి ఆయన సూచిస్తున్నారు. డాక్టర్ బీఆర్ అంబేద్కర్ చెప్పినట్టుగా భారతదేశం గొప్ప వైవిధ్యానికి నిలయం. దీనిలో ప్రజలు చాలా విభిన్నమైన, రంగురంగుల దేశాన్ని రూపొందిస్తారు. ఈ కాలంలో ప్రతి అంశం మారుతున్నది. వక్ఫ్ బోర్డు కూడా దాని ఆస్తులను ఆధునీకరించి, హేతుబద్ధీకరించాలి. దాని సభ్యుల శ్రేయస్సు కోసం ఉపయోగించాలి. దీనిని ప్రత్యర్థి వాదానికి అవకాశంగా తీసుకోవాలి.

# పాక్ పాచికల్ని పారనీయొద్దు!



పహల్గామ్‌లో 26 మంది నిండు ప్రాణాలను బలితీసుకున్న ఉగ్రదాడిపై ప్రతీకారం తీర్చుకోవాల్సిందేనన్న అభిప్రాయం రోజురోజుకూ దేశంలో బలపడుతుండగా పాకిస్తాన్ మరింత రెచ్చగొట్టేలా మాట్లాడుతోంది. మొదటి నాలుగు రోజులూ ఉలకని, పలకని ఆ దేశం అటుతర్వాత 'తటస్థ దర్యాప్తు' రాగం అందుకుంది. ఆ మర్నాడే అణు బెదిరింపులకు దిగింది. మరోపక్క భద్రతా మండలిలో చడీచప్పుడూ లేకుండా లాబీయింగ్ సాగించి తన పాచిక పారేలా చూసుకుంది. ఇక్కడే మన లోపం కొట్టొచ్చినట్టు కనబడుతోంది. జమ్మూకశ్మీర్‌లో జరిగిన ఉగ్రదాడిని 'తీవ్రంగా' ఖండిస్తు న్నట్టు తీర్మానం చెబుతున్నా అందులో దాడికి కారణమైన 'ద రెసిస్టెన్స్ ఫ్రంట్' (టీఆర్ఎఫ్) సంస్థ పేరు ప్రస్తావనే లేకపోవటం ఆశ్చర్యం కలిగిస్తుంది. చైనా ఎప్పటిలాగే పాకిస్తాన్ వాదనతో శ్రుతి కలిపింది. కానీ మన కు చాలా సన్నిహితుడనుకున్న డోనాల్డ్ ట్రంప్ ఏలుబడి అమెరికాలో మొదలైనా పాక్‌తో ఆ దేశం అంటకాగుతున్న వైనం దిగ్భ్రాంతికరం కాదా? ఈమధ్యకాలంలో బలూచిస్తాన్‌లో రైలును దారిమళ్లించి అనేకుల్ని హతమార్చిన ఉదంతంలో భద్రతామండలి అందుకు కారణమైన బలూచిస్తాన్ లిబరేషన్ ఆర్మీ (బీఎల్ఏ) పేరు ప్రస్తావించింది. 2019లో పుల్వామాలో జరిగిన ఉగ్రదాడి ఉదంతంలో సైతం జైషే మొహమ్మద్ (జేఈఎం) ప్రమేయాన్ని మండలి తీర్మానం ఎత్తి చూపింది. కానీ ఇప్పుడేమైంది? ఇక్కడికొచ్చేసరికి ఈ నీళ్ల నములుడు దేనికి? అమెరికా రూపొందించిన తీర్మానంలో తొలుత ప్రస్తావనకొచ్చిన టీఆర్ఎఫ్ పేరు ఎందుకు ఎగిరిపోయింది? ఏ సంస్థనూ మాటమాత్రంగానైనా ఖండించటానికి ముందుకురాని తీర్మానం 'అంతర్జాతీయ శాంతికీ, భద్రతకూ విఘాతం కలిగించే ఉగ్ర ఘాతుకాలపై అన్నివిధాలుగా పోరాడతాం' అని బడాయి పోవటం చిత్రం కాదా! ఆ ఘనకార్యం మేమే చేశామని విర్రవీగిన సంస్థ పేరెత్తటానికి మండలికున్న అభ్యంతర మేమిటి? అఫ్గాన్‌లో సోవియెట్ సైన్యాన్ని ఎదుర్కొనటానికి అమెరికా ఆశీస్సులతో ఉగ్రవాద శిబిరాలు నడిపిన పాపిష్టి చరిత్ర తమకుందని ఈమధ్యే పాక్ రక్షణమంత్రి అంగీకరించాడు. తాజా పరిణామాల నేపథ్యంలో అలాంటి లాలూచీ ఇంకా కొన సాగుతున్నదనుకోవాలా? ప్రధాని నరేంద్ర మోదీ మొన్న బిహార్‌లో కావొచ్చు... తాజాగా 'మన్ కీ బాత్'లో కావొచ్చు, పహల్గామ్ ఉదంతంలో బాధితులకు సరైన న్యాయం దక్కేలా చేస్తామని స్పష్టం చేశారు. పాత్ర ధారుల్ని, సూత్రధారుల్ని తీవ్రాతితీవ్రంగా శిక్షిస్తామని హామీ ఇచ్చారు. మంచిదే. అయితే ఈ కృషి బహుముఖాలుగా వుండాలి. ఉగ్రవాదుల్ని పట్టి బంధించటానికి ప్రయత్నించటంతో పాటు అంతర్జా తీయంగా పాక్‌ను ఏకాకిని చేయటానికి కృషి చేయాలి. ఉగ్రసంస్థల్ని కిరాయి ముఠాలుగా వాడుకుంటున్న దాని నైజాన్ని అంతర్జాతీయ వేదికలపై ఎండగట్టాలి. పాకిస్తాన్ తెరవెనకుండి భద్రతామండలి తీర్మానంలో చేయించిన మార్పులు చిన్నవేమీ కాదు. ఉగ్ర సంస్థ టీఆర్ఎఫ్‌తో పాక్ సర్కారు ఎంతగా చెట్టపట్టాలు వేసుకున్నదో మండలిలో జరిగిన పరిణామాలే తేటతెల్లం చేస్తున్నాయి. తీర్మానంలో టీఆర్ఎఫ్ ప్రస్తావన లేకుండా చేసిన క్షణాల్లోనే ఆ ఉగ్ర సంస్థ తన పాత ప్రకటన 'అధికారికమైనది' కాదంటూ స్వరం మార్చటం గమనించదగ్గది. దాడి జరిగిన వెంటనే తామే అందుకు కారకులమని చెప్పిన ఆ సంస్థ మండలిలో పాక్ వాదనకు అనుగుణంగా ఆ ప్రకటన తమది కాదనటమే కాదు... నింద మోపటం కోసం భారత సైన్యం కావాలని చేసిన పనిగా ఆ ఉదంతాన్ని వక్రీకరించే ప్రయత్నం చేసింది. లష్కరే తోయిబా విషపుత్రిక అయిన టీఆర్ఎఫ్ 2020 నుంచీ జమ్మూకశ్మీర్‌లో అనేక దాడులకు పాల్పడుతోంది. ఆ సంస్థను మన దేశం నిషేధించింది కూడా! ఏదో విధంగా మన దేశాన్ని ఇబ్బందులపాలు చేయటం కోసం ఏళ్ల తరబడి స్వయంగా నిర్మించిన ఉగ్రవాద సాలెగూటిలో తానే చిక్కుకుని పాకిస్తాన్ తరచు విలవిలలాడుతోంది. 2015లో పెషా వర్ కంటోన్మెంట్ ప్రాంతంలోని పాఠశాలపై ఉగ్రవాదులు ఒక్కుమ్మడిగా విరుచుకుపడి 140 మంది బాలబాలికల్ని కాల్చిచంపారు. ఆ మరుసటి ఏడాది క్వెట్టాలో పోలీసు శిక్షణ కేంద్రం ఆవరణలోకి ప్రవేశించి 60 మందిని హతమార్చారు. ఒక యూనివర్సిటీపై దాడికి దిగి ప్రొఫెసర్‌తోపాటు 20 మంది విద్యార్థుల ప్రాణాలు తీశారు. ఈ మాదిరి ఉదంతాలు ఎన్నెన్నో. అయినా పాకిస్తాన్ వైఖరిలో ఆవగింజంతైనా మార్పు లేదు. పశ్చాత్తాపం అసలే లేదు. పహల్గామ్ దాడిని ఖండించకుండా పర్యాటకులు ప్రాణాలు కోల్పోవటం విచారకరమంటూ ప్రకటన చేసి చేతులు దులుపుకుంది. పాకిస్తాన్ తీరు మారదని ఆ దేశ ప్రధాని షెహబాజ్ షరీఫ్ దబాయింపు చూస్తే తెలుస్తుంది. ఉగ్రదాడిపై ఆయనగారికి 'తటస్థ, పారదర్శక, విశ్వసనీయ' దర్యాప్తు కావాలట! అసలు తన ఎన్నికే సంశయాస్పదమైంది. పాక్ సైన్యం అండదండలతో అందలమెక్కిన చరిత్ర షెహబాజ్‌ది. 2016నాటి పఠాన్‌కోట్ ఉగ్రదాడి తర్వాత జరిగిన ఇరు దేశాల సంయుక్త దర్యాప్తును నీరు గార్చిందెవరు? పాక్ ప్రతినిధులు మన దేశం వచ్చి దర్యాప్తులో పాల్గొని వెళ్లగా, మన ప్రతినిధి బృందాన్ని మాత్రం పాక్ గడ్డపైకి అనుమతించని వైనం, తాము సేకరించిన సాక్ష్యాలను భారత్‌తో పంచుకోని తీరు షెహబాజ్ మరిచారా? 2008 నాటి ముంబై పేలుళ్ల ఉదంతంలో ఇచ్చిన సాక్ష్యాధారాలకు ఏ గతి పట్టించారో గుర్తులేదా? అణ్వాయుధ దాడికి సిద్ధమంటూ బెదిరింపులకు దిగుతున్న పాక్ దుష్ట పన్నాగాలను ప్రపంచ దేశాలకు తెలియజెప్పాలి. అందుకు దౌత్యపరంగా మరింత కృషి చేయాలి. దాంతోపాటు అన్నివిధాలా సంసిద్ధతలు పెంపొందించుకోవాలి. సామాజిక మీడియాలో కశ్మీరీలపై విద్వేషాన్ని కక్కే అవాంఛనీయ శక్తుల ఆటకట్టించాలి. ఇది కలసికట్టుగా నిలబడాల్సిన కాలమని చాటాలి.


## జిల్లాలో 30,30(ఎ)పోలీసు యాక్ట్ అమలు..

**జిల్లా ఎస్పీ ఉదయ్ కుమార్ రెడ్డి**



**మెదక్,ఏప్రిల్ 30(సూర్యరేఖ)** మెదక్ జిల్లాలో శాంతి భద్రతలను దృష్టిలో ఉంచుకుని మే 01వ తేది నుండి 31 వ తేదీ వరకు జిల్లా వ్యాప్తంగా 30,30(ఎ) పోలీసు యాక్ట్ 1861 అమలులో ఉంటుందని మెదక్ జిల్లా ఎస్పీ ఉదయ్ కుమార్ రెడ్డి తెలిపారు.దీని ప్రకారం పోలీసు అధికారుల అనుమతి లేకుండా జిల్లాలో ప్రజలు ధర్నాలు,రాస్తా రోకోలు నిరసనలు ర్యాలిలు,పబ్లిక్ మీటింగ్,లు,సభలు,సమావేశాలు నిర్వహించవద్దని తెలిపారు.అలాగే ప్రజా ధనాన్ని నష్టం కల్గించే చట్ట వ్యతిరేక కార్యక్రమాలు చేపట్టరాదని ఎస్పీ హెచ్చరించారు.కాబట్టి జిల్లా ప్రజలు,ప్రజా ప్రతినిధులు,వివిధ సంఘాల నాయకులు తమకు ఈ విషయంలో సహకరించాలని కోరారు.

## దుర్గమ్మ,పోచమ్మ అమ్మవార్లకు ఘనంగా బండ్ల ఊరేగింపు..



**టేక్మాల్,ఏప్రిల్ 30(సూర్యరేఖ)** మెదక్ జిల్లా టేక్మాల్ మండలం,ఎలకుర్తి గ్రామపంచాయతీ పరిధిలోని ఎలకుర్తి గ్రామంలో మంగళవారం అమ్మవార్లకు బోనాలు సమర్పించారు. అదేవిదంగా బుధవారం యువత డాన్సులతో అంగరంగ వైభవంగా డబ్బు చప్పులతో రెండు గ్రామాల ప్రజలు పోచమ్మ,దుర్గమ్మ అమ్మవార్లకు బండ్ల ఊరేగింపు కార్యక్రమాన్ని నిర్వహించారు.రెండు గ్రామాలనుండి ప్రజలు భారీ సంఖ్యలో పాల్గొని గ్రామంలోని ప్రజలందరూ సుఖ సంతోషాలతో, అందరు సుభిక్షంగా ఉండాలని అమ్మవార్లకు మొక్కులు చెల్లించుకున్నారు.ఈ కార్యక్రమంలో రెండు గ్రామాల ప్రజలు భారీగా పాల్గొన్నారు.


## సింగరేణి సంస్థ అభివృద్ధిలో కార్మిక సంఘాల పాత్ర కీలకం..

**గుర్తింపు సంఘంతో నిర్మాణాత్మక సమీక్షా సమావేశంలో జిఎం.దేవేందర్**




**మందమర్రి,ఏప్రిల్ 30(సూర్యరేఖ)** సింగరేణి సంస్థ అభివృద్ధిలో ఉత్పత్తి ఉత్పాదకతలో కార్మిక సంఘాల పాత్ర చాలా కీలకమైనదని సింగరేణి సంస్థ ఉత్పత్తి,ఉత్పాదకత లోనే కాకుండా ఉద్యోగుల సంక్షేమానికి కూడా ఎక్కువ ప్రదాన్యతను ఇస్తుందని ఏరియా జిఎం.జి.దేవేందర్ అన్నారు. బుధవారం మందమర్రి ఏరియా జనరల్ మేనేజర్ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్లో జి.దేవేందర్ అధ్యక్షతన జరిగిన 5వ నిర్మాణాత్మక సమీక్షా సమావేశంలో (స్ట్రక్చర్ మీటింగ్) గుర్తింపు సంఘం నాయకులు ఏరియా బ్రాంచ్ సెక్రటరీ సలేంద్ర సత్యనారాయణ,ఏఐటీయూసీ సెంట్రల్ వైస్ ప్రెసిడెంట్, వెంకటస్వామి బెల్లంపల్లి బ్రాంచ్ సెక్రటరీ దాగం మల్లేష్,ఏఐటియుసి నాయకులతో సింగరేణి కార్మికుల నాలుగొవ నిర్మాణాత్మక సమావేశంలో ఇప్పటి వరకు జరిగిన పనుల పురోగతి, పలు సమస్యలపై చర్చించారు.ఈ సందర్భంగా గుర్తింపు సంఘం నాయకులు ప్రస్తావించిన పనులను పరిష్కరించాలని జిఎం సంబంధిత అధికారులను ఆదేశించారు.ఈ సమావేశంలో జిఎం.జి.దేవేందర్ గుర్తింపు సంఘం నాయకులతో మాట్లాడుతూ... ఇప్పటి వరకు సంస్థకు ఉత్పత్తి లక్ష్య సాధనలో ఏ విధంగా సహకరించారో ఇక ముందు కూడా సహకరించా లని కోరారు.ఈ కార్యక్రమంలో ఎస్ఓటు జిఎం.విజయ ప్రసాద్ మందమర్రి ఏఐటియుసి బ్రాంచ్ సెక్రటరీ సలేంద్ర సత్యనారాయణ పర్సనల్ మేనేజర్ ఎస్.శ్యాంసుందర్,డీజీఎం ఐఈడి రాజన్న,డీజీఎం ఈ అండ్ ఎం.వెంకటరమణ,కేకే గ్రూప్ ఏజెంట్ రాంబాబు,సివిల్ ఎస్ఈ రాము,రామకృష్ణాపూర్ ఏరియా హాస్పిటల్ డివైసీఎంవో ప్రసన్నకుమార్, డివైపిఎం మైత్రేయ బందు,సెక్యూరిటీ అధికారి ఎన్. రవి,ఏఐటీయూసీ సెంట్రల్ వైస్ ప్రెసిడెంట్ వెంకటస్వామి బెల్లంపల్లి ఏఐటియుసి బ్రాంచ్ సెక్రటరీ దాగం మల్లేష్,యూనియన్ నాయకులు పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోలుపై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించిన మంత్రులు ఉత్తమ్,తుమ్మల




**కామారెడ్డి,ఏప్రిల్ 30(సూర్యరేఖ)** యాసంగి పంట కొనుగోలు వేగవంతం చేయాలని రాష్ట్ర పౌర సరఫరాలశాఖ మంత్రివర్యులు ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు.బుధవారం హైదరాబాద్ నుంచి రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి వర్యులు ఉత్తమ్ కుమార్ రెడ్డి,రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వర రావు,పౌర సరఫరాలశాఖ కమీషనర్ డి.ఎస్.చౌహాన్,లతో కలిసి ధాన్యం కొనుగోలుపై జిల్లా కలెక్టర్ లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించగా,జిల్లా కలెక్టర్ అధికారులు తాడ్వాయి మండల కేంద్రం నుండి హాజరయ్యారు.ఈ సందర్భంగా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ...తెలంగాణ రాష్ట్రంలో యాసంగి పంట 2024-25 సంవత్సరంలో 54 లక్షల 89 వేల ఎకరాలలో సాగు జరిగిందని,137.10 ఎల్.ఎం.టి.ధాన్యం ఉత్పత్తి అవుతుందని,ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల ద్వారా దాదాపు 70.13 ఎల్.ఎం.టి.ధాన్యం కొనుగోలు చేయాల్సి ఉంటుందని అన్నారు. రాష్ట్రంలో ఇప్పటి వరకు 2.55 లక్షల రైతుల నుంచి 19.60 ఎల్.ఎం.టి.ధాన్యం కొనుగోలు చేశామని అన్నారు.మే నెలలో కొనుగోలు కేంద్రాలకు అధికంగా ధాన్యం రానున్న నేపథ్యంలో ధాన్యం కొనుగోలు ప్రక్రియ వేగవంతం చేయాలని మంత్రి అధికారులను ఆదేశించారు.అకాల వర్షాలు కారణంగా రైతులు నష్టపోకుండా నాణ్యమైన ధాన్యాన్ని వేగవంతంగా కొనుగోలు చేయాలని మంత్రి సూచించారు. రానున్న 15 నుంచి 20 రోజుల పాటు సజావుగా ధాన్యం కొనుగోలు చేయడం ప్రభుత్వ అత్యంత ప్రాధాన్యతా అంశమని అన్నారు. కొనుగోలు కేంద్రాల వద్ద ఎటువంటి లోటుపాట్లు ఉండటానికి వీలులేదని అన్నారు.రైస్ మిల్లులకు బ్యాంక్ గ్యారెంటీ అడిగామని,ఏ అంశంలో మినహాయింపులు ఇవ్వడం కుదరదని మంత్రి పేర్కొన్నారు.రైస్ మిల్లర్లతో కలెక్టర్, ఉన్నతాధికారులు చర్చించాలని జిల్లాలలో అవసరమైతే ఇంటర్మీడియట్ గోదాములకు కొనుగోలు చేసిన ధాన్యాన్ని తరలించాలని అన్నారు.రాష్ట్ర వ్యాప్తంగా 10 లక్షల మెట్రిక్ టన్నుల ఇంటర్మీడియట్ గోదాముల కేటాయింపు జిల్లాల వారీగా అవసరం బట్టి మంజూరు చేయాలని,మంత్రి పౌర సరఫరాల శాఖ ఉన్నతాధికారులకు సూచించారు. ప్రభుత్వానికి ఆర్థికంగా ఇబ్బంది ఉన్నప్పటికీ రైతులకు సమస్య రాకుండా చూసుకోవాలని అన్నారు.ధాన్యం కొనుగోలుపై వివిధ రాజకీయ పక్షాలు,పత్రికలు, సామాజిక మాధ్యమాల ద్వారా చేస్తున్న దుష్ప్రచారాన్ని అధికారులు తిప్పికొట్టాలని, ఎక్కడైనా నిజంగానే ఇబ్బందులు ఉంటే వాటిని సత్వరమే పరిష్కరించాలని మంత్రి సూచించారు. వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న మంత్రి తుమ్మల నాగేశ్వర రావు మాట్లాడుతూ. హెచ్ఎంటి, ఆర్ఎన్ఆర్, 1638 రకాల ధాన్యంలో నూకలు అధికంగా వస్తాయనే కారణంతో మిల్లర్లు తిరస్కరిస్తున్నట్లు గమనించడం జరిగిందని అన్నారు. రైస్ మిల్లు వద్ద క్వింటాల్ కు 5 కేజీలు తరుగు తీస్తున్నట్లు రైతులు ఆందోళన చెందుతున్నారని, కొనుగోలు కేంద్రాలలో గన్ని బ్యాగుల కొరత కూడా కొంత ఉందని అన్నారు.రాబోయే యాసంగి సీజన్ లో నూకలు అధికంగా వచ్చే వడ్ల విత్తనాలను పంట వేయకుండా రైతులలో అవగాహన కల్పించాలని మంత్రి అన్నారు.వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న పౌరసరఫరాల శాఖ కమీషనర్ డిఎస్ చౌహన్ మాట్లాడుతూ...జిల్లాలో ఉన్న రైస్ మిల్లర్లు నిబంధనలు ప్రకారం నడుచుకునేలా కలెక్టర్లు పకడ్బందీగా పర్యవేక్షించాలని అన్నారు.ధాన్యం రవాణాకు వాహనాల ఇబ్బందులు రాకుండా చర్యలు తీసుకోవాలని,రైస్ మిల్లుల వద్ద ధాన్యం బస్తాలు అన్ లోడింగ్ ఆలస్యం కాకుండా చూడాలని, హమాలీల కొరత ఉండకుండా జాగ్రత్త పడాలని అన్నారు.కొనుగోలు కేంద్రాల వద్దకు పెద్ద ఎత్తున ధాన్యం వస్తున్నప్పటికీ వేగవంతంగా కొనుగోలు చేయడంలో కొంత ఆలస్యం జరుగుతుందని,వీటిని సంపూర్ణంగా నివారించాలని అన్నారు.ధాన్యం కొనుగోలు అంశంపై జిల్లా కలెక్టర్లు ప్రత్యేక దృష్టి సారించి ప్రత్యేకంగా మానిటర్ చేయాలని అన్నారు. రైస్ మిల్లర్లు తాలు,తరుగు పేరు మీద ఎటువంటి కోతలు లేకుండా జాగ్రత్తలు పాటించాలని అన్నారు. కొనుగోలు కేంద్రాల వద్ద గన్ని బ్యాగులు ఉండాలని, రైతులకు నేరుగా ఇవ్వవద్దని,మనం కొనుగోలు చేసిన ధాన్యం నింపేందుకు మాత్రమే వినియోగించాలని అన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ మాట్లాడుతూ...జిల్లాలో ఏర్పాటుచేసిన కొనుగోలు కేంద్రాల్లో రైతుల కోసం ప్యాడీ క్లీనర్స్,టార్ పాలిన్ లు,తూకం వేసే యంత్రాలు,తేమ కొలిచే మిషన్ లు సమకూర్చడం జరిగిందని,అలాగే వేసవి కాలంలో కొనుగోలు కేంద్రాల్లో త్రాగునీరు,నీడ, ఓ.ఆర్.ఎస్.ప్యాకెట్లు అందుబాటులో ఉంచడం జరిగిందని తెలిపారు. కామారెడ్డి జిల్లాలో ఇప్పటివరకు 446 కొనుగోలు కేంద్రాల ద్వారా 22785 మంది రైతుల నుండి 181776 మెట్రిక్ టన్నుల వరి ధాన్యం కొనుగోలు చేయడం జరిగిందని, ఇందులో 59,354 మెట్రిక్ టన్నుల దొడ్డు రకం, 1,22,422 మెట్రిక్ టన్నుల సన్న రకం వరి ధాన్యం కొనుగోలు చేయడం జరిగిందని తెలిపారు.కొనుగోలు కేంద్రాలలో రైతులకు అకాల వర్షం వలన ఇబ్బంది కలుగకుండా ఉండేందుకు టార్పాలిన్ లను సమకూర్చడం జరిగినది. కొనుగోలు చేసిన ధాన్యం ను ట్యాబ్ ఎంట్రీ చేసి ఆయా మిల్లులకు సరఫరా చేయడం జరుగుచున్నదని తెలియజేశారు.ఇప్పటి వరకు 101038 మెట్రిక్ టన్నుల వరి ధాన్యంనకు 234.41 కోట్ల రూపాయలు ఆయా రైతులకు చెల్లించడం జరిగిందని,5315 మంది రైతుల వద్ద కొనుగోలు చేసిన సన్నరకం వడ్లకు 25.89 కోట్ల బోనస్ చెల్లించడం జరిగిందని తెలిపారు.ఈ వీడియో కాన్ఫరెన్స్ లో అదనపు కలెక్టర్ (రెవిన్యూ) వి.విక్టర్, ఆర్డీఓ వీణ,జిల్లా పౌర సరఫరాల అధికారి మల్లికార్జున్ బాబు,పౌర సరఫరాల జిల్లా మేనేజర్ రాజేందర్,జిల్లా సహకార అధికారి రామ్ మోహన్, జిల్లా వ్యవసాయ అధికారి తిరుమల ప్రసాద్,జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి సురేందర్, జిల్లా ముఖ్య ప్రణాళిక అధికారి రాజారాం,జిల్లా పంచాయతీ అధికారి మురళీ,జిల్లా మార్కెటింగ్ అధికారి రమ్య, తదితరులు పాల్గొన్నారు.

## రామంతాపూర్ లో ఘనంగా విశ్వగురు మహాత్మ బసవేశ్వర 892 వ జయంతి వేడుకలు...



**ఉప్పల్,ఏప్రిల్ 30 (సూర్యరేఖ)** విశ్వగురు మహాత్మ బసవేశ్వర 892వ జయంతిని పురస్కరించుకొని బుధవారం రామంతపూర్ ప్రధాన రహదారి చెరువు కట్ట పైన ఉన్న మహాత్మా బసవేశ్వరుని విగ్రహానికి రామంతపూర్ వీరశైవ లింగాయత్ సమాజం అధ్యక్షులు కోట గుడ్డప్ప, ప్రధాన కార్యదర్శి సంకూరి కుమారస్వామి,ల ఆధ్వర్యంలో పూలమాలలు వేసి జయంతి ఉత్సవాలు జరుపుకోవడం జరిగినది.ఈ కార్యక్రమానికి రాష్ట్ర బిజెపి ఉపాధ్యక్షులు,ఉప్పల్ మాజీ శాసనసభ్యులు ఎన్విఎస్ఎస్ ప్రభాకర్, రామంతపూర్ కార్పొరేటర్ బండారు శ్రీవాణి వెంకటరావు,రామంతపూర్ బిజెపి అధ్యక్షులు వంగాల సంతోష్ గుప్తా,లు హాజరై బసవేశ్వర విగ్రహానికి పూలమాలలు వేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. మూఢనమ్మకాలు బలంగా ఉన్న పూర్వపు రోజుల్లో తన బోధనల ద్వారా ప్రజలను మూఢాచారాల నుండి కాపాడారని అన్నారు.సమాజంలో కుల,వర్ణ లింగ వివక్షతకు వ్యతిరేకంగా పోరాడారని గుర్తు చేశారు. సమానత్వాన్ని బోధించిన అభ్యుదయవాది బసవేశ్వరుడని కొనియాడారు. ఈ కార్యక్రమంలో వల్లపు జగన్ యాదవ్,రేవు నరసింహ కురుమ,తాళ్ల బాలకృష్ణగౌడ్,కీర్తి,పలుగుల అంజయ్య,పోరెడ్డి మహేశ్వర్ రెడ్డి,మసిరెడ్డి ప్రభాకర్ రెడ్డి,తమ్మలి రవి, వారితోపాటు రామంతపూర్ సమాజం సభ్యులు, అంబర్పేట్,పటేల్ నగర్ సమాజాల వీరసేవ లింగాయతులు భారీ ఎత్తున తరలివచ్చి జయంతి ఉత్సవాలలో పాల్గొన్నారు.

## ఉగ్రవాదాన్ని కూకటివేళ్లతో పెకలించి వేయాలి..

దేవర వంశీ



**మెహిదీపట్నం,ఏప్రిల్ 30 (సూర్యరేఖ)** గుడిమల్కాపూర్ డివిజన్ భారతీయ జనతాపార్టీ కార్యాలయం వద్ద పార్టీ శ్రేణులతో పహల్గాంలో ఉగ్రవాదుల మారణహోమానికి నిరసనగా పరిసర ప్రాంతాలలో శాంతి ర్యాలీ నిర్వహించి,మృతుల చిత్రపటాల వద్ద కొవ్వొత్తులు వెలిగించి నివాళులర్పించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బీజేపీ సెంట్రల్ జోన్ గుడిమల్కాపూర్ డివిజన్ అధ్యక్షులు దేవర వంశీ పాల్గొని కొవ్వొత్తులు వెలిగించి నివాళులర్పించారు. ఈ సందర్భంగా దేవర వంశీ మాట్లాడుతూ...ఉగ్రవాదాన్ని దేశం నుండి పాలద్రోలాలని,మానవత్వాన్ని పెంపొందించాలని తెలిపారు.మానవత్వ విలువలు,దేశభక్తిని పెంపొందించుకోవాలన్నారు.పెట్రేగిపోతున్న ఉగ్రవాదులను అంతం చేసేందుకు సైనికులకు,రక్షణ వ్యవస్థకు విశేష అధికారాలు దేశ ప్రధాని నరేంద్ర మోడీ ఇచ్చారని అన్నారు.ఈ కార్యక్రమంలో గోల్కొండ జిల్లా ప్ర.కార్యదర్శి డిజ్వర్ సింగ్,గంగాధర్,రాధాకృష్ణ ,శ్రీకాంత్,సందేశ్ యాదవ్, సుధాకం నాగరాజు,అశ్విన్,విశాల్,మురళి లక్ష్మీకాంత్ తదితర నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## కన్నవారిని విస్మరిస్తే కఠిన చర్యలు

**మెట్ పల్లి ఆర్డీవో ఎన్.శ్రీనివాస్**

**మెట్ పల్లి :** వయో వృద్ధులైన కన్నవారిని విస్మరిస్తే చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని మెట్ పల్లి ఆర్డీవో ఎన్.శ్రీనివాస్ హెచ్చరించారు.బుధవారం తెలంగాణ అల్ సీనియర్ సిటీజేన్స్ అసోసియేషన్ మెట్ పల్లి డివిజన్ శాఖ ఆధ్వర్యంలో ముద్రించిన వృద్ధుల సంరక్షణ చట్టం అవగాహన గోడ పోస్టర్లను,కరపత్రాలను ఆర్డీవో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆర్డీవో మాట్లాడుతూ వయో వృద్ధుల సంరక్షణకు సీనియర్ సిటీజేన్స్ యాక్టు-2007 రూల్స్ 2011 లోని అంశాలను ప్రజలకు అవగాహన కల్పించడానికి సీనియర్ సిటీజేన్స్ అసోసియేషన్ గోడ పోస్టర్లను,కరపత్రాలను రూపొందించిన జిల్లా అధ్యక్షుడు హరి ఆశోక్ కుమార్ ఆధ్వర్యంలో జిల్లాలో నిరాదరణకు గురవుతున్న వయో వృద్ధులకు అందిస్తున్న సేవలను అభినందించారు. మెట్ పల్లి డివిజన్, మండలాల్లోఅన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో,గ్రామ పంచాయతీల్లో చట్టానికి సంబంధించిన పోస్టర్లు అంటించడం,కరపత్రాలు పంచడం ,ఫ్లెక్సీలతో అందరికీ అవగాహన కలుగుతుందన్నారు.

# హబ్సిగూడ డివిజన్ లో బీఆర్ఎస్ కు భారీ షాక్





## కాంగ్రెస్ లో భారీ ఎత్తున చేరికలు

**ఉప్పల్,ఏప్రిల్ 30(సూర్యరేఖ)** ఉప్పల్ నియోజకవర్గంలో బీఆర్ఎస్ కు భారీ షాక్ తగిలింది.పిఎస్ కాలనీ,నవరంగ్ గూడ, వాసవి నగర్ లలో ఉప్పల్ నియోజకవర్గం యువజన కాంగ్రెస్ అధ్యక్షులు ఆకారపు అరుణ్ పటేల్ సంపత్ ఆధ్వర్యంలో భారీ ఎత్తున కాంగ్రెస్ పార్టీలో చేరారు. హబ్సిగూడ డివిజన్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మందముల పరమేశ్వర్ రెడ్డి,మేడ్చల్ జిల్లా అధ్యక్షులు హరివర్ధన్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ లో భారీ సంఖ్యలో చేరారు. పార్టీలో చేరిన వారికి పరమేశ్వర్ రెడ్డి పార్టీ కండువాలను కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. రాష్ట్రంలో ఇందిరమ్మ రాజ్యంలో ప్రజాపాలన నడుస్తుందని ఈ సందర్భంగా పరమేశ్వర్ రెడ్డి తెలిపారు.సీఎం రేవంత్ రెడ్డి అమలు చేస్తున్న ఆరు గ్యారంటీల అమలతో అన్ని పార్టీల దృష్టి కాంగ్రెస్ వైపు మళ్లిందన్నారు. కాంగ్రెస్ పార్టీలో చేరిన వారిలో బల్లెం గౌతమ్ కిరణ్ సాయి గైక్వాడ్, కిషోర్ విజయ్ శరత్ అశ్విన్,ప్రవీణ్ రూపేష్ రోహిత్ సాద్విక్,వినయ్ బన్నీ చింటూ మహి పవన్ కుమార్ బాబులు మహేందర్ శివమణి హరీష్ రవి షబానా,స్వాతి మహేశ్వరి అంజుం మెహబూబా శంకరమ్మ తదితరులు ఉన్నారు.ఈ కార్యక్రమంలో మేడ్చల్ జిల్లా అధ్యక్షులు హరివర్ధన్ రెడ్డి,పరిశీలకులు పారిజాత కార్పొరేటర్లు డివిజన్ అధ్యక్షులు పాల్గొన్నారు.

# డిటిఎఫ్ కామారెడ్డి జిల్లా కమిటీ ఏకగ్రీవం



**కామారెడ్డి,ఏప్రిల్ 30 (సూర్యరేఖ)** జిల్లా కేంద్రం లోని కర్షక్ బిఈడి కాలేజీలో నిర్వహించిన 4వ జిల్లా వార్షిక కౌన్సిల్ లో ఎన్నికల అధికారిగా రాష్ట్ర ఉపాధ్యక్షులు పి.శంతన్ పరిశీలకులుగా రాష్ట్ర కార్యదర్శి బి.శ్యామ్,ల ఆధ్వర్యంలో జిల్లా కమిటీకి ఎన్నికలు నిర్వహించారు. జిల్లా కమిటీ ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.ఎన్నికైన నూతన కమిటీచే ఎన్నికల అధికారి పి.శంతన్ ప్రమాణ స్వీకారం చేయించారు.అధ్యక్షులు బి. దేవుల,ఉపాధ్యక్షులు పి.శ్యాం కుమార్,కె.శ్రీవాణి, సిహెచ్ రాజేందర్ ప్రధానకార్యదర్శి ఎ.సీ.ప్రభాకర్ కార్యదర్శులు చిన్న స్వామి,బి.సరోజిని,వంశీధర్ టి.గంగారం రాష్ట్ర కౌన్సిలర్లు విజయరామరాజు శ్రీమతి జి.సునంద,ఆడిట్ కమిటీ కన్వీనర్ బి.బాబురావు సభ్యులు చిన్న రాజయ్య,రాములు,అకాడమిక్ సెల్ కన్వీనర్ బి.దిలీప్,సభ్యులు వినోద్ అరవింద్,ఈ క్రింది తీర్మానాలను కౌన్సిల్ ఏకగ్రీవంగా ఆమోదించింది. విద్యారంగం కామన్ స్కూల్ విద్యా విధానాన్ని అమలు చేస్తూ అన్ని ప్రభుత్వ పాఠశాలలో పూర్వ ప్రాథమిక విద్యను అమలు చేయాలి,తరగతికి ఒక గది ఒక ఉపాధ్యాయుడు ఉండాలి,మౌలిక వసతులు కల్పించాలి,ప్రాథమిక స్థాయి నుండి యూనివర్సిటీ స్థాయి వరకు బోధన సిబ్బందిని పూర్తిస్థాయిలో నియమించాలి,నూతన జాతీయ విద్యా విధానంలో ఉన్న లోపాలను సవరించి అమలు చేయాలి ప్రైవేటు కార్పొరేట్ విద్యా సంస్థల అనుమతులను నిలిపివేసి దశల వారీగా ప్రభుత్వం స్వాధీనం చేసుకోవాలి,ఖాళీగా ఉన్న ఎంఈఓ,డిప్యూటీ ఈవో డీఈఓ పోస్టులను రెగ్యులర్ ప్రాతిపదికన భర్తీ చేసి పర్యవేక్షణ వ్యవస్థను పునరుద్ధరించాలి, యూనివర్సిటీల భూములను కార్పొరేటు సంస్థలకు కేటాయింపు ఆలోచనలు విరమించుకోవాలి, ఉపాధ్యాయుల బదిలీలు పదోన్నతులకు ఒక కోడును రూపొందించి ప్రతి సంవత్సరం వేసవిలో బదిలీలు,పదోన్నతులు నిర్వహించాలి విద్యా రంగానికి కాంగ్రెస్ మేనిఫెస్టోలో పేర్కొన్న 15 శాతం నిధులు బడ్జెట్లో కేటాయించాలి ఉపాధ్యాయ ఉద్యోగ పెన్షనర్లకు పరిమితి లేని నగదురైత వైద్యం కొరకు చర్యలు చేపట్టాలి పేరివిజన్ కమిషన్ నుండి రిపోర్టు తెప్పించుకొని జూలై 2023 నుండి 40 శాతం ఫిట్మెంట్తో రెండవ పిఆర్సి ఉద్యోగులకు అమలు చేయాలి విద్యార్థులకు ఉచిత పాఠ్య పుస్తకాలు,నోట్ బుక్స్ ఏకరూప దుస్తులు,పాఠశాలల పున ప్రారంభం నాటికి అందించాలి,ఉదయం అల్పాహారం, సాయంత్రం స్నాక్స్ అందించాలి,ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులకు విద్యా సంవత్సరంలో రెండుసార్లు అవసరమైన అన్ని రకాల వైద్య పరీక్షలు నిర్వహించి మందులను ఉచితంగా పంపిణీ చేయాలి దీర్ఘకాలంగా పెండింగ్లో ఉన్న ఉద్యోగుల బిల్లులన్నింటిని ప్రభుత్వం హామీ పడిన గడువు దాటిపోయినందున వెంటనే చెల్లింపులు జరపాలి స్థానికత ఆధారంగా మిగిలిపోయిన 317 జీవో బాధితులకు న్యాయం చేయాలి,వ్యాయామ విద్యను ఒక పాఠ్యాంశంగా పరిగణించి అన్ని ఉచ్ఛతర, ఉన్నత పాఠశాలలకు వ్యాయామ ఉపాధ్యాయులను నియమించి క్రీడలకు అవసరమైనన్ని స్పోర్ట్స్ మెటీరియల్,స్పోర్ట్స్ దుస్తులను అందించాలి

**- సామాజికరంగం..**

రైతులు పండించే అన్ని పంటలకు మద్దతు ధర ప్రకటించి అమలు చేయాలి,ఫర్టిలైజర్ క్రిమిసంహారిక మందులు,వ్యవసాయ పనిముట్లపై 100 శాతం సబ్సిడీ ఇవ్వాలి,మహిళలు ఆదివాసీలపై, జరుగుతున్న అన్ని రకాల దాడులను అరికట్టాలి కశ్మీర్ లోని పహాల్గంలో జరిగిన నరమేధానికి పాల్పడ్డ ఉగ్రవాదులను అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలి, మరణించిన ఒక్కొక్కరికి కోటి రూపాయల పరిహారం చెల్లించాలి,కులాలు మతాలు ప్రాంతాల మధ్య విద్వేషాలు రెచ్చగొట్టే అరాచక శక్తులపై కఠిన చర్యలు తీసుకోవాలి,కారుణ్య నియామకాలలో జాప్యాన్ని నివారించి కుటుంబంలో ఒక్కరికి ఉద్యోగం కల్పించి ఆర్థిక భద్రత కల్పించాలి కాలుష్యాన్ని వెదజల్లే పరిశ్రమలకు బదులు కాలుష్యరహిత పరిశ్రమల స్థాపనకు ప్రాధాన్యం ఇవ్వాలి,వేసవిలో త్రాగునీటి సమస్య లేకుండా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో దేవుల జిల్లా అధ్యక్షులు యన్ సి.ప్రభాకర్ జిల్లా ప్రధాన కార్యదర్శి,కామారెడ్డి జిల్లా శాఖ డెమొక్రటిక్ టీచర్స్ ఫెడరేషన్ ప్రతినిధులు పాల్గొన్నారు.

# గొర్రె కాపరులకు గన్ లైసెన్స్ ఇవ్వాలి రాష్ట్ర కురుమ సంఘం డిమాండ్






**హైదరాబాద్,ఏప్రిల్ 30(సూర్యరేఖ)** హయత్ నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో కోహెడ గ్రామంలో రాచూరు శ్రీశైలం కురుమ గొర్రెల మందపై సుమారు పదిమంది దొంగలు రాచూరి నవీన్ కురుమ (పోలీస్ కానిస్టేబుల్ )పై కత్తులతో దాడి చేసి 38 గొర్రెలను దొంగిలించారు.హయత్ నగర్ పోలీస్ స్టేషన్,అబ్దుల్లాపూర్ మెట్టు పోలీస్ స్టేషన్ పరిధిలో దొంగలు 12సార్లు గొర్రెలను దొంగలించారు.ఇదే విషయమై రాష్ట్ర కురుమ సంఘం నాయకులు డిసిపి,ఏసిపిలను ఫిర్యాదు చేశారు.సీసీ పుటేజీ చూపించడం జరిగినది. దొంగలను పట్టుకోవడానికి 10 టీములు పనిచేస్తున్నాయని రెండు రోజులలో దొంగలను పట్టుకుంటామని తెలిపారు.ఇటీవల గొర్రెల కాపర్లపై పలు మార్లు దాడులు చేసి గొర్రెలను దొంగతనం చేస్తున్నారు.గొర్రె కాపరులను కాపాడడానికి స్థానికంగా గొర్రెల మందలు ఉన్న ఏరియాలో పోలీస్ పెట్రోలింగ్ పెంచి గొర్రెలకు గొర్రెల కాపరులకు రక్షణ రక్షించాలి. గొర్రెల కాపరిపై హత్యాయత్నం చేసి కత్తులతో పొడిచి 38 గొర్రెలు దొంగలించిన దొంగలను వెంటనే అరెస్టు చేయాలని కోరారు.రాచూరి నవీన్ ( పిసి.కుషాయిగూడ పిఎస్ ) ప్రస్తుతం కామినేని ఆసుపత్రి ఎల్బీనగర్ నందు ఐసి యులో చికిత్స పొందుతున్నారని తెలిపారు.గొర్రెల కాపరులకు రక్షణ కల్పించి మా ప్రాణాలను,గొర్రెలను కాపాడలని పోలీసు అధికారులను కోరారు.గొర్రె కాపరులకు కర్ణాటక మాదిరిగా గన్ లైసెన్స్ ఇప్పించాలని రాష్ట్ర కురుమ సంఘం కార్యదర్శి గొరిగే మల్లేష్ కురుమ,రేవు కృష్ణయ్య కురుమ ఉప్పల్ జోన్ అధ్యక్షులు,చౌదర్పల్లి పర్వతాలు ఉప్పల్ జోన్ ప్రధాన కార్యదర్శి,చిందం వెంకటేష్ కురుమ,ఉప్పల్ కురుమ,తదితరులు రాచకొండ పోలీస్ కమిషనర్ సుధీర్ బాబుని కలిసి వినతి పత్రం అందజేశారు.

## బెల్లంపల్లిలో ఆటో రథయాత్రకు ఘన స్వాగతం..

**బెల్లంపల్లి,ఏప్రిల్ 30 (సూర్యరేఖ)** రాష్ట్రవ్యాప్తంగా జరుగుతున్న ఆటో రథయాత్ర ఆరో రోజుకు చేరింది. 760 కిలోమీటర్లు తిరిగి బెల్లంపల్లి మార్కెట్ ఏరియాలో ఆటోలతో కిక్కిరిసిపోయాయి. ఈ సందర్భంగా ఆటో జేఏసీ రాష్ట్ర అధ్యక్షులు మందా రవికుమార్ మాట్లాడుతూ...కాంగ్రెస్ పార్టీ 2023 ఎన్నికల మేనిఫెస్టోలో ఆటో డ్రైవర్ కి ఇచ్చిన హామీల మేరకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వెంటనే స్పందించి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. అనంతరం భారీ ఆటో ర్యాలీ తీశారు.ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు కట్ట రామ్ కుమార్, అధిక సంఖ్యలో నాయకులు,డ్రైవర్లు పాల్గొన్నారు




## మే 2న కాంగ్రెస్ కార్యకర్తల సమావేశం.

కైలాస్ శ్రీనివాసరావు



**కామారెడ్డి,ఏప్రిల్ 30(సూర్యరేఖ)** మే 2వ తేదీ శుక్రవారం మధ్యాహ్నం మూడు గంటలకు శుభం ఫంక్షన్ హాల్ లో కామారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల విస్తృత సమావేశం జరుగుతుందని కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు కైలా శ్రీనివాసరావు తెలిపారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు మాజీమంత్రి షబ్బీర్ అలీ, జహీరాబాద్ పార్లమెంట్ సభ్యులు సురేష్ కుమార్, తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ సలహాదారులు పోచారం శ్రీనివాస్ రెడ్డి,ఎల్లారెడ్డి శాసనసభ్యులు మదన్మోహన్రావు,జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మి కాంతారావు,తెలంగాణ రాష్ట్ర ఆగ్రో చైర్మన్ కాసుల బాలరాజు,ఎల్లారెడ్డి మాజీ శాసనసభ్యులు ఏనుగు రవీందర్ రెడ్డి,కామారెడ్డి మాజీ శాసనసభ్యులు సయ్యద్ యూసుఫ్ అలీ,లు హాజరవుతున్నట్లు జిల్లా అధ్యక్షులు కైలా శ్రీనివాసరావు తెలిపారు. కావున కాంగ్రెస్ పార్టీ అనుబంధ సంస్థలు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మాజీ మున్సిపల్ చైర్మన్లు,మాజీ జడ్పిటిసిలు,మాజీ ఎంపీపీలు,మాజీ మున్సిపల్ కౌన్సిలర్లు మాజీ ఎంపీటీసీలు,మాజీ సర్పంచులు,పార్టీ సీనియర్ కార్యకర్తలు,కాంగ్రెస్ పార్టీ అభిమానులు,అధిక సంఖ్యలో పాల్గొని సమావేశాన్ని విజయవంతం చేయాలని కైలా శ్రీనివాసరావు ఒక ప్రకటనలు తెలిపారు.

## మల్కాజ్గిరి ఏసీపీ,ఉప్పల్ సిఐ,లను మర్యాదపూర్వకంగా కలిసిన సత్యానగర్ కాలనీ అసోసియేషన్ ప్రతినిధులు




**ఉప్పల్,ఏప్రిల్ 30 (సూర్యరేఖ)** నూతనంగా ఎన్నికైన సత్యానగర్ కాలనీ కమిటీ ఎన్నికైనా సందర్భంగా కాలనీ అధ్యక్షులు ప్రతినిధులు మల్కాజ్గిరి ఏసీపీ చక్రపాణి,ఉప్పల్ సీఐ ఎలక్షన్ రెడ్డి, లను మర్యాదపూర్వకంగా కలిసి వారిని ఘనంగా సత్కరించారు.ఈ కార్యక్రమంలో సత్యానగర్ కాలనీ కమిటీ అధ్యక్షులు విజయకుమార్,కుశంగల సతీష్, తిక్క ప్రకాష్,ఉప్పల్ నియోజకవర్గం ఎస్సి సెల్ అధ్యక్షులు లింగంపల్లి రామకృష్ణ,డివిజన్ ఉపాధ్యక్షులు అలుగుల అనీల్ కుమార్,రామోజీ సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## ప్రమాదకరంగా ఫ్లెక్సీలు,హోర్డింగ్ లు..





**శివంపేట,ఏప్రిల్ 30 (సూర్యరేఖ)** శివంపేట మండల కేంద్రంలోని రహదారికి మధ్యలో ఉన్న డివైడర్ పై ఉన్న పుట్టినరోజు,మీటింగ్ లకు సంబంధించిన ఫ్లెక్సీలు గాలి దుమానాలకు రోడ్లపై పడి వాహనదారులకు చాలా ప్రమాదకరంగా ఉన్నాయి.వీటిని వాటి కాలపరిమితి అయిపోయిన తర్వాత వెంటనే తీసివేస్తే ప్రయాణికులకు ఎటువంటి ఆటకం ఉండదని ప్రజలు వ్యక్తం చేస్తున్నారు. సంబంధిత అధికారులు వీటిని వెంటనే తొలగించాలని ప్రజలు కోరుతున్నారు.

# పదవీ విరమణ పొందిన పోలీసు అధికారులను ఘనంగా సత్కరించిన రాచకొండ కమిషనర్



**ఉప్పల్,ఏప్రిల్ 30 (సూర్యరేఖ)** రాచకొండ పోలీస్ కమిషనరేట్ లో పనిచేస్తూ బుధవారం పదవీ విరమణ పొందిన సిఏఆర్ అంబర్ పేట రిజర్వ్ ఇన్స్పెక్టర్ యండి.గౌస్ స్పెషల్ బ్రాంచ్ ఎస్సై సాదిక్ అలీ వాలంటరీ పదవి విరమణ పొందుతున్న ఉప్పల్ ట్రాఫిక్ ఎస్ఐ మనోహర్ రావుఎల్ బినగర్ ఎస్సై జంగయ్య,కుషాయిగూడ అసిస్టెంట్ సబ్ ఇన్స్పెక్టర్ ఖాజా జహీర్ఉద్దీన్,లకు సీపీ సుధీర్ బాబు రాచకొండ కార్యాలయంలో సన్మానం చేశారు.ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ. పోలీసు ఉద్యోగం ఎన్నో సవాళ్లతో కూడుకున్నదని,విధి నిర్వహణలో ఎన్నో ఒడిదుడుకులను ఎదుర్కొంటూ ఎంతో కాలం పాటు పోలీసుశాఖలో సమర్ధవంతంగా క్రమశిక్షణతో పనిచేసి తమ సేవలు అందించినందుకు అభినందించారు.పదవీ విరమణ అనంతరం విశ్రాంత జీవితాన్ని ప్రశాంతంగా గడపాలని,ఆరోగ్యం పట్ల అధిక శ్రద్ధ చూపాలని,పెన్షన్ ఇతర ఆర్థిక అంశాల పట్ల క్రమశిక్షణ పాటించాలని సూచించారు.వారికి రావాల్సిన అన్ని రకాల ప్రయోజనాలు త్వరగా వచ్చే విధంగా తగిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.పదవీ విరమణ పొందే అధికారులు, సిబ్బంది సంక్షేమం కోసం తాను ఏర్పాటు చేసిన పెన్షన్ డెస్క్ ద్వారా త్వరగా పెన్షన్ మంజూరు చేయాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో డిసిపి అడ్మిన్ ఇందిర,అడిషనల్ డీసీపీ అడ్మిన్ శివకుమార్, ఏసీపీ స్పెషల్ బ్రాంచ్ రవీందర్ రెడ్డి సీఈఓఅకౌంట్స్ సుగుణ,సీఏఓ అడ్మిన్ పుష్పరాజ్ పోలీస్ అధికారుల సంఘం అధ్యక్షులు సిహెచ్. భద్రారెడ్డి,కృష్ణారెడ్డి,తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా బసవేశ్వర జయంతి ఉత్సవాలు





## మహమ్మద్ అలీ షబ్బీర్ ఆలీ.

**కామారెడ్డి ఏప్రిల్ 30 (సూర్య రేఖ)** మహాత్మా బసవేశ్వర 892వ జయంతి వేడుకలు కామారెడ్డి లో బుధవారం ఘనంగా నిర్వహించారు.శ్రీ బసవేశ్వర చిత్రపటానికి మహమ్మద్ అలీ షబ్బీర్ ఆలీ పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా షబ్బీర్ అలీ మాట్లాడుతూ. మూఢనమ్మకాలు బలంగా ఉన్న పూర్వపు రోజుల్లో తన బోధనల ద్వారా ప్రజలను మూఢాచారాల నుండి కాపాడారని అన్నారు. సమాజంలో కుల,వర్ణ లింగ వివక్షతకు వ్యతిరేకంగా పోరాడారని గుర్తు చేశారు. సమానత్వాన్ని బోధించిన అభ్యుదయవాది మహాత్మ శ్రీ బసవేశ్వర జయంతిని ప్రభుత్వం ఆధ్వర్యంలో నిర్వహించడం హర్షనీయమని అన్నారు. తెలంగాణ ప్రభుత్వం వచ్చిన తర్వాత విద్యాశాఖ పై ప్రత్యేక దృష్టి సారించామన్నారు. జిల్లాకు ఒకటి ఇంటగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూలు మొదలు పెట్టమన్నారు. ప్రభుత్వ ఉపాధ్యాయులు విద్యార్థుల సంఖ్య పెంచే కార్యక్రమం చేపట్టాలని,గ్రామ గ్రామాన తిరిగి విద్యార్థుల తల్లిదండ్రులను కలిసి వారి పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించేలా కౌన్సిలింగ్ చేయాలన్నారు.అలాగే ప్రభుత్వ ఉద్యోగులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లోనే చేర్పించాలన్నారు.ఇంత వరకు పదో తరగతిలో సబ్జెక్టుల వారీగా గ్రేడ్లతో పాటు సీజీపీఏ ఇచ్చేవారు.కానీ..ఇకపై సబ్జెక్టుల వారీగా మార్కులు,గ్రేడ్‌లు ఇవ్వనున్నారని వెల్లడించారు. అలాగే కుల వ్యవస్థను వ్యతిరేకించి సమానత్వాన్ని ప్రబోధించిన అభ్యుదయవాది శ్రీ బసవేశ్వర 892వ జయంతి సందర్భంగా ఆ మహనీయుడికి నివాళులర్పించామన్నారు.

# విధుల్లో చురుగ్గా... సామాజిక కార్యక్రమాల్లో భేషుగ్గా

**తహసిల్దార్ కార్యాలయంలో అంబలి పంపిణీ చేసిన తహసిల్దార్ సతీష్**

**మందమర్రి,ఏప్రిల్ 30(సూర్యరేఖ)** వేసవి తీవ్రతను దృష్టిలో పెట్టుకొని ప్రజల దాహార్తిని తీర్చేందుకు మందమర్రి మండల తహసిల్దార్ కార్యాలయంలో తహసిల్దార్ సతీష్ కుమార్ అంబలి త్రాగునీరును స్వయంగా పంపిణీ చేశారు. విధుల్లో చురుగ్గా పాల్గొంటునే తన బాధ్యతలను నిర్విరామంగా నిర్వహిస్తూనే మరోవైపు సామాజిక కార్యక్రమాల్లో భేషుగ్గా పాల్గొంటూ అందరి మన్ననలు పొందుతున్నారు. సేవాతత్పరులు తహసిల్దార్ పనకంటి సతీష్ కుమార్ బుధవారం తహసిల్దార్ కార్యాలయంకు సుదూర గ్రామాల నుండి పనుల నిమిత్తం వచ్చే వారికి తహశీల్దార్ తన సొంత ఖర్చులతో నాణ్యతో కూడిన ద్రవ రూపమైన ఆహారం అంబలి పంపిణీ చేసి ప్రజలకు ఉపశమనం కలిగిస్తున్నారు.ఒక వైపు తన విధులతో మండల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తూ సామాజిక సేవా కార్యక్రమాలు చేపట్టడం గొప్ప విషయం అని, మండల కార్యాలయానికి వచ్చే వారికి ప్రస్తుత వేసవిలో అంబలి ఎంతో ఉపశమనాన్ని అందిస్తుందని అన్నారు.మండువేసవిలో కాలే కడుపునకు కాసింత అంబలి తాగితే దాహంతో పాటు ఆకలి తీరుతుందనీ,ఉచితంగా అంబలి పంపిణీకి చొరవ చూపడం పట్ల కార్యాలయానికి వచ్చే ప్రజలు తహసిల్దార్ కు కృతజ్ఞతలు తెలిపారు.

**-దళారులను ఆశ్రయించి మోసపోవద్దు..**
**తహసిల్దార్ సతీష్ కుమార్**


ప్రభుత్వ పథకాల కోసం,ఉన్నత చదువుల నిమిత్తం అవసరమైన కులం,నివాసం,ఆదాయం వంటి ధ్రువపత్రాల కోసం దళారులను ఆశ్రయించి మోసపోవద్దని మందమర్రి మండల తహసిల్దార్ సతీష్ కుమార్ మండలంలోని ప్రజలకు సూచించారు. ధ్రువపత్రాల కోసం అవసరమైనవి పత్రాలను జతపరచి మీసేవ ద్వారా దరఖాస్తు చేసుకోవాలని జతపరచినవి సరైనవి ఐతే ప్రభుత్వ నిర్దేశించిన మార్గదర్శకాల ప్రకారం నిర్ణీత గడువులోపు అర్హులైన దరఖాస్తుదారులు ధ్రువపత్రాలను మీ సేవలో పొందుతారని తెలిపారు. ఎవరికైనా ధ్రువపత్రాలు అత్యవసరం ఐతే గనక వారు నేరుగా తహశీల్దార్ కార్యాలయంలో సంప్రదిస్తే దరఖాస్తును పరిశీలించి,అట్టి అవసరాన్ని విచారించి వెంటనే ధ్రువపత్రాలు జారీ చేస్తామని



తెలిపారు. మండల ప్రజలు దళారులను నమ్మి విలువైన సమయాన్ని ఆర్థికంగా నష్ట పోవద్దని ఆయన కోరారు.పేదల అవసరాలను అవకాశంగా మలుచుకొని దళారులు ధ్రువపత్రాలు ఇప్పిస్తామని మాయమాటలు చెప్పి డబ్బులు వసూలు చేసే వారి వివరాలు అందిస్తే దళారుల ఆగడాలు అరికడతామని,వారి వివరాలను అందించిన వారి వివరాలను గోప్యంగా ఉంచుతామని తహసిల్దార్ హామీ ఇచ్చారు.పరిపాటిగా మారిన దళారులను అరికట్టాలంటే ప్రజల సహకారం ముఖ్యమని తహసిల్దార్ స్పష్టం చేశారు.

## 10వ తరగతి ఫలితాలలో నారాయణమ్మ ఉన్నత పాఠశాల విద్యార్థి మాడిశెట్టి సంపత్ కుమార్

విజయ కేతనం..



**మెహిదీపట్నం,ఏప్రిల్ 30 (సూర్యరేఖ)** మేహిదీపట్నం ప్రాంతంలోని నారాయణమ్మ ఉన్నత పాఠశాలలో 10వ తరగతి పరీక్షల్లో 38 మంది విద్యార్థులు పరీక్షలు రాయగా,పలితాలలో 98 శాతం మంది విద్యార్థిని విద్యార్థులు ఉత్తీర్ణత సాదించి తమ సత్తా చాటారు.అత్యదిక మార్కులతో మాడిశెట్టి సంపత్ కుమార్ విజయకేతనం ఎగుర వేసారని నారాయణమ్మ ఉన్నత పాఠశాల కరస్పాండేంట్ సుబ్బారెడ్డి,ప్రిన్సిపల్ శ్యామలాదేవి,స్కూల్ ఇన్చార్జ్ సంజీవరావు,లు పేర్కోన్నారు.ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ తమ ఉన్నత పాఠశాలలో 2024-25 సం.నకు గాను 10వ తరగతి పరీక్ష పలితాలలో 98 శాతం ఉత్తీర్ణత సాదించగా మరో విద్యార్థి మాడిశెట్టి సంపత్ కుమార్ విజయకేతనం ఎగుర వేసిచాటారన్నారు.తమ పాఠశాల నుండి విద్యార్థిని.విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాదించినందుకు తమకేంతో గర్వంగా,ఆనందంగా ఉందన్నారు.

## ఏరియాలో ఏప్రిల్ మాసంలో 70 శాతం బొగ్గు ఉత్పత్తి

ఏరియా జిఎం జి.దేవేందర్




**మందమర్రి,ఏప్రిల్ 30(సూర్యరేఖ)** మందమర్రి ఏరియాలో ఏప్రిల్ మాసంలో నిర్దేశించిన లక్ష్యాలలో 70శాతం బొగ్గు ఉత్పత్తి సాధ్యమైందని ఏరియా సింగరేణి జనరల్ మేనేజర్ జి.దేవేందర్ తెలిపారు.జీఎం కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్లో బుధవారం నిర్వహించిన ఉత్పత్తి ఉత్పదకపై నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ. ఏరియాలో ఏప్రిల్ మాసానికి 2.22 లక్షల టన్నులకు గాను 1.55 లక్షల టన్నులు బొగ్గు ఉత్పత్తి సాధించడం జరిగిందన్నారు.కేకే 5 గనిలో 16000 వేల టన్నులకు గాను 16765 టన్నులు, కాసిపేట గనిలో 19000 టన్నులకు గాను 12248 టన్నులు,కాసిపేట2 గనిలో 16500 టన్నులకు గాను 12442 టన్నులు,శాంతిఖనిలో 10 వేల టన్నులకు గాను 1403 టన్నులు,కేకే ఓసిపి లో 1 లక్ష 60 వేల టన్నులకు గాను 112418 టన్నులు సాధించడం జరిగిందన్నారు.ఏరియా లోని కేకే 5 గనిలో 100 శాతం బొగ్గు ఉత్పత్తి సాధ్యమైందని,మిగతా గనుల్లో బొగ్గు ఉత్పత్తి లక్ష్యాలను అధిగమించేందుకు తగిన ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామని అన్నారు.కార్మికులు, సూపర్వైజర్లు అధికారుల సమిష్టి కృషితో బొగ్గు ఉత్పత్తి పెంచేందుకు కృషి చేస్తున్నామన్నారు.ఈ సమావేశంలో ఏరియా ఎస్ఓటు జిఎం.విజయ ప్రసాద్,పర్సనల్ మేనేజర్ ఎస్.శ్యాం సుందర్ ఏరియా ఇంజనీర్ ఈఅండ్ ఎం.వెంకటరమణ, డీజీఎం ఐఈడి రాజన్న, డీజీఎం ఎఫ్ ఎ. ఆర్విఎస్ఆర్కే ప్రసాద్, డివైపిఎం మైత్రేయ బందు తదితరులు పాల్గొన్నారు.

## తిప్పనగుల్లలో పౌరహక్కుల దినోత్సవం..



**నిజాంపేట,ఏప్రిల్ 30(సూర్యరేఖ)** మండల పరిధిలోని తిప్పనగుల్ల గ్రామంలో బుధవారం పౌర హక్కుల దినోత్సవాన్ని ఇన్చార్జ్ తాహసిల్దార్ సీనియర్ అసిస్టెంట్ రమేష్,ఏఎస్ఐ జైపాల్ రెడ్డి,ల ఆధ్వర్యంలో నిర్వహించారు. గ్రామంలో అంటరానితనం,జోగిని వ్యవస్థ,రెండు గ్లాసుల పద్ధతి బాణామతి,మూఢనమ్మకాలు,సైబర్ నేరాలపై గ్రామస్తులకు అవగాహన కల్పించారు.కుల వివక్ష చూపినట్లయితే అధికారుల దృష్టికి తీసుకురావాలని,అట్టి వారిపై చర్యలు తీసుకుంటామని తెలిపారు.రోడ్డుపై వరి ధాన్యం పోసిన రైతులకు కౌన్సిలింగ్ నిర్వహించారు.ఈ కార్యక్రమం లో రెవెన్యూ ఇన్స్పెక్టర్ ఇమాద్,గ్రామ కార్యదర్శిశ్యామల,ఫీల్డ్ అసిస్టెంట్ నర్సింలు కానిస్టేబుల్ సాయిబాబా,సోహెల్,డిబిఎఫ్ జిల్లా నాయకులు సంజీవ్, ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు గరుగుల శ్రీనివాస్ యాదగిరి గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# పురోహిత వర్గానికి వ్యతిరేకించి లింగాయత్ సమాజాన్ని నిర్మించిన బసవేశ్వరుడు ఆదర్శం

**సాహసం రాష్ట్ర అధ్యక్షులు డా.ముప్పారం ప్రకాశం**

**అందోల్,ఏప్రిల్ 30(సూర్యారేఖ)** భారత సమాజాన్ని మతం,ఆచార వ్యవహారాలు,ధర్మం పేరుతో అగాధంలోనికి నెట్టేసె ప్రయత్నం చేస్తుంటే బ్రాహ్మణ కులంలో పుట్టి సమ సమాజ మార్పు కోసం కర్ణాటక కేంద్రంగా పురోహిత వర్గాన్ని వ్యతిరేకించి మనుధర్మానికి ధీటుగా లింగాయత్ ధర్మాన్ని ఏర్పాటుచేసిన బసవేశ్వరుడు మాకు ఆదర్శమూర్తి అని సాహసం రాష్ట్ర అధ్యక్షులు డా ముప్పారం ప్రకాశం అన్నారు. మహాత్మా బసవేశ్వర 892వ జయంతి ఉత్సవాల్లో భాగంగా బుధవారం సంగారెడ్డి జిల్లా కలెక్టరేట్ గ్రీవెన్స్ సెల్ నందు జరిగిన ఉత్సవ సభలో పాల్గొని ప్రసంగించారు.ఈ సందర్భంగా ప్రకాశం మాట్లాడుతూ...సనాతన ధర్మం మనుధర్మం పేరుతో భారత దేశ ప్రజల మధ్యల మూఢనమ్మకాలు ఆచార పద్ధతుల పేరుతో మనుధర్మాన్ని అడ్డం పెట్టుకొని భారత సమాజాన్ని పురోహిత వర్గం దోచుకుంటుంటే, బిచ్చలదేవుడి సంస్థానంలో మంత్రిగా ఉన్న బసవేశ్వరుడు మనిషిని మనిషి దోచుకునే సమాజాన్ని సమూలంగా మార్చి ఈ దేశ ప్రజల




భవిష్యత్తు కోసం కూడు గుడ్డ నీడ విద్య వైద్యం అనే లక్ష్యాలతో ఈ దేశంలో భక్తి ఉద్యమానికి నాంది పలికిన మహనీయుడు బసవేశ్వరుడని కొనియాడాడు.పాలకులు మహనీయుల జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహిస్తే సరిపోదని,వారి ఆశయాలను ఆచరణలో పెట్టిన రోజే మహనీయులకు నిజమైన నివాళులని,ఆ మహనీయుల వారసులుగా ప్రజలు వారి ఆశయ సాధన కోసం సైనికులుగా పోరాటం చేయాలని భక్తులుగా మిగిలిపోకూడదని ప్రకాశం పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో పరిశ్రమల శాఖ చైర్మన్ నిర్మల జయప్రకాశ్ రెడ్డి,జిల్లా అధికారులు జగదీష్ లింగాయత్ సంఘ నాయకులు,బహుజన సంఘాల నాయకులు పల్పనూరి శేఖర్,పోలీస్ రామచంద్రయ్య,రమేష్ గౌడ్,కున వేణు తదితరులు పాల్గొన్నారు.

# పది ఫలితాలలో మెరిసిన ప్రభుత్వ పాఠశాల విద్యార్థినిలు

**నిజాంపేట,ఏప్రిల్30(సూర్యరేఖ)** పదవ తరగతి 10 ఫలితాలలో మండలంలోని కల్వకుంట ప్రభుత్వ పాఠశాల తిప్పనగుల్ల గ్రామానికి చెందిన గౌరీ మానస 560 మార్కులతో మండల్ టాపర్ గా నిలిచింది.సెకండ్ టాపర్ నిజాంపేట ప్రభుత్వ పాఠశాల జడ్చెరువు తండా గ్రామానికి చెందిన మాలోవత్ ఐశ్వర్య,559 మార్కులు సాధించినట్లు మండల విద్యాధికారి సాంగాని యాదగిరి తెలిపారు.మండలంలోని ప్రభుత్వ పాఠశాలలకు సంబంధించి 10 పరీక్షలలో ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు 100కు 100% ఉత్తీర్ణత సాధించడం జరిగిందన్నారు.పది ఫలితాల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన ప్రభుత్వ పాఠశాల విద్యార్థినిలు టాపర్ గా నిలవడం సంతోషంగా ఉందని వారిని అభినందించి శుభాకాంక్షలు తెలిపారు.





## రామాయంపేటలో సిఐటియు మహాసభలను జయప్రదం చేయండి..



**రామయంపేట,ఏప్రిల్ 30 (సూర్యరేఖ)** రామాయంపేట మండల కేంద్రంలో సిఐటియు మెదక్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో మే 3,4 తేదీలలో మహాసభలను నిర్వహిస్తున్నట్లు సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షురాలు బాలమణి,జిల్లా ఉపాధ్యక్షుడు మల్లేశం తెలిపారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో వారు మాట్లాడుతూ...కేంద్ర ప్రభుత్వ ప్రజావ్యతిరేక విధానాల ఫలితంగా రోజు రోజుకు నిత్యావసర సరుకుల ధరలు పెరుగుతున్నాయి. పెరిగిన ధరలకు అనుగుణంగా వేతనాలు పెరగడం లేదు.ప్రైవేటీకరణ విధానాల వలన ఉద్యోగ భద్రత ఉండటం లేదు.కార్పోరేట్ల ప్రయోజనాల కోసం అన్ని రంగాల్లోకి ప్రైవేటీకరణ చేపడుతుందని,తద్వారా ఇప్పటికే ఉన్న ఉద్యోగాలు పోతున్నాయని తెలిపారు.కేంద్ర ప్రభుత్వం మత,కుల ఉన్మాదాలను రెచ్చగొడుతూ కార్మిక ఉద్యమాలను,ప్రజా ఉద్యమాలను పక్కదారి పట్టిస్తుందని పేర్కొన్నారు.2016లో జిల్లాల పునర్విభజన అనంతరం మెదక్ కేంద్రంగా నూతన జిల్లా ఏర్పడి ఈ జిల్లాలో వ్యవసాయం తర్వాత బీడి పరిశ్రమ,ఇతర పరిశ్రమల్లో అసంఘటిత రంగాలలో ప్రధాన ఉపాధి వనరుగా ఉంది.జిల్లాలో సుమారు 20 వేల మంది బీడి పరిశ్రమల్లో కార్మికులు ఉపాధి పొందుతున్నారని తెలిపారు.అసంఘటిత రంగంలోని భవన నిర్మాణ,హమాలీ,ఆటో,కార్లు, జీపులు,లారీ,డిసిఎం డ్రైవర్స్ సుమారు రూ.70 వేల మంది ఉపాధి పొందుతున్నారు.రాష్ట్ర ప్రభుత్వ శాఖల్లో కాంట్రాక్టు ఔట్సోర్సింగ్,గౌరవ వేతనం,పార్ట్ టైం,ఫిక్స్డ్ వేతనం,పేరుతో మరో 5 వేల మంద ఉపాధి పొందుతున్నారని పేర్కొన్నారు.కేంద్ర ప్రభుత్వ ప్రజావ్యతిరేక విధానాల ఫలితంగా రోజు రోజుకు నిత్యావసర సరుకుల ధరలు పెరుగుతున్నాయి.పెరిగిన ధరలకు అనుగుణంగా వేతనాలు పెరగడం లేదు.ప్రైవేటీకరణ విధానాల వలన ఉద్యోగ భద్రత ఉండటం లేదని తెలిపారు.కేంద్ర ప్రభుత్వం మత,కుల ఉన్మాదాలను రెచ్చగొడుతూ కార్మిక ఉద్యమాలను,ప్రజా ఉద్యమాలను పక్కదారి పట్టిస్తుంది.2016లో జిల్లాల పునర్విభజన అనంతరం మెదక్ కేంద్రంగా నూతన జిల్లా ఏర్పడింది.ఈ జిల్లాలో వ్యవసాయం తర్వాత బీడి పరిశ్రమ,ఇతర పరిశ్రమల్లో అసంఘటిత రంగాలలో ప్రధాన ఉపాధి వనరుగా ఉంది.జిల్లాలో సుమారు 20 వేల మంది బీడి పరిశ్రమ,మరో 20 వేల మంది పరిశ్రమల్లో కార్మికులు ఉపాధి పొందుతున్నారని తెలిపారు.జిల్లాలో కార్మికవర్గానికి రక్షణ లేదు.జిఎస్టి,పుర్రెగుర్తు సైజు పెంచడం లాంటి కేంద్ర ప్రభుత్వ కార్మిక వ్యతిరేక విధానాల వల్ల బీడి పరిశ్రమ దెబ్బతిని బీడికార్మికులు ఉపాధి కోల్పోతున్నారు.ప్రైవేట్ పరిశ్రమల్లో ఎప్పుడో విడుదల చేసిన కనీస వేతనాలు జీ.ఓ.లే అమలు కావడం లేదు,షెడ్యూల్డ్ ఎంప్లాయిమెంట్స్ లో కనీస వేతనాల జీఓ.లను రాష్ట్ర ప్రభుత్వం సవరించటం లేదు.కాంట్రాక్టు కార్మికులకు రక్షణ లేకుండా పోయిందని పేర్కొన్నారు.అసంఘటిత రంగంలోని హమాలీ,ట్రాన్స్పోర్ట్ కార్మికులకకు పని భద్రత లేదు.ప్రమాదాలు జరిగితే ఎలాంటి ఇన్సురెన్స్ పథకాలు లేవు.భవన నిర్మాణ కార్మికుల వెల్ఫేర్బోర్డు నిధుల్ని కేంద్ర ప్రభుత్వం పక్కదారి మళ్లిస్తుందన్నారు.స్కీం వర్కర్లకు ఉద్యోగ భద్రత లేదు, పర్మినెంట్ లేదు,నెల నెలా వేతనాలు రావడం లేదని తెలిపారు.పని భారం పెరుగుతుంది,ఎలాంటి రిటైర్మెంట్ బెనిఫిట్స్ లేవు.జిల్లాలో సుమారు రూ.1 లక్షా 30 వేల మంది కార్మికులు ఉండగా అందరికీ ఇ ఎస్ ఐ,పీఫ్ సౌకర్యం లేదు.ఇ ఎస్ ఐ,పీఫ్ ఉన్నవారికి జిల్లాలో ఇఎస్ ఐ హాస్పిటల్ లేదు.పీఫ్ కార్యాలయం లేదు,పీఫ్ కార్యాలయాలకు పటాన్చెరు,సిద్దిపేట్ మరియు ఇఎస్ఐ హాస్పిటల్స్కు హైద్రాబాద్ వెళ్ళాలి.ఈ పరిస్థితుల్లో పై రంగాల కార్మికుల హక్కుల కోసం సీఐటీయూ నిరంతరం పోరాడుతుంది.భవిష్యత్తులో మరిన్ని పోరాటాలు నిర్వహించేందుకు అవసరమైన ప్రణాలిక చర్చించడానికి మే 3వ తేదిన సెమినార్ 4వ తేదిన ప్రారంభ సభ, ప్రదర్శనకు కార్మికులు రామాయంపేటకు పెద్ద ఎత్తున తరలి రావాలని సీఐటీయూ కమిటీ నాయకులు పిలుపునిచ్చారు.

## ఉపాధి హామీ సిబ్బంది పెండింగ్ వేతనాలు చెల్లించాలి...



**నిజాంపేట,ఏప్రిల్30(సూర్యరేఖ)**మండల కేంద్రంలో బుధవారం ఎంపీడీవో కార్యాలయంలో ఉపాధి హామీ పథకంలో పనిచేస్తున్న ఉపాధి హామీ సిబ్బంది వేతనాలు గత మూడు నెలలుగా రావడం లేదని ఎంపీడీవోకు వినతిపత్రం ఇవ్వడం జరిగింది.ఈ సందర్భంగా ఉపాధి హామీ ఏపీఓ శ్రీనివాస్ మాట్లాడుతూ...ఉపాధి హామీ ఉద్యోగుల పెండింగ్ లో ఉన్న వేతనాలు విడుదల చేసి పేస్కేల్ అమలు చేయాలి అని ఎంపీడీఓ రాజి రెడ్డి,కి వినతి పత్రాన్ని అందించారు.గత మూడు నెలలుగా వేతనాలు రాక నానా ఇబ్బందులు పడుతున్నామని,తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం స్పందించి పెండింగ్ వేతనాలతో పాటు పేస్కేల్ ను అమలు చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో ఉపాధి హామీ టిఏలురవితేజ మమత,సిఓ,లు అనిల్, శ్రీధర్, ఫీల్డ్ అసిస్టెంట్ తిరుమల్,తదితరులు పాల్గొన్నారు.

## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ..



**నిజాంపేట,ఏప్రిల్30(సూర్యరేఖ)** మండల పరిధిలోని రాంపూర్ గ్రామానికి చెందిన కేశల్ మహేశ్వరి,కి16,500 కన్న అంజలి, కి రూ.14 వేల సీఎంఆర్ఎఫ్ మంజూరు కావడంతో బుధవారం సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను గ్రామ కాంగ్రెస్ నాయకుల చేతుల మీదుగా బాధిత కుటుంబాలకు అందించారు.సీఎంఆర్ఎఫ్ చెక్కులకు సహకరించిన మెదక్ ఏమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు,మైనంపల్లి హనుమంతరావు,లకు గ్రామస్తుల తరఫున కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలోజెల్లా లక్ష్మణ్ గౌడ్,జెల్ల వెంకట్ గౌడ్,రాములు,అశోక్,శేఖర్, భూచయ్య,స్వామి రాజు,తదితరులు పాల్గొన్నారు.

## వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో కష్టపడ్డ ప్రతి కార్యకర్తకు సముచిత స్థానం..

**అనంతపురం ఐటి విభాగం జిల్లా కార్యదర్శి ఆలూరి నరేష్ స్వామి**




**కళ్యాణదుర్గం,ఏప్రిల్30(సూర్యరేఖ)**కళ్యాణదుర్గం నియోజకవర్గం కుందుర్పి గ్రామానికి చెందిన ఆలూరి నరేష్ స్వామి,వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో ఒక సామాన్య కార్యకర్తగా ఎంతో నిబద్ధతుతో క్రమశిక్షణతో కుందుర్పి మండలంలో పార్టీ బలోపేతం కోసం నిరంతరం శ్రమిస్తూ పార్టీ కోసం పనిచేసిన తీరును గుర్తించి అనంతపురం ఐటి విభాగం జిల్లా కార్యదర్శిగా ఆలూరి నరేష్ స్వామిని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నియమించింది.కష్టపడిన ప్రతి కార్యకర్తకు సముచిత స్థానం కల్పిస్తూ నాపై ఎంతో నమ్మకం ఉంచి నన్ను అనంతపురం ఐటి విభాగం జిల్లా కార్యదర్శిగా నియమించినందుకు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షులు మాజీ ముఖ్యమంత్రివర్యులు జగన్మోహన్ రెడ్డి, కళ్యాణదుర్గం నియోజకవర్గం సమన్వయకర్త డాక్టర్ తలారి రంగయ్య,అనంతపురం జిల్లా పార్టీ అధ్యక్షులు అనంత వెంకట్రాంరెడ్డి,వైస్సార్సీపీ రాష్ట్రా కార్యదర్శి బోయ తిప్పేస్వామి,వైసిపి నేత ఉమామహేశ్వర నాయుడు,కుందుర్పి మండలం వైఎస్ఆర్సిపి ప్రజా ప్రతినిధులకు,సీనియర్ నాయకులకు కార్యకర్తలకు ప్రతేకంగా కృతజ్ఞతలు తెలియజేశారు.

# అభివృద్ధిని చూసి తట్టుకోలేకే బీఆర్?ఎస్? పార్టీ విమర్శలు

రాష్ట్ర అధికార ప్రతినిధి పల్లె రామచంద్రన్ గౌడ్



**రామయంపేట,ఏప్రిల్ 30 (సూర్యరేఖ)** రాష్ట్రంలో బీఆర్?ఎస్? పాలనతో విసిగిపోయి ప్రజలు ఆ పార్టీని ఓడించి,కాంగ్రెస్ పార్టీని గెలిపించాలని టిపిసిసి రాష్ట్ర అధికార ప్రతినిధి పల్లె రామచంద్రంగౌడ్ అన్నారు.రామాయంపేట మండల కేంద్రంలో టిపిసిసి రాష్ట్ర అధికార ప్రతినిధి పల్లె రామచంద్రంగౌడ్ స్వగృహంలో కాంగ్రెస్ నాయకులతో కలిసి బుధవారం మీడియా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ ...అభివృద్ధిని చూసి జీర్ణించుకోలేకనే ప్రతిపక్షాలు విమర్శలు చేస్తున్నాయని తెలిపారు. కొంతమంది బీఆర్ఎస్ పార్టీ నాయకులు ఉన్నవి లేనట్టు,లేనివి ఉన్నట్టు కాంగ్రెస్ పార్టీ నాయకులపై లేనిపోని విమర్శలు చేస్తున్నారని అన్నారు.ప్రజలకు ఉపయోగపడే సూచనలు సలహాలు ఇవ్వాలని,లేనిపోని విమర్శలు చేయడం ఎంతవరకు సమంజసం అన్నారు.ప్రజల అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలో కాంగ్రెస్ ప్రభుత్వం ఎల్లప్పుడు ముందుంటుందని తెలిపారు. అదే బీఆర్ఎస్ ప్రభుత్వం హయంలో అన్ని వ్యవస్థలను వాడుకొని ప్రజల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకొని ధర్నాలు రాస్తారోకోలు చేసిన కాంగ్రెస్ నాయకులపై ఎన్నో కేసులు నమోదు చేసి చాలా ఇబ్బందులకు గురిచేశారని ఆరోపించారు. ఇది ప్రజాస్వామ్య ప్రభుత్వం ఈ ప్రభుత్వంలో ప్రజాస్వామ్య బద్ధంగా న్యాయంగా మీరు ఏం కావాలో ప్రజలకు అది మా ప్రభుత్వం చేస్తుందన్నారు.ప్రజాస్వామ్యానికి విరుద్ధంగా మీరు లేనిపోని విమర్శలు చేస్తే చర్యకు ప్రతి చర్య ఉంటుందని హెచ్చరించారు.రాష్ట్రంలో బీఆర్ఎస్ పార్టీ ఇప్పటికే పూర్తిగా తుడిచిపెట్టుకుపోయిందని అన్నారు.అదే కాకుండా మీ పార్టీ కార్యకర్తలు ఉనికిని చాటుకోవడానికి, పార్టీని నిర్మూలం చేయడానికి నష్టం కలిగించేలాగా లేనిపోని విమర్శలు చేస్తున్నారని అది బీఆర్ఎస్ పార్టీకే నష్టం అన్నారు.అనవసరంగా కాంగ్రెస్ పార్టీ నాయకులపై లేనిపోని ఆరోపణలు చేయడం సభ్యత కాదని అన్నారు.మేము ప్రజాస్వామ్య ప్రభుత్వంలో అన్ని పార్టీలు సమన్వయంతో కూడి పని చేయాలని, మేము ఎల్లపుడు కోరుకుంటామని అన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల సంక్షేమమే ద్యేయంగా పనిచేస్తూ ముందుకు వెళుతుందని వెల్లడించారు.ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు కంభంపాటి విప్లవ్ కుమార్,మామిడి సిద్ధరాములు రవి,తదితరులు పాల్గొన్నారు.

## పది ఫలితాల్లో సత్తా చాటిన అత్తాపూర్ నారాయణ పాఠశాల




**రాజేంద్రనగర్,ఏప్రిల్30(సూర్యరేఖ)** విద్యాశాఖ ప్రకటించిన పదవ తరగతి ఫలితాల్లో అత్తాపూర్ నారాయణ పాఠశాల విద్యార్థులు సత్తాచాటారు.ఏకంగా వందకు వంద శాతం విద్యార్థులు పాసై అత్యధికంగా మార్కులు పొందారు.వీటిలో అత్తాపూర్ నారాయణ పాఠశాల విద్యార్థిని జీ వైష్ణవి అత్యధికంగా 587/600 సాధించి అందరికీ మార్గదర్శకంగా నిలిచింది.అనన్య నరేన్ 581/600,లక్ష్మీ యామినీ 579/600, మనోజ్ఞ577/600,ముఖీమ్ 573/600 లు మొదటి ఐదు స్థానాల్లో నిలిచారు.44 మంది విద్యార్థులకు పైగా 500 కు పైగా మార్కులు సాధించి విజయదుందుభి మ్రోగించారు. 83 మంది విద్యార్థులు పరీక్ష రాయగా,100% ఉత్తీర్ణత సాధించి పాఠశాల సత్తాచాటారు.ఎస్ఆర్ నగర్ జోన్ ఏజీఎం శ్రీనివాసరెడ్డి విద్యార్థులను ప్రశంసిస్తూ,వారిని ఉన్నత శిఖరాలను చేరే విధంగా ప్రోత్సహించారు.ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ మధుమతి,అకాడమిక్ డీన్ తులసి,పదవ తరగతి ఇన్చార్జ్ మల్లికార్జున్ శ్రీదేవి వెంకటలక్ష్మి ,యాకుబున్నేసా గణేష్ వసంతరావు మాజ్,ఫరానాజ్,ఇతర ఉపాధ్యాయులు పాల్గొని విద్యార్థులకు అభినందనలు తెలిపారు.

# పది ఫలితాల్లో మోడల్ పాఠశాల విద్యార్థుల విజయదుందుభి







95 శాతం ఉత్తీర్ణత

**మందమర్రి,ఏప్రిల్30(సూర్య రేఖ)** ఎస్ఎస్సీ ఫలితాల్లో మందమర్రి మోడల్ (ఆదర్శ) పాఠశాల విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ కనబరిచి విజయదుందుభి మ్రోగించారు.బుధవారం రాష్ట్ర ప్రభుత్వం వెలువరించిన పదవ ఫలితాల్లో ఎస్ఎస్సీ ఫలితాల్లో ఆదర్శ పాఠశాల విద్యార్థులు తమ సత్తా చాటి 95 శాతంతో మెరుగైన ఫలితాలు సాధించి తమ పాఠశాలకు ఎనలేని ఖ్యాతిని అర్జించారు.ఈ సందర్భంగా బుధవారం పాఠశాలలో ఏర్పాటు చేసిన అభినందన కార్యక్రమంలో అత్యుత్తమ ఫలితాలు సాధించిన ఆణిముత్యాలను హర్షధ్వనుల మధ్య ఉపాధ్యాయ బృందం, విద్యార్థుల సమక్షంలో పాఠశాల ప్రిన్సిపాల్ సారా తస్నీమ్ అభినందించారు.ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ సారా తస్నీమ్ మాట్లాడుతూ. కార్పొరేట్ పాఠశాలలకు ధీటుగా ఆదర్శ పాఠశాల విద్యార్థులు నిలిచారని గర్వపడ్డారు.ఉపాధ్యాయుల శ్రమ విద్యార్థులకు కష్టం ఫలించిందని హర్షం వ్యక్తం చేశారు.పదో తరగతి విద్యార్థిని చెల్పూరి సిరి 566 మార్కులతో పాఠశాల స్థాయిలో మొదటి స్థానంలో నిలువగా రెండవ స్థానంలో 559 మార్కులతో తాండ్ర అక్షర దీపిక,కుడిదల అశ్విక్ తేజ నిలిచారనీ తెలిపారు. 34 మంది విద్యార్థులు 500 పైగా మార్కులు సాధించారని,అత్యుత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను ఆమె అభినందించారు. ఉత్తమ ఫలితాల సాధనకు మెరుగైన విద్యాబోధన చేసిన ఉపాధ్యాయులకు తోడ్పాటు అందించిన తల్లి దండ్రులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలను కంటికి రెప్పలా చూసుకుంటా..గ్రామ అభివృద్దే నా ధ్యేయం

జంగి కె గ్రామ మాజీ సర్పంచ్ నవీన్ ముదిరాజ్





**అందోల్,ఏప్రిల్ 30(సూర్యారేఖ)** గ్రామ ప్రజలను కంటికి రెప్పలా చూసు కుంటా గ్రామ అభివృద్ధి కోసం పాటుపడుతున్నాననిరాయికోడ్ మండలం జంగి కె గ్రామ మాజీ సర్పంచ్ నవీన్ ముదిరాజ్ అన్నారు.తహసీల్దార్ కార్యలయంలో కల్యాణలక్ష్మి,షాదీమురాక్ చెక్కులను జంగి కె గ్రామ మాజీ సర్పంచ్ నవీన్ ముదిరాజ్ లబ్ధిదారులకు అందజేశారు.ఈ కార్యక్రమంలో గ్రామ యూత్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కాపు విట్టల్ రెడ్డి, మైబాత్పూర్ మాజీ సర్పంచ్ లక్ష్మణ్,జంగి యువనాయకుడు రమేష్,నాగ్వర్ ప్రవీణ్, తదితరులు పాల్గొన్నారు.

## మణికొండ మున్సిపాలిటీలో బీఆర్ఎస్ తరపున సమస్యల పరిష్కారం

బీఆర్ఎస్ పార్టీ నాయకులు



**మణికొండ,ఏప్రిల్30(సూర్యరేఖ)** మణికొండ మున్సిపాలిటీలో ప్రజల సమస్యల పరిష్కారానికి బీఆర్ఎస్ పార్టీ చూపుతున్న చొరవతో సమస్యలు పరిష్కారం అవుతున్నాయని బీఆర్ఎస్ నాయకులు తెలిపారు.బుధవారం గుడ్ మార్నింగ్ మణికొండ పేరిట భారత రాష్ట్ర సమితి పార్టీ స్థానిక నాయకులు ప్రజాభిప్రాయ సేకరణను ఏప్రిల్ 22 వ తేదీన సెక్రటేరియేట్ కాలనీలో ప్రధాన సమస్యగా మారిన విద్యుత్ వైర్లకు పరిష్కారం చూపాలని కోరడం జరిగిందన్నారు.ఈ మేరకు అధికారులను కలిసి సమస్యను వివరించామన్నారు.ఇందుకు సానుకూలంగా స్పందించిన అధికారులు ఈ మేరకు బుధవారం చర్యలు చేపట్టారు.ప్రమాదకరంగా మారిన విద్యుత్ వైర్ల సమస్యకు పరిష్కారం చూపారు.దీంతో స్థానిక ప్రజలు సంతోషం వ్యక్తం చేశారు.

## పదిలో ప్రభుత్వ విద్యార్థుల ప్రభంజనం





**చేగుంట,ఏప్రిల్30(సూర్య రేఖ)** మెదక్ జిల్లా ఎస్ఎస్సీ ఫలితాలలో నార్సింగ్ జిల్లా పరిషత్ హై స్కూల్ విద్యార్థులు చక్కని ప్రతిభను కనబరిచారు.105 విద్యార్థులకు గాను 100 మంది పాసయ్యారు. అత్యధికంగా 554 మార్కులతో అరిషియా బేగం ప్రథమ స్థానంలో నిలవగా,538 మార్కులతో అమన్ పాషా ద్వితీయ స్థానంలో నిలిచాడు. సబ్జెక్టుల వారీగా గణిత శాస్త్రంలో జి.శ్రీకాంత్ అత్యధికంగా 99 మార్కులు ఆంగ్లంలో అమూల్య 98 మార్కులు,సాంఘిక శాస్త్రంలో అరిసియా బేగం 98 మార్కులు,సామాన్య శాస్త్రంలో రక్షిత 90 మార్కులు,హిందీలో అమన్ భాష 93 మార్కులు,తెలుగులో అరిషియా బేగం 84 మార్కులు సాధించారు.ఫలితాల పట్ల పాఠశాల ఇంచార్జ్ ప్రధానోపాధ్యాయులు పూర్ణచందర్రావు సంతోషం వ్యక్తం చేసి విద్యార్థులకు అభినందనలు తెలిపారు.500 మార్కులకు పైగా 20 మంది విద్యార్థులు సాధించడం ఎంతో గర్వకారణం అన్నారు.ప్రైవేటు పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలు రాణిస్తున్నాయని చెప్పడానికి ఈ ఫలితాలే నిదర్శనం అన్నారు.విద్యార్థుల విద్యాభివృద్ధికి కృషి చేస్తున్న పాఠశాల ఉపాధ్యాయ బృందానికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

# రాజేంద్రనగర్ సర్కిల్లో సందర్శించిన జీహెచ్ఎంసీ మున్సిపల్ కమిషనర్ ఆర్వీ కర్ణన్





**రాజేంద్రనగర్,ఏప్రిల్30(సూర్యరేఖ)** రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలోని శాస్త్రీపురం వద్ద నిర్మిస్తున్న ఆర్ఓబి,జూపార్క్–ఆరాంఘర్ ఫ్లైఓవర్ ర్యాంపు పనులను జీహెచ్ఎంసీ కమిషనర్ ఆర్వీ కర్ణన్ పరిశీలించారు.జూపార్క్–ఆరాంఘర్ ఫ్లైఓ వర్ అప్,డౌన్ ర్యాంపుల నిర్మాణానికి కావాల్సిన భూసేకరణ త్వరగా పూర్తి చేయాలని అధికారులను కమిషనర్ ఆదేశించారు. శాస్త్రీపురం ఆర్ఓబీ పనుల్లోరైల్వే పోర్షన్ పనులను రైల్వే సిఈ సమన్వయంతో పూర్తి చేయించాలని ఇంజనీరింగ్ అధికారులను కమిషనర్ కోరారు.రైల్వే పోర్షన్ పనులు పూర్తి చేసిన తర్వాత మిగితా పనులను వేగవంతంగా పూర్తి చేయాలని ఇంజనీరింగ్ అధికారులను కమిషనర్ ఆదేశించారు.

**ఫ్లై ఓవర్ నిర్మాణాలపై ప్రత్యేక దృష్టి...**

తెల్లవారుజామున కమిషనర్ ఆర్వి కర్ణన్ రాజేంద్రనగర్ సర్కిల్‌ను సందర్శించి జీహెచ్ఎంసీ ప్రాజెక్ట్ డివిజన్ సిబ్బందితో కలిసి ఫ్లై ఓవర్ నిర్మాణాలను పరిశీలించారు.మీర్ ఇ ఆలం ట్యాంక్ సమీపంలోని సెకండరీ చెత్త సేకరణ అండ్ బదిలీ పాయింట్‌ను సందర్శించి పూర్తి చేయడానికి అవసరమైన చర్యలు తీసుకోవాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.ఈ మేరకు జెడ్సీ,డీసీ,సీపీ, రాజేంద్రనగర్ డిప్యూటీ కమిషనర్ డాక్టర్ కె. రవికుమార్ ప్రాజెక్ట్ డివిజన్ సిబ్బంది,రాజేంద్రనగర్ ఈఈ రాంకీ బృందంతో కలిసి సందర్శించారు.

# "పురోహిత వర్గానికి వ్యతిరేకించి లింగాయత్ సమాజాన్ని నిర్మించిన బసవేశ్వరుడు మాకు ఆదర్శం"







## నల్లంపల్లి సొసైటీ చెర్మన్ నాగిశెట్టి

**అందోల్,ఏప్రిల్30(సూర్యరేఖ)** భారత సమాజాన్ని మతం పేరుతో,ఆచార వ్యవహారాల పేరుతో,ధర్మం పేరుతో అగాధంలోకి నెట్టేసే ప్రయత్నం చేస్తుంటే బ్రాహ్మణకులంలో పుట్టి సమసమాజ మార్పు కోసం కర్ణాటక కేంద్రంగా పురోహితవర్గాన్ని వ్యతిరేకించి మనుధర్మానికి ధీటుగా లింగాయత్ ధర్మాన్ని ఏర్పాటు చేసిన బసవేశ్వరుడు మాకు ఆదర్శమూర్తి అని నల్లంపల్లి సొసైటీ చైర్మన్ బగిలి నాగిశెట్టి పటేల్ అన్నారు. మహాత్మా బసవేశ్వర 892వ జయంతి ఉత్సవాల్లో సంగారెడ్డి జిల్లా రాయికోడ్ మండలం నల్లంపల్లి గ్రామంలో జరిగిన ఉత్సవ సభలో పాల్గొన్న నాగిశెట్టి పటేల్ మాట్లాడుతూ..సనాతన ధర్మం పేరుతో. మనుధర్మం పేరుతో..భారత దేశ ప్రజల మధ్యల మూఢనమ్మకాలు ఆచార పద్ధతుల పేరుతో మనుధర్మాన్ని అడ్డం పెట్టుకొని భారత సమాజాన్ని పురోహిత వర్గం దోచుకుంటుంటే బిచ్చలదేవుడి సంస్థానంలో మంత్రిగా ఉన్న బసవేశ్వరుడు మనిషిని మనిషి దోచుకునే సమాజాన్ని సమూలంగా మార్చి ఈ దేశ ప్రజల భవిష్యత్తు కోసం కూడు,గుడ్డ,నీడ,విద్య,వైద్యం అనే లక్ష్యాలతో ఈ దేశంలో భక్తి ఉద్యమానికి నాంది పలికిన మహనీయుడు బసవేశ్వరుడని కొనియాడాడు. ఈరోజు పాలకులు మహనీయుల జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహిస్తే సరిపోదని,వారి ఆశయాలను ఆచరణలో పెట్టిన రోజే మహనీయులకు నిజమైన నివాళులని ఆ మహనీయుల వారసులుగా ప్రజలు వారి ఆశయ సాధన కోసం సైనికులుగా పోరాటం చేయాలని భక్తులుగా మిగిలిపోకూడదని అన్నారు.ఈ కార్యక్రమంలో ఉమ్మడి మెదక్ జిల్లా మాజీ డీసీసీబీ చైర్మన్ సిద్దన్న పటేల్,మాజీ ఎంపీటీసీ కోటమనిల్ గొల్ల బసంతి,గొల్ల శేఖర్,పంచాయతీ సెక్రటరీ అశోక్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# భూ భారతి చట్టంతో ప్రజలకు మేలు





**రైతులకు భూ భారతి చట్టం శ్రీరామరక్ష :**
**ఎమ్మెల్యే టి.ప్రకాష్ గౌడ్**

**రాజేంద్రనగర్,ఏప్రిల్30(సూర్యరేఖ) :** తెలంగాణ ప్రభుత్వం తీసుకువచ్చిన భూ భారతి చట్టం ప్రజలకు వరమని రాజేంద్రనగర్ ఎమ్మెల్యే టి.ప్రకాష్ గౌడ్ అన్నారు.రాజేంద్రనగర్ డివిజన్ సర్కిల్ పరిధిలో తెలంగాణ ఇన్స్టిట్యూట్ ఆఫ్ రూలర్ డెవలప్మెంట్ కార్యాలయం ఆడిటోరియంలో ఏర్పాటు చేసిన తెలంగాణ భూ భారతి ఆర్ఓఆర్ కొత్త చట్టం అవగాహన సదస్సులో ఎమ్మెల్యే టి.ప్రకాష్ గౌడ్ మాట్లాడుతూ. భూ భారతి చట్టంలో ప్రతి భూ సమస్యకు శాశ్వత పరిష్కారం లభిస్తుందని, రైతులకు భూ భారతి చట్టం శ్రీరామరక్ష అని పేర్కొన్నారు.భూ భారతి చట్టంపై రైతులకు మేలు జరుగుతుందని పెండింగ్ లో ఉన్న సాదాబైనామా వివిధ అన్ని రకాల పనులు సమస్యలు త్వరలోనే పరిష్కారం అవుతాయని,భూ భారతి చట్టం ద్వారా ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఆర్ఓఆర్ చట్టం ప్రజలకు మేలు జరుగుతుందన్నారు. ధరణి స్థానంలో తెచ్చిన భూ భారతి చట్టం రికార్డులలో తప్పుల సవరణకు అవకాశం ఉంటుందని అన్నా రు.భూ సమస్యల పరిష్కారానికి రెండు అంచెల అప్పీల్ వ్యవస్థ ఉందన్నారు.ఒగత ప్రభుత్వంలో ధరణిలోఅప్పీలు చేయడానికి అవకాశం లేదని సివిల్ కోర్టుకు వెళ్లాల్సిఉండడం వల్ల పది సంవత్సరాలు ప్రజలు అనేక ఇబ్బందులు పడ్డారని అన్నారు.రెవెన్యూ వ్యవస్థకు తీరని కళంకం తెచ్చారన్నారు.భూమి ఉన్న ప్రతి ఒక్కరికి హక్కులు కల్పిస్తామని అవినీతి రహిత సేవలు అందిస్తామని అన్నారు.భూ భారతి చట్టంతో రాష్ట్ర ప్రభుత్వం చారిత్రక మార్పునకు శ్రీకారం చుట్టినట్లు తెలిపారు.రైతులు, ప్రజల మేలు కోసం ఈ చట్టాన్ని తీసుకువచ్చిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,రాష్ట్ర మంత్రులకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ డివిజనల్ అధికారి వెంకట్ రెడ్డి తహశీల్దార్ బొమ్మ రాములు,కాంగ్రెస్ నాయకులు టి.ప్రేమ్ గౌడ్,ధనంజయ,గ్రామాల ప్రజలు,ప్రజా ప్రతినిధులు,సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## వేసవి ఉచిత శిక్షణ శిభిరాన్ని సద్వినియోగించుకోవాలి..

**ఫిజికల్ డైరెక్టర్ కేతావత్ గాంగ్య నాయక్**

**రాజేంద్రనగర్,ఏప్రిల్30(సూర్యరేఖ)** వేసవి ఉచిత శిక్షణ కార్యక్రమంలో భాగంగా రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలో నిర్వహించడం జరుగుతుందని ఫిజికల్ డైరెక్టర్ కేతావత్ గాంగ్య నాయక్ తెలిపారు.ఈ మేరకు ఆయన మాట్లాడుతూ..మే 1వ తేదీ నుంచి సాయంత్రం 4 గంటలకు వాలీబాల్ వేసవి ఉచిత శిక్షణ శిభిరం ప్రారంభం కానుందన్నారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సర్కిల్ ఇన్స్పెక్టర్ వెంకటేశ్వర్రెడ్డి,ఎంఈవో శంకర్ రాథోడ్ ప్రధానోపాధ్యాయులు కిషన్ నాయక్,గ్రామ నాయకులు శ్రీధర్ రెడ్డి, ఉపాధ్యాయ బృంద కార్యదర్శి సుదర్శన్,ప్రభాకర్ రెడ్డి,సృజన్ రెడ్డిలు ప్రారంభించనున్నట్లు వివరించారు.ఈ శిక్షణ కార్యక్రమం ఉదయం 6 గంటల నుంచి 8 గంటల వరకు,సాయంకాలం 4 గంటల నుంచి 6 గంటల వరకు ఫిజికల్ ఫిట్నెస్ తో పాటు,వాలీబాల్ నైపుణ్యం నేర్పించడం జరుగుతుందన్నారు.మరిన్ని వివరాలకు ఫోన్ నెంబర్ 9440899993 లో సంప్రదించాలన్నారు.

## ఎస్ఎస్ సిలో శ్రీ కృష్ణవేణి హైస్కూల్ ప్రభంజనం





**చేగుంట,ఏప్రిల్30(సూర్య రేఖ)**మెదక్ జిల్లా చేగుంట పట్టణ కేంద్రంలోని శ్రీకృష్ణవేణి పాఠశాలలో 100% విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు.2010 సంవత్సరంలో పాఠశాల స్థాపించినప్పటి నుంచి పదవ తరగతిలో 100% ఉత్తమ ఫలితాలను సాధిస్తూ గత 15 సంవత్సరాలలో 100 కు 100% తో మంచి ఫలితాలను సాధించడం జరిగింది.2024-2025 విద్యా సంవత్సరంలో పదవ తరగతి ఫలితాల్లో మొదటి శ్రేణిలో జి.రమ్య శ్రీ(560) మార్కులు రాగా కే.నిషిత (555) మార్కులతో రెండవ శ్రేణిలో కే.అరుణ్ (552) మూడవ శ్రేణిలో నిలువగా ఎల్.నేహాలిఖిత (551) మార్కులతో నాలుగో ర్యాంకు పొందగా,జే.అశ్విత(550) మార్కులతో 5వ స్థానంలో నిలిచింది.శ్రీ కృష్ణవేణి హై స్కూల్ చేగుంటలో పదవ తరగతిలో మొత్తం 25 మంది విద్యార్థుల్లో 20 మంది విద్యార్థులు 500 నుండి 560 మార్కులు సాధించగా! మిగతా ఐదు మంది విద్యార్థులు 374 నుండి 500 మార్కులు సాధించారు.ఆ ఉత్తమ ఫలితాలను సాధించిన విద్యార్థిని విద్యార్థులందరిని శ్రీ కృష్ణవేణి పాఠశాల చేగుంట యాజమాన్యం శ్రీ ద్యావ రేణుక పాఠశాల ప్రిన్సిపాల్ వివేక్ వర్ధన్ ఉపాధ్యాయుని ఉపాధ్యాయ బృందం విద్యార్థులకు అభినందనలు తెలిపారు.

## కేంద్ర ప్రభుత్వం నిర్ణయం పట్ల హర్షం వ్యక్తం చేసిన బీసీ ఉద్యోగుల సంఘం నాయకులు



**రాజేంద్రనగర్,ఏప్రిల్30(సూర్యరేఖ)** ఆచార్య జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం కేంద్ర ప్రభుత్వం క్యాబినెట్లో తీసుకున్న నిర్ణయానికి తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయ బిసి ఉద్యోగుల సంఘం హర్షం వ్యక్తం చేశారు.దేశవ్యాప్త కుల గణన చేయడంతో పాటు బీసీలకు రాజ్యాంగంలోని తొమ్మిదో షెడ్యూల్ను సవరణ చేసి బీసీలకు విద్య ఉద్యోగ రాజకీయ రంగాల్లో 50 శాతానికి రిజర్వేషన్ పెంచాల్సిందిగా కేంద్ర ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేశారు.తెలంగాణ ప్రభుత్వము జనాభా లెక్కలు చేసి విద్యా,ఉద్యోగ రంగాల్లో,రాజకీయ రంగాల్లో బీసీలకు 42 శాతం వాటా కల్పించాలని,అసెంబ్లీలో బిల్లు పాస్ చేసి కేంద్రానికి పంపిన 42 శాతం రిజర్వేషన్ కు పార్లమెంట్లో బిల్లు పాస్ చేసి చట్టం తీసుకువచ్చిన తరువాతే జనాభా లెక్కలు చేసి అన్ని రాష్ట్రాలలో 50 శాతం రిజర్వేషన్లు బీసీలకు కల్పించాలని విజ్ఞప్తి చేశారు.ఎన్నో సంవత్సరాల నుండి బీసీ ఉద్యమ నాయకుల పోరాటానికి న్యాయమైన డిమాండ్ ను నరేంద్ర మోడీ కేంద్ర ప్రభుత్వం తెలంగాణ సమాజానికే కాకుండా భారతదేశానికి ఒక దిక్సూచిగా నిలవాలని కోరారు.జనాభా లెక్కల విషయంలో కీలకంగా పోరాటం చేసిన తెలంగాణ ముఖ్య నాయకులు జాతీయ బీసీ సంఘాల అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్ గౌడ్ కు అగ్రికల్చర్ యూనివర్సిటీ బీసీ ఉద్యోగుల సంఘం తరపున ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అగ్రికల్చర్ యూనివర్సిటీ బీసీ ఉద్యోగులు అధ్యక్షులు బిక్షపతి,ప్రధాన కార్యదర్శి దశరథ,ఎం రమేష్ కృష్ణ కవిత సంతోష్ గౌడ్,ఇతర ఉద్యోగులు పాల్గొన్నారు.

## పేదల కోసం కల్యాణలక్ష్మి, షాదీముబారక్

**కల్యాణలక్ష్మి'తో ఆడపడుచులకు అండ..**
**ఎమ్మెల్యే టి.ప్రకాష్ గౌడ్**





**రాజేంద్రనగర్,ఏప్రిల్30(సూర్యరేఖ)** ప్రభుత్వం పేదల కోసం కల్యాణలక్ష్మి, షాదీముబారక్ పథకాలను రూపొందించి ఎంతో మంది పేద ప్రజల కళ్లల్లో సంతోషం చూస్తుందని రాజేంద్రనగర్ నియోజకవర్గం శాసన సభ్యులు టి.ప్రకాష్ గౌడ్ అన్నారు.రాజేంద్రనగర్ తెలంగాణ ఇన్స్టిట్యూట్ రూరల్ డెవలప్మెంట్ కార్యాలయంలో వద్ద రాజేంద్రనగర్ మండలంలోని లబ్దిదారులకు 462షాదీముబారక్,102 కల్యాణ లక్ష్మి,మొత్తం 564 చెక్కులను ఎమ్మెల్యే టి.ప్రకాష్ గౌడ్ అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలు వినియోగించుకొని ఆర్థికంగా లబ్దిపొందాలన్నారు.పేదింటి యువతుల వివాహానికి కళ్యాణలక్ష్మి,షాదీముబారక్ పథకాలు ఎంతో లబ్ధి చేకూరుస్తున్నాయన్నారు.పేదింటి ఆడపిల్లల వివాహానికి ప్రభుత్వం అందిస్తున్న ఆర్థిక సాయం ఎంతో ఆసరాగా ఉంటోందని ఎమ్మెల్యే అన్నారు.ఈ కార్యక్రమంలో తహశీల్దార్ బొమ్మ రాములు, డివిజన్ అధ్యక్షులు ధనంజయ,పార్టీ నాయకులు టి. ప్రేమ్ గౌడ్,సిబ్బంది,ఇతర ప్రజాప్రతినిధులు ఉన్నారు

## భూ భారతి చట్టంతో ప్రజలకు మేలు..

**రైతులకు భూ భారతి చట్టం శ్రీరామరక్ష :**
**ఎమ్మెల్యే టి.ప్రకాష్ గౌడ్**





**రాజేంద్రనగర్,ఏప్రిల్ 30(సూర్యరేఖ) :** తెలంగాణ ప్రభుత్వం తీసుకువచ్చిన భూ భారతి చట్టం ప్రజలకు వరమని రాజేంద్రనగర్ ఎమ్మెల్యే టి.ప్రకాష్ గౌడ్ అన్నారు. రాజేంద్రనగర్ డివిజన్ సర్కిల్ పరిధిలో తెలంగాణ ఇన్స్టిట్యూట్ ఆఫ్ రూలర్ డెవలప్మెంట్ కార్యాలయం ఆడిటోరియంలో ఏర్పాటు చేసిన తెలంగాణ భూ భారతి ఆర్ఓఆర్ కొత్త చట్టం అవగాహన సదస్సులో ఎమ్మెల్యే టి.ప్రకాష్ గౌడ్ మాట్లాడుతూ...భూ భారతి చట్టంలో ప్రతి భూ సమస్యకు శాశ్వత పరిష్కారం లభిస్తుందని, రైతులకు భూ భారతి చట్టం శ్రీరామరక్ష అని పేర్కొన్నారు.భూ భారతి చట్టంపై రైతులకు మేలు జరుగుతుందని పెండింగ్ లో ఉన్న సాదాబైనామా వివిధ అన్ని రకాల పనులు సమస్యలు త్వరలోనే పరిష్కారం అవుతాయని,భూ భారతి చట్టం ద్వారా ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఆర్ఓఆర్ చట్టం ప్రజలకు మేలు జరుగుతుందన్నారు. ధరణి స్థానంలో తెచ్చిన భూ భారతి చట్టం రికార్డులలో తప్పుల సవరణకు అవకాశం ఉంటుందని అన్నారు.భూ సమస్యల పరిష్కారానికి రెండు అంచెల అప్పీల్ వ్యవస్థ ఉందన్నారు.ఒగత ప్రభుత్వంలో ధరణిలో అప్పీలు చేయడానికి అవకాశం లేదని,సివిల్ కోర్టుకు వెళ్లాల్సిఉండడం వల్ల పది సంవత్సరాలు ప్రజలు అనేక ఇబ్బందులు పడ్డారని అన్నారు.రెవెన్యూ వ్యవస్థకు తీరని కళంకం తెచ్చారన్నారు.భూమి ఉన్న ప్రతి ఒక్కరికి హక్కులు కల్పిస్తామని అవినీతి రహిత సేవలు అందిస్తామని అన్నారు.భూ భారతి చట్టంతో రాష్ట్ర ప్రభుత్వం చారిత్రక మార్పునకు శ్రీకారం చుట్టినట్లు తెలిపారు.రైతులు, ప్రజల మేలు కోసం ఈ చట్టాన్ని తీసుకువచ్చిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,రాష్ట్ర మంత్రులకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ డివిజనల్ అధికారి వెంకట్ రెడ్డి,తహశీల్దార్ బొమ్మ రాములు కాంగ్రెస్ నాయకులు టి.ప్రేమ్ గౌడ్,ధనంజయ,గ్రామాల ప్రజలు,ప్రజా ప్రతినిధులు,సంబంధిత అధికారులు పాల్గొన్నారు.


## మందిర గోపురానికి బంగారు కలశం,బంగారు యంత్రాల అందజేత



**శివంపేట,ఏప్రిల్30(సూర్యరేఖ):**మెదక్ జిల్లా శివంపేట్ మండలం గూడూరు గ్రామంలో ప్రముఖ సంఘ సేవకులు బగలాముఖి ట్రస్టు సభ్యులు ప్రసాద్, ఛారిటబుల్ ట్రస్టు అశోక్ కుమార్ ఎడ్యుకేషనల్ సొసైటీ వ్యవస్థాపకులు జిన్నారం రమాదేవి శివకుమార్ గౌడ్ దంపతులు నూతనంగా నిర్మిస్తున్న షిర్డీ సాయిబాబా మందిర గోపుర బంగారు కలశం,బంగారు యంత్రాలను అందించనున్నారు.వచ్చే జూన్ మాసంలో విగ్రహప్రతిష్ట కార్యక్రమానికి ముస్తాబవుతున్న శ్రీ గురుపీఠంలోని శ్రీ షిర్డీ సాయిబాబా మందిర గోపురానికి బంగారు కలశాన్ని,బంగారు యంత్రాలను అధిరోహించనున్నారు.షిర్డీ గోల్డెన్ విజయ్ భాయ్ అని ముద్దుగా పిలుచుకునే వనజా,విజయకుమార్ దంపతులు విగ్రహ ప్రతిష్ట రోజు అన్న ప్రసాద వితరణ నిర్వహించనున్నట్లు తెలిపారు.

## మేడే వేడుకలకు యువ కార్మికులు తరలి రావాలి


**ఏఐటీయూసీ జనరల్ సెక్రెటరీ కొరిమి రాజ్ కుమార్**



**మందమర్రి,ఏప్రిల్30(సూర్య రేఖ)** శ్రామికుల విజయ స్ఫూర్తిని చాటే మే 1 న ప్రపంచ కార్మికుల దినోత్సవం సందర్భంగా మందమర్రి ఏరియాలో ఏఐటీయూసీ ఆధ్వర్యంలో ఘనంగా జరుపుకుంటున్న 139 వ మేడే వేడుకలకు యువ కార్మికులు తరలిరావాలని సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ఏఐటీయూసీ ప్రధాన కార్యదర్శి కొరిమి రాజ్ కుమార్ పిలుపునిచ్చారు. బుధవారం పట్టణంలోని యూనియన్ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ..ఏరియాలో సభలు, సమావేశాలు నిర్వహించి యువ కార్మికులకు మేడే ప్రాముఖ్యతను తెలుపాలని అన్నారు.తెలంగాణలోని బొగ్గు గనులు వేలం పాటలతో సంబంధం లేకుండా సింగరేణికి కేటాయించాలని ఆయన డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో యూనియన్ డిప్యూటీ జనరల్ సెక్రటరీ ముష్కె సమ్మయ్య,బ్రాంచ్ సెక్రటరీ సలేంద్ర సత్యనారాయణ,వైస్ ప్రెసిడెంట్ భీమనాధుని సుదర్శన్,జాయింట్ సెక్రెటరీ కంది శ్రీనివాస్,బాణయ్య,మైనింగ్ స్టాప్ నాయకులు సత్యనారాయణ ముల్కలపల్లి వెంకటేశ్వర్లు,ఆంటోని దినేష్,ఎగ్గేటి రాజేశ్వర్ రావు,ఫిట్ కార్యదర్శులు గాండ్ల సంపత్,శర్మ,సంజీవ్ కుమార్,ఓదెలు,పారుపల్లి రాజేశం గుమ్మడి సంపత్ తదితరులు పాల్గొన్నారు.

## పది ఫలితాలలో మెరిసిన అత్తాపూర్ శ్రీ చైతన్య స్కూల్ విద్యార్థినిలు..





**రాజేంద్రనగర్,ఏప్రిల్30(సూర్యరేఖ)**పదవ తరగతి 10 ఫలితాలలో రాజేంద్ర నగర్ సర్కిల్ అత్తాపూర్ శ్రీ చైతన్య స్కూల్ సత్తాచాటింది.బుధవారం రాష్ట్ర ప్రభుత్వం వెలువరించిన పదవ ఫలితాల్లో ఎస్ఎస్సీ ఫలితాల్లో శ్రీ చైతన్య స్కూల్ విద్యార్థులు తమ సత్తా చాటి 100 శాతంతో మెరుగైన ఫలితాలు సాధించి తమ పాఠశాలకు ఎనలేని ఖ్యాతిని అర్జించారు.హైదర్ గూడ బస్తీకి చెందిన బాలసుబ్రమణ్యం,సౌజన్య కుమార్తె ద్యుతిశ్రీ 545 మార్కులతో టాపర్ గా నిలిచింది.పది ఫలితాల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన పాఠశాల విద్యార్థినిలు టాపర్ గా నిలవడం సంతోషంగా ఉందని వారిని శ్రీ చైతన్య స్కూల్ యజమాన్యం అభినందించారు.

## చేగుంటలో ఎస్ఎస్సీలో 99.5% పాస్

**హర్షం వ్యక్తం చేసిన విద్యాధికారి నీరజ**



**చేగుంట,ఏప్రిల్30(సూర్య రేఖ)**చేగుంట మండల కేంద్రంలో 99.5% ఉత్తీర్ణత సాధించడం తనకు చాలా సంతోషంగా ఉందని చేగుంట మండల విద్యాధికారి నీరజ అన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..మండల కేంద్రంలో మొత్తంలో 733 విద్యార్థిని విద్యార్థులకు గాను 730 మంది విద్యార్థుల విద్యార్థులు పాస్ కావడం చాలా సంతోషకరం అని తెలిపారు.

## పేదింటి ఆడపడుచు పెళ్లికి 50 కేజీల బియ్యం అందజేత

**సండ్రుగు శ్రీకాంత్**



**చేగుంట,ఏప్రిల్30(సూర్య రేఖ)** మెదక్ జిల్లా చేగుంట మండలంలోని ఇబ్రహీంపూర్ గ్రామంలో దుబ్బాక నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి ఆదేశాల మేరకు చేగుంట కాంగ్రెస్ నాయకుడు సంద్రుగు శ్రీకాంత్ 50 కిలోల బియ్యం అందజేశారు.ఈ కార్యక్రమంలో చౌదరి శ్రీనివాస్ మల్లేష్ చంద్రం రమేష్ సాయి స్వామి బిక్షపతి తదితరులు పాల్గొన్నారు.

## రెండవసారి వంద శాతం రిజల్ట్ సాధించిన పీఎం శ్రీ చేగుంట హై స్కూల్



**చేగుంట,ఏప్రిల్30(సూర్య రేఖ)** మెదక్ జిల్లా చేగుంట మండలం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల చేగుంట పదవ తరగతి ఫలితాల్లో వరుసగా రెండవసారి వంద శాతం(98/98) రిజల్ట్ సాధించడం పట్ల పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు నీరజ,ఉపాధ్యాయులు అభినందనలు తెలిపారు. ప్రథమ స్థానం 564 మార్కులు సాధించిన కొటారి శ్వేతా,ద్వితీయ స్థానం 553 మార్కులు సాధించిన పేర్ల ఇందులను అభినందించారు.గత రెండు సంవత్సరాల నుండి ఉపాధ్యాయుల ప్రోత్సాహంతో మంచి ఫలితా లు సాధించడం పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు నీరజ ఫలితాల పట్ల హర్షం వ్యక్తం చేశారు.

## నీటి సమస్యను పరిష్కరించిన శ్రీనివాస్ రెడ్డి



**చేగుంట,ఏప్రిల్30(సూర్య రేఖ)** మెదక్ జిల్లా చేగుంట మండలం వడియారం గ్రామంలోని 8వ వార్డు దుర్గమ్మ కాలనీలోని నీటి సమస్యను స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకుడు సాయి కుమార్ గౌడ్ ద్వారా దుబ్బాక నియోజకవర్గ ఇంచార్జ్ చెరుకు శ్రీనివాస్ రెడ్డికి తెలియజేయడంతో వెంటనే స్పందించిన చెరుకు శ్రీనివాస్ రెడ్డి,పంచాయితీ కార్యదర్శి విజయ్ పాల్ రెడ్డితో మాట్లాడి సమస్యను పరిష్కరించారు.నీటి సమస్యను పరిష్కరించినదుకు కాలనీవాసులు శ్రీనివాస్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.




# లైక్స్ కోసం ఏదైనా రాసేస్తారు


ఇటీవల తన కొత్త సినిమా ప్రచారంలో భాగంగా జరిగిన ఈవెంట్‌లో నటి మౌనీరాయ్ న్యూలుక్‌లో కనిపించారు. ఈ ఫొటోలు సోషల్ మీడియాలో వైరల్ కావడంతో ఆమె అందం కోసం శస్త్రచికిత్స చేయించుకున్నారని ప్రచారం జరిగింది. ఈ లుక్‌లో కొన్ని ఏఐ వీడియోలను కూడా క్రియేట్ చేసి షేర్ చేశారు. తాజాగా దీనిపై మౌనీరాయ్ ఓ ఇంటర్వ్యూలో మాట్లాడారు. ఇలాంటివి ప్రచారం చేసేవారిని చూస్తే జాలి వేస్తుందన్నారు. “నా లుక్‌పై వచ్చిన ఎన్నో ఏఐ వీడియోలు చూశాను. అవి భయంకరంగా ఉన్నాయి. నా ముఖాన్ని వేరొకరి శరీరానికి అతికించారు. ఆ వీడియోలు చూడడానికి కూడా చాలా అసహ్యంగా ఉన్నాయి. ఇలాంటివి క్రియేట్ చేయడం వల్ల వారికి ఎలాంటి ఆనందం వస్తుందో నాకు ఇప్పటికీ అర్థం కాదు. వారి లక్ష్యం ఏమిటనేది తెలియదు. ఇలాంటివారు ఎవరిలోనూ మంచిని చూడలేరు. నేను సోషల్ మీడియాను ఉపయోగించడం ప్రారంభించిన తొలినాళ్లలో నెగెటివ్ కామెంట్స్ చేసేవారి ప్రొఫైల్ ఓపెన్ చేసి వారి గురించి తెలుసుకొని బ్లాక్ చేసేదాన్ని. ఇప్పుడు ఇలాంటి వారిని చూస్తే జాలి వేస్తోంది. వారికి సరైన బుద్ధిని ఇవ్వాలని భగవంతుడిని ప్రార్థిస్తాను. వారి లైక్‌ల కోసం సెలబ్రిటీలపై చెత్త సమాచారమంతా రాస్తారు” అని అసహనం వ్యక్తం చేశారు.

ప్రస్తుతం మౌనీరాయ్ ‘ది భూత్నీ’ ప్రచారంలో బిజీగా ఉన్నారు. సంజయ్‌దత్ ప్రధాన పాత్రలో నటించిన ఈ సినిమాకు సిద్ధాంత్ సచ్‌దేవ్ దర్శకత్వం వహించారు. మే 1న ఈ సినిమా ప్రేక్షకుల ముందుకురానుంది. ఈ సినిమా తనకు చాలా ప్రత్యేకమని మౌనీ ఇటీవల ఓ కార్యక్రమంలో తెలిపారు. ఇందులోని స్టంట్స్ కోసం డూప్స్‌ను ఉపయోగించలేదని.. తానే స్వయంగా చేశానని చెప్పారు.

# పబ్లిసిటీ గురించి అసలు పట్టించుకోను



రజనీకాంత్‌తో తనకున్న అనుబంధాన్ని పంచుకున్నారు స్టార్ హీరో వెంకటేశ్. ఓ తమిళ మీడియాకు ఇచ్చిన ఇంటర్వ్యూలో తన ఆధ్యాత్మిక ప్రయాణం గురించి చెప్పారు. అలాగే తాను ఇండస్ట్రీకి వచ్చినప్పుడు రజనీకాంత్ ఓ సలహా ఇచ్చారని అప్పటినుంచి ఇప్పటివరకూ ఆ సలహానే పాటిస్తున్నానన్నారు. “రజనీకాంత్‌కు, నాకు ఇద్దరికీ ఆధ్యాత్మిక భావాలు ఎక్కువ. ఆయన నుంచి ఎన్నో విషయాలు నేర్చుకున్నాను. మా నాన్నతో కలిసి ఆయన వర్క్ చేశారు. నేను ఇండస్ట్రీకి వచ్చినప్పుడు ఒక మాట చెప్పారు. సినిమా రిలీజ్ సమయంలో బ్యానర్లు కట్టారా? పోస్టర్‌లలో మన ముఖం బాగా కనిపిస్తుందా? మ్యాగజైన్ ఫ్రంట్ పేజ్‌లో మన ఫొటో వేశారా? ఇలాంటి వాటి గురించి ఆలోచించొద్దన్నారు. మన పని మనం చేసుకుంటూ వెళ్లాలని సూచించారు. అప్పటినుంచి ఇప్పటివరకూ అదే సలహాను పాటిస్తున్నాను. పబ్లిసిటీ గురించి పట్టించుకోను. దేని గురించి ఎక్కువగా ఆలోచించను” అని వెంకటేశ్ చెప్పారు. ఇక ఇదే ఇంటర్వ్యూలో వెంకటేశ్ తనకు అరుణాచలం అంటే ఎంతో ఇష్టమని తెలిపారు. రమణ మహర్షిని ఆరాధిస్తానని తెలిపారు. చిన్నప్పటినుంచి ఆధ్యాత్మిక భావాలు ఎక్కువేనని చెప్పారు. దేవుడంటే భయం ఎక్కువని.. భగవంతుడికి సంబంధించిన ఎన్నో పుస్తకాలు చదివినట్లు తెలిపారు. ‘ఘర్షణ’ సమయంలో తాను ప్రయాణిస్తున్న పడవ మునిగిపోయిందని దేవుడి దయతోనే ఎలాంటి ప్రమాదం జరగకుండా బయటపడినట్లు చెప్పారు.



# హిట్ 3 సినిమా నా కొడుకుకి చూపించను

నాని హీరోగా నటించిన హిట్ 3 సినిమా మరికొద్ది గంటల్లో ప్రేక్షకుల ముందుకు రాబోతుంది. హిట్ ఫ్రాంచైజీలో వస్తున్న మూడో చిత్రమిది. మొదటి భాగంలో విశ్వక్ సేన్, రెండో భాగంలో అడివి శేష్ హీరోగా నటించారు. ఇక మూడో భాగంలో అర్జున్ సర్కార్‌గా నాని అలరించబోతున్నాడు. అయితే మొదటి రెండు భాగాలు ఇన్వెస్టిగేటివ్ థ్రిల్లర్స్ కాగా.. హిట్ 3 మాత్రం యాక్షన్ థ్రిల్లర్‌గా తెరకెక్కింది. ఇందులో రక్తపాతం అధికంగా ఉండబోతుందట. అందుకే సెన్సార్ సభ్యులు ‘ఎ’ సర్టిఫికెట్ జారీ చేశారు. అలాగే సెంట్రల్ బోర్డ్ ఆఫ్ ఫిల్మ్ సర్టిఫికేషన్ (సీబీఎఫ్‌సీ) కొన్ని మార్పులు చేయాలని చిత్రబృందానికి సూచించింది. ఈ లెక్కన సినిమా వయోలెన్స్ ఏ స్థాయిలో ఉంటుందో ఊహించుకోవచ్చు. హీరో నాని కూడా వయోలెన్స్ ఎక్కువగానే ఉంటుందని చెబుతున్నాడు. అంతేకాదు పిల్లలు ఎవరూ ఈ సినిమా చూడొద్దని విజ్ఞప్తి చేశాడు. తాజాగా ఆయన మీడియాతో ముచ్చటిస్తూ.. ‘హిట్ 3లో వయోలెన్స్ ఎక్కువగానే ఉంటుంది. నా పిల్లలకు ఈ చిత్రం చూపించను. టీజర్, ట్రైలర్ కూడా చూపించలేదు. వాళ్లకు హిట్ 3 అనే ఒక సినిమా వస్తుందని తప్పా..అందులో నేను ఎలా నటించాననే విషయం తెలియదు. మీరు(ప్రేక్షకులు) కూడా మీ పిల్లలకు ఈ సినిమా చూపించకండి. 18 ఏళ్లు పైబడిన వాళ్లు మాత్రమే ఈ సినిమాకి రండి. చాలా ఎంజాయ్ చేస్తారు’ అని నాని చెప్పారు. శైలేష్ కొలను తెరకెక్కించిన ఈ చిత్రం మే 1న రిలీజ్ కానుంది.



# ‘సంక్రాంతికి వస్తున్నాం’ బాటలో రాబిన్‌హుడ్

నితిన్, శ్రీలీల జంటగా నటించిన చిత్రం రాబిన్‌హుడ్. ఉగాది కానుకగా మార్చి 28న థియేటర్లలోకి వచ్చిన చిత్రం.. ఆశించిన స్థాయిలో అభిమానులను ఆకట్టుకోలేకపోయింది. దీంతో బాక్సాఫీస్ వద్ద వసూళ్లు రాబట్టడంలో తేలిపోయింది. ఈ మూవీ ఆస్ట్రేలియా క్రికెటర్ డేవిడ్ వార్నర్ సైతం కెమియో పాత్రలో మెరిశారు. వార్నర్ కోసమైనా థియేటర్లకు వస్తారనుకున్నప్పటికీ అది కూడా పెద్దగా వర్కవుట్ అవ్వలేదు. ఇప్పటికే ఈ సినిమా విడుదలై నెలరోజులు పూర్తవ్వడంతో ఈ మూవీ ఓటీటీకి ఎప్పుడొస్తుందా అభిమానులు ఎదురు చూస్తున్నారు. గతంలో మే 4న ఓటీటీ వస్తుందని వార్తలొచ్చాయి. కానీ ఇప్పటి వరకు ఎలాంటి అధికారిక ప్రకటనైతే రాలేదు. మరోవైపు వచ్చేనెల 10 నుంచి స్ట్రీమింగ్ కానుందని టాలీవుడ్‌లో టాక్ వినిపిస్తోంది. ఇప్పటికే ఈ మూవీ హక్కులను జీ5 సొంతం చేసుకున్న సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలోనే సంక్రాంతికి వస్తున్నాం తరహాలో ఓకేరోజు టీవీలతో పాటు ఓటీటీలో స్ట్రీమింగ్ కానున్నట్లు తెలుస్తోంది.

రాబిన్‌హుడ్ కథేంటంటే..

‘రాబిన్ హుడ్’ విషయానికొస్తే.. రామ్ (నితిన్) ఓ అనాథ. అనాథ?శ్రమాల కోసం రాబిన్ హుడ్ పేరుతో దొంగతనాలు చేస్తుంటాడు. కొన్ని కారణాల వల్ల ఓ సెక్యూరిటీ ఏజెన్సీలో చేరుతాడు. ఆస్ట్?ట్రేలియా నుంచి ఇండియాకు వచ్చిన నీరా (శ్రీలీల)కు సెక్యూరిటీగా ఉంటాడు. ఓరోజు నీరాని ఎవరో కిడ్నాప్ చేస్తారు. మరి రామ్, నీరాని ఎలా రక్షించాడు? చివరకు ఏమైందనేదే మిగతా స్టోరీ.

# మహేష్ పాస్‌పోర్ట్ సీజ్ చేయడం జక్కన్నకి సాధ్యం కావడం లేదుగా.. మళ్లీ వెకేషన్‌కి..!



సూపర్ స్టార్ మహేష్ బాబు ఎంత బిజీగా ఉన్నా కూడా ఫ్యామిలీతో ఏడాదికి రెండు మూడు సార్లు వెకేషన్‌కి వెళ్లడం కామన్. అయితే రాజమౌళితో మహేష్ బాబు సినిమా చేయబోతున్నాడు అనగానే మహేష్ బాబు ఇక మూడేళ్లపాటు పూర్తిగా లాక్ చేయబడతాడా అని అందరు అనుకున్నారు. సూపర్ స్టార్ మహేష్ బాబు పాస్ పోర్ట్ సీజ్ చేసినట్లు దర్శక ధీరుడు ఎస్ఎస్ రాజమౌళి ఆ మధ్య ఒక వీడియో ద్వారా తెలియజేశాడు. దాంతో పాపం మహేష్‌కి కష్టాలు మొదలైనట్టే అని అందరు అనుకున్నారు. కాని మహేష్ బాబు అందరు హీరోల మాదిరిగా రాజమౌళి బోన్‌లో చిక్కలేదు. గతంలో పిల్లలకు హాలిడేస్ ఇచ్చినప్పుడు ఫ్యామిలీతో కలిసి టూర్స్ వేసే అలవాటును మహేష్ బాబు కొనసాగిస్తూనే ఉన్నాడు. ఒకవైపు షూటింగ్‌లో పాల్గొంటూనే మరోవైపు విదేశాలకి టూర్స్ వేస్తున్నాడు. కొద్ది రోజుల క్రితం ఫ్యామిలీతో ఇటలీ వెళ్లిన మహేష్ బాబు త్వరలో మరోసారి ఫారెన్ టూర్ వేయబోతున్నట్టు తెలుస్తుంది. ప్రస్తుతం హైదరాబాద్‌లో ఎస్ఎస్ఎంబీ 29 మూవీ చిత్రీకరణ జరుపుకుంటుంది. ప్రియాంక చోప్రాతో మహేష్ బాబు కాలు కదుపుతున్నట్టు తెలుస్తుండగా, ఆ పాట చిత్రీకరణ పూర్తి అయిన వెంటనే సమ్మర్ హాలిడేస్ తీసుకుంటున్నారని టాక్. మహేష్ నమ్రత దంపతుల కుమార్తె సితార ఘట్టమనేనికి వేసవి సెలవులు ఇచ్చేశారు. కుమారుడు గౌతమ్ ఇప్పుడు విదేశాలలో చదువుతున్నారు. ఈ క్రమంలో మహేష్, నమ్రత, సితార అతని దగ్గరకి వెళతారని సమాచారం. నెల రోజుల పాటు మహేష్ బాబు ఇండియాలో ఉండరని ఫ్యామిలీతో కలిసి విదేశాలలో విహరిస్తారని సమాచారం.రాజమౌళితో సినిమా చేస్తున్న సమయంలో మహేష్ బాబుకి నెల రోజుల గ్యాప్ దొరికిందంటే మాములు విషయం కాదు. మహేష్ పాస్‌పోర్ట్ సీజ్ చేయడం అంత బిజీ కాదు అంటూ నెటిజన్స్ క్రేజీ కామెంట్స్ చేస్తున్నారు. మహేష్ బాబు ప్రియాంక చోప్రా ప్రధాన పాత్రలలో రాజమౌళి దర్శకత్వం వహిస్తున్న ఈ సినిమాను దుర్గా ఆర్ట్స్ పతాకంపై కే ఎల్ నారాయణ ప్రొడ్యూస్ చేస్తున్నారు.

Ediited Printed & Published Mekkonda Premraj on behalf MPR publications and Printed RNI NO:TELTEL/ 2023/89546 Cell No.9397303326,